

ESTD: 1999

వుదయం

www.voodayam.com

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ఖమ్మం | 03-11-2026 మంగళవారం సంపుటి : 14 | సంచిక :24 SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 1.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal Follow us on

తెలంగాణ సంస్కృతి, అభివృద్ధిని ప్రపంచానికి చాటాలి

85వ ఐఆర్‌సీతో తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపు రహదారులు, వైద్య ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలి

హైదరాబాద్, నవంబర్ 2 (వుదయం)



తెలంగాణ అభివృద్ధిని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించే అవకాశంగా 85వ భారత రహదారుల కాంగ్రెస్ (ఐఆర్‌సీ) సదస్సును వినియోగించుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సును కేవలం సాంకేతిక సమావేశంగా కాకుండా తెలంగాణ ప్రగతి, సంస్కృతి, సంప్రదాయాలు, పారిశ్రామిక అవకాశాలను ప్రపంచానికి చాటే వేదికగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ప్రాంగణంలో నిర్వహించనున్న సదస్సు ఏర్పాట్లపై సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సుమారు మూడున్నర గంటలపాటు సాగిన ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ అభివృద్ధి పనులతో పాటు ఐఆర్‌సీ సదస్సు నిర్వహణకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రహదారుల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రుల పురోగతిని కూడా సమీక్షించారు. ఆల్వాల్ టిమ్స్ ఆస్పత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పనులను వేగవంతం చేసి ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ పనులు, నూతన హైకోర్టు భవన నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా, వైద్య సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, ఆయా ప్రాజెక్టుల అమలులో అధికారులు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు.

ఈ నెల 19 నుంచి 22 వరకు నిర్వహించనున్న 85వ భారత రహదారుల కాంగ్రెస్ అంతర్జాతీయ సదస్సు ఏర్పాట్లపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. అధికారుల ప్రజెంటేషన్ ద్వారా సదస్సు నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 19న ఉదయం సదస్సు ఘనంగా ప్రారంభం కానుందని తెలిపారు.

చొరబాటుదారులకు ఓటు హక్కు దక్కనివ్వం: అమిత్‌షా

తెలంగాణలో భాజపా అధికారమే లక్ష్యం
తెలంగాణను అవినీతి రహిత రాష్ట్రంగా మారుస్తాం
కాంగ్రెస్ అవినీతిని అడ్డుకునే శక్తి భాజపాకే ఉంది
రాహుల్, రేవంత్ పన్నుల వసూళ్లపై అమిత్‌షా ధ్వజం

హైదరాబాద్, నవంబర్ 2 (వుదయం)



కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఓటు బచావో ర్యాలీలపై అమిత్‌షా తీవ్ర విమర్శలు చేశారు. అవి ఓట్ల పరిరక్షణ కోసం కాకుండా చొరబాటుదారులను కాపాడేందుకే నిర్వహిస్తున్న కార్యక్రమాలని ఆరోపించారు. రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా చొరబాటుదారులకు ఓటు హక్కు దక్కకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మరణించిన వారి ఓట్లను తొలగించడం, ఓటరు జాబితాలో అక్రమాలను సరిచేయడం, నకిలీ ఓట్లను ఏరివేయడం అవసరమని అన్నారు. దేశంలో నివసించని వారి పేర్లతో కోట్లాది ఓట్లు నమోదయ్యాయని ఆరోపించారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కారణంగానే భాజపా విజయాలు సాధిస్తోందంటూ కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. 2014, 2019 ఎన్నికల సమయంలో అలాంటి సవరణ ప్రక్రియ లేకపోయినా నరేంద్ర మోదీ విజయం సాధించారని గుర్తుచేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో అక్రమాలు జరిగితే తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎలా అధికారంలోకి వచ్చిందని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా భాజపాకు ప్రజాదరణ క్రమంగా పెరుగుతోందని పేర్కొన్నారు.

పదేళ్ల కాంగ్రెస్ పాలనలో భారీ అవినీతి విపక్ష కూటమి నిర్వహించిన నమూనా పార్లమెంట్ సమావేశాలపైనా అమిత్‌షా విమర్శలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హైదరాబాద్ వేదికగా సవాల్ విసిరారు. ఓటింగ్ యంత్రాల ద్వారా భాజపా గెలుస్తోందని ఆరోపిస్తున్న కాంగ్రెస్.. అదే యంత్రాల ద్వారా తెలంగాణలో ఎలా విజయం సాధించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేరళ, తమిళనాడులో భాజపాయేతర ప్రభుత్వాలు ఎలా ఏర్పాటయ్యాయని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ పదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని అమిత్‌షా ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరిస్తున్నారని, ఆ పార్టీ రాజకీయంగా బలహీన పడిపోయిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడే స్థితిలో కాంగ్రెస్ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అవినీతి పెచ్చుమీరుతోందని ఆరోపించారు.

తెలంగాణను ఏటీఎంగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా మార్చుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి పేరుతో పన్నుల వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇక్కడ వసూలు చేస్తున్న ఆర్ఆర్ పన్ను ఎవరికి చేరుతోందని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కోసమే రాష్ట్రంలో ఈ వసూళ్లు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని అడ్డుకునే సామర్థ్యం ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి గానీ, బీఆర్ఎస్ పార్టీకి గానీ లేదని అన్నారు.

స్వచ్ఛ ఇంధనమే భవిష్యత్తుకు భరోసా

న్యూఢిల్లీ, నవంబర్ 2 (ఎఎంస్) :



ప్రపంచవ్యాప్తంగా ఇంధన భద్రతను కాపాడుకోవాలంటే స్వచ్ఛ ఇంధన వనరుల వినియోగాన్ని మరింత విస్తరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శిలాజ ఇంధనాలపై అధికంగా ఆధారపడటం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఆటంకాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇంధన భద్రతకు పునరుత్పాదక ఇంధన వనరులే ప్రధాన ఆధారమని స్పష్టం చేశారు. సోమవారం భారత్ మండపంలో నిర్వహించిన భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ప్రదర్శన 2026లో ఆయన ప్రసంగించారు.

కొవిడ్ మహమ్మారి నుంచి పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణల వరకు ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలు ఇంధన భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి మధ్య ఉన్న సంబంధాన్ని స్పష్టంగా తెలియజేశాయని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ చేపట్టిన పెట్టుబడులు, అమలు చేసిన పథకాలు దేశాన్ని అనేక ఆర్థిక ఇబ్బందుల నుంచి కాపాడాయని తెలిపారు. శిలాజ ఇంధన నిల్వలు కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఉంటాయని, పునరుత్పాదక ఇంధన వనరులకు మాత్రం అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రతి దేశం, ప్రతి ప్రాంతం వీటిని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు.

లక్ష్యానికి ముందే పారిస్ ఒప్పందం హామీ సాధన

పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ సాధించిన పురోగతిని ప్రధాని వివరించారు. పారిస్ ఒప్పందంలో భాగంగా 2030 నాటికి దేశ విద్యుత్ స్థాపిత సామర్థ్యంలో 50 శాతాన్ని శిలాజేతర ఇంధన వనరుల ద్వారా సాధించాలనే లక్ష్యాన్ని భారత్ 2025లోనే చేరుకుందని వెల్లడించారు. నిర్ణీత గడువుకు ఐదేళ్ల ముందే ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో శిలాజేతర ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ స్థాపిత సామర్థ్యం సగానికి పైగా ఉందని, మొత్తం విద్యుత్ సామర్థ్యం దాదాపు 300 గిగావాట్లకు చేరిందని చెప్పారు.

విదేశీ మద్దతుతోనే మోదీ ప్రధాని అయ్యారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, నవంబర్ 2 (ఎఎంస్) :



ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విదేశీ శక్తుల సహకారంతోనే మోదీ ప్రధాని పదవిని చేపట్టారని, ఇప్పటికీ అదే మద్దతుతో అధికారంలో కొనసాగుతున్నారని ఆరోపించారు. దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీయుల ప్రభావం పూర్తిగా ఉందని, విదేశీ సామాజిక మాధ్యమ సంస్థలు సైతం మోదీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ మేరకు సోమవారం సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో ఆయన స్పందించారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మోదీకి హితవు పలికారు. విదేశీ సహకారంపై తాను చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ ప్రధానిని డిమాండ్ చేశారు. ఈ అంశంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. అయితే తనకు తెలిసిన విషయాలు బయటపడతాయనే భయంతో మోదీ ఈ సవాల్‌ను స్వీకరించరని వ్యాఖ్యానించారు.

కేసీఆర్ హయాంలోనే రైతులకు భరోసా

వనపర్తి నవంబర్ 2 (వుదయం)




రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం.. బాధిత రైతులకు ఆర్థిక సాయం అందించే విషయంలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కరువు పరిస్థితుల్లో రైతులు, వ్యవసాయ కూలీలను ఏ విధంగా ఆదుకుంటారో స్పష్టమైన భరోసా ఇవ్వడం లేదని ఆరోపించారు. సోమవారం వనపర్తి జిల్లాలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి హరీశ్‌రావు పర్యటించారు. ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

ఇంతే కదా...!









ఆల్వాల్‌లో 177వ వారం ఘనంగా మహనీయులకు జ్ఞానమాలల సమర్పణ..

అంబేద్కర్, జ్యోతిబా పూలే, గద్దర్ విగ్రహాలకు నివాళులు

ఆల్వాల్ ,వుదయం

అల్వాల్లో రోజు ఉదయం 0900 గంటలకు,అంబే ద్కర్ నగర్ కాలనీ,పాత ఆల్వాల్ లోమహాత్మజ్యో తిబా పూలే, బి.ఆర్.అం బేద్కర్ మరియు పాటల ప్రవక్త గద్దర్ గార్ల విగ్రహా లకు 177వారాలుగా జ్ఞాన మాలల కార్యక్రమంలో ఈ వారం సమర్పించిన ముఖ్యఅధితులు,1)గౌ" .లు.శ్రీ.పద్మరావు,సీనియా ర్ అడ్వకేట్ తెలంగాణ హైకోర్టుగారు,2) గౌ"లు,శ్రీ.నిడుమూరు శ్రీనివాస్, బి ల్డర్, సోషల్ వర్కర్ గారు, వై.బాలరాజు అడ్వకేట్, ఎమ్. శంకర్ అడ్వకేట్, సి.ఎల్. యాదగిరి, రిటర్డ్ సబ్ ట్రెజరీ ఆఫీసర్,ఎస్ శివ శంకర్,జి రాజయ్య టి. యాదలయ్య, గార్లు విచ్చేసి మనమహనీయు ల గురించి మంచి సందే శాలు ఇచ్చారు. మహనీ యులకు జ్ఞాన మాలలు సమర్పించిన పెద్దలకు, తుడుం క్రిష్ణ,రైల్వే బాల రాజ్ లు విరిని శాలువా లు కప్పి సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్. క్రిష్ణ, దప్పు ఆనంద్, ఢిల్లీ పరమేష్, కే .శ్రీనివాస్,చిత్తయ్య,రమేశ్,ముది రాజ్, కే.పీ.చందర్,మీసన్ పద్మరావు,సబిత, సా యి కుమార్ గౌడ్,కేంగర్ల రమేశ్ ప్రభాకర్ రెడ్డి,దోశ ల రవి,విద్యాసాగ ర్ లు, మొదలగు వారు పాల్గొ న్నారు. చేనిగారి వెంకటే ష్ మహనీయులపై చైత న్యం చేసే పాటలు పాడి నాడు. సి.ఎల్. యాదగిరి,అధ్యక్షులు,గద్దర్ అభిమానుల సంఘం*.

24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించిన ఆల్వాల్ పోలీసులు..

నిందితుడి అరెస్ట్, చోరీ సొత్తు స్వాధీనం

ఆల్వాల్ ,(వుదయం

అల్వాల్ పోలీసుల మరో సంచలనం. నిన్న ఉదయం జరిగిన దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్న అల్వాల్ పోలీసుల పనితీరుపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సీఐ ప్రశాంత్ గారి నాయకత్వం, ఆయన వేగంగా స్పందించిన తీరు స్థానికులను ఆకట్టుకుంది. ఈ



కేసులో పోలీసులు చూపించిన ప్రతిభను కాలనీ వాసులు అభినందించారు.



ఢిల్లీ : తెలంగాణ భవన్లో TPCC చీఫ్ మహేష్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ దంపతులు.


2.2 కేజీల గంజాయి పట్టివేత..



మల్కాజిగిరి /నాచారం వుదయం

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పార్క్ మల్లాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతు న్నాయననే సమాచారం మేరకు ఎన్ఫోర్స్ మెంట్ టీం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మహబూబ్ అనే వ్యక్తి వద్ద 2. 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ మల్కాజిగిరి ప్రదీప్ రావు తెలిపారు. నిందితుని గంజాయిని నాచారం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.

ఫర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని రైతు



మరికల్ నవంబర్ 2 (వుదయం ప్రతినిధి)

మరికల్ మండల కేంద్ర పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన కౌలు రైతు కొండ చెన్నయ్య సాగుచేసిన ఆరు ఎకరాల వరి పంట క్రిమి సహాయక మందు పిచికారితో దెబ్బతిని మొక్కలు చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై లాలుకోట చౌరస్తాలోని శివ బాలాజీ టెండర్స్ ఫర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని మారికెలు వ్యవసాయ అధికారి ఏవో రైమన్కు రైతు ఫిర్యాదు చేశారు బాధ్యుల పైన చర్య తీసుకోవాలని మాకు న్యాయం చేయాలని ఆయన కోరారు

పసుపుల గ్రామంలో పింఛన్ల పరిశీలన చేసిన అధికారులు

మరికల్ నవంబర్ 2 (వుదయం ప్రతినిధి)

మరికల్ మండల కేంద్ర పరిధిలోని పసుపుల గ్రామంలో గ్రామానికి సంబంధించిన వృద్యాప పింఛన్లను పలు వితంతు పింఛన్లను డిఆర్పి చరణ్ శేఖర్ రవి కుమారుడు పరిశీలించారు గ్రామంలోని ప్రతి పరిశీలించడం జరిగింద ని అధికారులు వివరించారు ఈ పరిశీలన గత రెండు రోజుల నుంచి గ్రామంలో పకడి బందీగా పరిశీలన చేయడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పసుపుల గ్రామ సర్పంచ్ నర్మదా రవి కుమార్ గౌడ్ ఉప సర్పంచ్ బి మహేష్ వార్డు సభ్యులు జయమ్మ తిరుపతయ్య రామన్ గౌడ్ నరసింహులు సువర్ణ వి భీమన్న తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

మామ సొత్తును దోచిన మేనల్లుడు

పట్టపగలు ఇంటి తాళాలు పగలగొట్టి బంగారం, వెండి, నగదు అపహరణ

సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించిన జోగిపేట పోలీసులు

ఆందోల్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):

మామ ఇంట్లోనే మేనల్లుడు చోరీకి పాల్పడిన ఘటన సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలో చోటుచేసుకుంది. మన్సాన్పల్లి గ్రామానికి చెందిన పిట్ల శ్రీశైలం ఇంట్లో అక్టోబర్ 30న పట్టపగలు దొంగతనం జరిగింది. ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారం, 30 తులాల వెండి కడియాలు, రూ.8 వేల నగదును దుండగుడు అపహరించాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు జోగిపేట పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. గ్రామంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా, అనుమానాస్పద వ్యక్తి బైక్పై వెళ్లినట్లు గుర్తించారు. అతడి ఫోటో ఆధారంగా విచారణ చేపట్టగా, బాధితుడు తన అక్క కుమారుడైన రంగంపేట గ్రామానికి చెందిన సారా చం



ద్రశేఖర్గా గుర్తించాడు.శ్రీశైలం కుటుంబ సభ్యులతో కలిసి ముస్లాపూర్ గ్రామంలో బంధువుల శుభకార్యానికి వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న చంద్రశేఖర్, మధ్యాహ్నం ఒంటిన్నర గంటల సమయంలో మన్సాన్పల్లికి చేరుకున్నాడు. రాయితో ఇంటి తాళాలు పగలగొట్టి, రెండు బీరువాలను ధ్వంసం చేసి బంగారం, వెండి, నగదును అపహరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఫోన్ కొనుగోలు చేయడానికి తండ్రిని డబ్బులు అడగగా నిరాకరించడంతో పాటు, వీడియోగ్రఫీకి అవసరమైన పరికరాలు కొనుగోలు చేసేందుకు ఈ చోరీకి పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై గతంలో పోక్సో కేసు కూడా నమోదైనట్లు వెల్లడించారు.నిందితుడిని సోమవారం ఉదయం అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్కు తరలించారు.

ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలి..

డంపింగ్ యార్డ్‌ను విరమించుకోవాలి : మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

రంగారెడ్డి జిల్లా/ కొత్తూరు మండలం,(వుదయం

సిద్ధాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న పోరాటానికి రిలే నిరాహార దీక్షకు అంజయ్య యాదవ్ సంఘీభావంసిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ, జీవో నంబర్ 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 30వ రోజు రిలే నిరాహార దీక్షలో పోల్కోనిగుట్ట తండా ప్రజలు పాల్గొన్నారు. ఈ నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల జీవించే హక్కులను, రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి



తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. రైతుల భూములు, ప్రజల నీరు, గాలి, భవిష్యత్తును కాపాడేందుకు జరుగుతున్న ఈ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆందోళనలను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుని జీవో నంబర్ 641ను రద్దు చేయాలని, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, జేఏసీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి అధ్యక్షత సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూడవత్ రాంబల్ నాయక్, మాజీ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ వద్దె బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెండె కృష్ణయ్య, సర్పంచ్ రాత్లావత్ భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ మూడవత్ లక్ష్మణ్ నాయక్, మూడవత్ రమేష్ నాయక్, మూడవత్ తారాసింగ్, పాల్తు రాజు నాయక్, మూడవత్ హరిరామ నాయక్, కేతావత్ వినోద్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీధర్ చారి, నరేందర్ రెడ్డి, నజీర్, బాబురాజ్ నాయక్, నగేష్ నాయక్, గూని మహేష్, మల్లేష్, మహేష్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజప్ప, జైపాల్, బి.శేఖర్, శ్రీనివాస్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో TFC ఆధ్వర్యంలో

ఘనంగా దీపావళి సంబరాలు

విద్యార్థుల చిరునవ్వులే నిజమైన దీపావళిTFC ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి సంబరాలు

రంగారెడ్డి/ జిల్లా మాదాపూర్. సిద్దిక్ నగర్ ,(వుదయం

సిద్దిక్ నగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో టిఎఫ్సి వ్యవస్థాపకురాలు మంచు లక్ష్మి ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితాల లో వెలుగులు నింపే కార్యక్రమం గా వారు అన్నారు.

ప్రముఖుల సమక్షంలో విద్యార్థుల ముఖాల్లో వెలుగులు నింపిన దీపావళి వేడుకల TFC ఆధ్వర్యంలో దీపావళి సంబరాలను ఎంతో ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి TFC వ్యవస్థాపకురాలు మంచు లక్ష్మి , ప్రముఖ సినీ నటి ఫరియా అబ్దుల్లా బిగ్‌బాస్ ఫేమ్ చరణ్ పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ప్రముఖుల రాకతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. విద్యార్థులతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొనడం, వారిలో ఆనందాన్ని నింపడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇటువంటి గొప్ప



అవకాశాలను కల్పిస్తూ, వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్న TFC వ్యవస్థాపకురాలు మంచు లక్ష్మి గారి సేవలు అభినందనీయం. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి భవిష్యత్తుకు స్ఫూర్తినిచ్చే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో విలువైనవి ఉపాధ్యాయులు కొనియాడారు.ఈ సందర్భంగా మంచు లక్ష్మి గారికి,



ఫరియా అబ్దుల్లా గారికి, బిగ్‌బాస్ ఫేమ్ చరణ్‌కు లకు TFC బృందానికి సిద్దిక్ నగర్ ప్రభుత్వ పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా టిఎఫ్సి వ్యవస్థాపకురాలు మంచు లక్ష్మి మాట్లాడుతూ

ఈ దీపావళి వేడుకలు విద్యార్థుల హృదయాల్లో మధురమైన జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. ప్రతి చిన్నారి జీవితం జ్ఞానజ్యోతులతో ప్రకాశించాలని, వారి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు బాలమణి తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను

కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు

- **టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు (హనుమంతన్న)**

న్యూఢిల్లీ:

ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన 'ఓటు చోరీ - ఓటు బచావో' భారీ నిరసన ర్యాలీ విజయవంతమైన నేపథ్యంలో, తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు (హనుమంతన్న) న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు!

మైనంపల్లి హనుమంతన్న నాయకత్వంలో మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఢిల్లీలో జరిగిన భారీ నిరసన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ముఖ్యంగా మెదక్ జిల్లా నుంచి 100కు పైగా కార్లు, బస్సుల్లో, మేడ్చల్-మల్కాజిగిరి



జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి తరలివచ్చి పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటుకున్నారు .ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కృషిని ప్రత్యేకంగా అభినందిస్తూ, ర్యాలీ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీ బలోపేతంపై కీలక చర్చలు!

ఈ సమావేశంలో మైనంపల్లి హనుమంతన్న మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని రాజకీయ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, కార్యకర్తలకు గుర్తింపు, సంస్థాగత అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ పై టీపీసీసీ అధ్యక్షులతో చర్చించారు.

పార్టీ కోసం నిరంతరం కష్టపడే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని, అంకిత భావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ గారు భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గార్లు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, కార్యకర్తలకు అండగా నిలుస్తూ, మెదక్ మరియు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని మైనంపల్లి హనుమంతన్న పునరుద్ఘాటించారు.



నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

- **విద్యార్థుల అవగాహన ర్యాలీ.. నీటిని పొదుపు చేయాలని చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి పిలుపు**

తాండూర్ నవంబర్ 2 వుదయం ప్రతినిధి

ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోను తాండూరు నియోజకవర్గంలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి పిలుపునిచ్చారు. రాబోయే జూన్, జూలై నెలల వరకు నీటి కొరతను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. సోమవారం



తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్లో ప్రవేట్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీగా వచ్చి నీటి సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ నీరజబాల్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ హైస్కూల్‌తో పాటు ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో నీటి పొదుపు, సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ర్యాలీలో విద్యార్థులు నీటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ నినాదాలతో ప్రజలను చైతన్య పరిచారు. నీరు ప్రతి జీవికి జీవనాధారమని, ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావించి వృథాను అరికట్టాలని అన్నారు. భావితరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటి పొదుపును తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. నేటి నీటి పొదుపే.. రేపటి తరాలకు భరోసా' అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో ప్రవేట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలపై కలెక్టర్ కు ఫిర్యాదు

అచ్చంపేట,నవంబర్ 02 (వుదయం ప్రతినిధి)

అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బొమ్మనపల్లి,కిష్ట తండా, కన్యతండాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరుగుతున్నాయని మూడు గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్కు వేర్వేరు వినతిపత్రాలు సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి లో అందజేశారు.గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల గుర్తింపు, క్షేత్రస్థాయి పరిశీలనలో అవకతవకలు జరుగుతున్నాయి. గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్షేత్రస్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎంపిక ప్రక్రియను ప్రభావితం చేస్తున్నారు. అర్హత ఉన్న బి ఆర్ ఎస్ , బీజేపీ ,సిపిఎం ఇతర పార్టీల పేద కుటుంబాలను పక్కన పెట్టి, రాజకీయ అనుబంధం ఉన్న అనర్హులకు ఇళ్లు మంజూరు చేస్తున్నారు. అసలైన నిరుపేద గిరిజన కుటుంబాలకు అన్యాయం జరుగుతోంది. రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పారదర్శకంగా ఎంపిక జరగాలి. క్షేత్రస్థాయి విచారణ నివేదికలు, ఎంపిక జాబితాలను పునః పరిశీలించాలి. అధికారులు స్వయంగా గ్రామాలను సందర్శించి అర్హులను గుర్తించాలి. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన 30 మంది అర్హుల జాబితా, అలాగే కిష్ట తండా, కన్య తండాల



అర్హుల జాబితాలను కూడా కలెక్టర్ కు సమర్పించారు. ఈ ఫిర్యాదు ప్రతులను TUDCL మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ కు కూడా పంపారు.దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశిస్తారని మూడు తండాల ప్రజలు ఎదురుచూస్తున్నారు.



మాజీ సర్పంచ్ జహంగీర్ గృహప్రవేశ వేడుకకు

హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా/ ,(వుదయం

రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం పులుసుమామిడి గ్రామ మాజీ సర్పంచ్ జహంగీర్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జహంగీర్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదిక్, మండల పార్టీ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్, అశోక్‌రెడ్డి, రమేష్ గౌడ్, బాల్‌రెడ్డి, గోవర్ధన్ గౌడ్, కౌన్సిలర్ మురళీ మోహన్, అప్పి, ఈ. దిలీప్, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు కల్పిస్తాం



- గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్

-17 వార్డులో యుజిడి నిర్మాణ పనులు ప్రారంభం

జిన్నారం నవంబర్ 2 (వుదయం ప్రతినిధి)

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు లక్ష్మీపతిగూడెం, చౌదరిగూడెం గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ కౌన్సిలర్ కుమ్మరి కృష్ణతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందించడంతో పాటు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా యూజీడీ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గద్దె గణేష్, కౌన్సిలర్లు సతీష్, అశోక్, కోఆప్షన్ సభ్యుడు రవీందర్, సీనియర్ నాయకులు ఆకుల నవీన్, మద్దూరి పెంటేష్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో

అమిత్ షా మహా పాదయాత్రకు భారీగా తరలింపు



- **.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమానికి మద్దతు**
- **బండమీది వెంకటయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు**
- **పెద్ద సంఖ్యలో పాల్గొన్న శంకర్‌పల్లి మండల బీజేపీ శ్రేణులు**

శంకర్‌ల్లి, నవంబర్ 02 (వుదయం):

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కేంద్ర హోంమంత్రి గౌరవనీయులు శ్రీ అమిత్ షా గారు హైదరాబాద్‌లో చేపట్టిన మహా పాదయాత్ర కార్యక్రమానికి మద్దతుగా శంకర్‌పల్లి మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.శంకర్‌పల్లి మండల బీజేపీ నాయకులు బండమీది వెంకటయ్య గారి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా బయలుదేరి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు చేరుకున్నారు. పార్టీ జెండాలు, కాషాయ కండువాలతో నాయకులు ఉత్సాహంగా తరలివెళ్లడం కనిపించింది.ఈ సందర్భంగా బండమీది వెంకటయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల సాధన కోసం బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.అమిత్ షా గారి మహా పాదయాత్రకు మద్దతుగా శంకర్‌పల్లి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల నాయకులు సమిష్టిగా బయలుదేరారు. పార్టీ పట్ల తమకున్న నిబద్ధతను, ఐక్యతను చాటుతూ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మురాసు తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాసిల్దార్ కార్తీక్ కుమార్

వెల్దండ నవంబర్ 2 (వుదయం

మురాసు తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కార్తీక్ కుమార్ సూచించారు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ. నేడు మంగళవారం 8.30 గంటల వరకు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. నవంబర్ 3, 4 తేదీల్లో ఎల్లో అలర్ట్ కొనసాగుతుందని పేర్కొన్నారు. గంటకు 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో బలమైన



గాలులు వీచే అవకాశం ఉందని ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండరాదని, అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దనిఅత్యవసర సేవల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ సంప్రదించాలని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



గ్రేటర్ హైదరాబాద్





ప్రజావాణికి 116 ఫిర్యాదులు

రంగారెడ్డి జిల్లా ,(వుదయం

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 116 ఫిర్యాదులు అందాయి. జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్నప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు.

ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 67 ఫిర్యాదులు, ఇతర శాఖలకు సంబంధించి 49 ఫిర్యాదులు అందాయి. మొత్తం 116 అర్జీలు స్వీకరించిన అధికారులు వాటిని సంబంధిత శాఖలకు పంపించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలి..

డంపింగ్ యార్డ్‌ను విరమించుకోవాలి : మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

రంగారెడ్డి జిల్లా/ కొత్తూరు మండలం,(వుదయం

సిద్ధాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న పోరాటానికి రిలే నిరాహార దీక్షకు అంజయ్య యాదవ్ సంఘీభావంసిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ, జీవో నంబర్ 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 30వ రోజు రిలే నిరాహార దీక్షలో పోల్కోనిగుట్ట తండా ప్రజలు పాల్గొన్నారు. ఈ నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల జీవించే హక్కులను, రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి



తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. రైతుల భూములు, ప్రజల నీరు, గాలి, భవిష్యత్తును కాపాడేందుకు జరుగుతున్న ఈ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆందోళనలను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుని జీవో నంబర్ 641ను రద్దు చేయాలని, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు,జేఏసీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూడవత్ రాంబల్ నాయక్, మాజీ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ వడ్డె బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెండె కృష్ణయ్య, సర్పంచ్ రాత్లావత్ భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ మూడవత్ లక్ష్మణ్ నాయక్, మూడవత్ రమేష్ నాయక్, మూడవత్ తారాసింగ్, పాల్త రాజు నాయక్, మూడవత్ హరిరామ నాయక్, కేతావత్ వినోద్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీధర్ చారి, నరేందర్ రెడ్డి, నజీర్, బాబురాజ్ నాయక్, నగేష్ నాయక్, గూని మహేష్, మల్లేష్, మహేష్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజప్ప, జైపాల్, బి.శేఖర్, శ్రీనివాస్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వాసవి కన్స్ట్రక్షన్స్ అక్రమ నిర్మాణాలపై

చర్యలు తీసుకోవాలి

: ఆకుల సతీష్

బాచుపల్లి, నవంబర్ 2,(వుదయం ప్రతినిధి),

బాచుపల్లి పరిధిలోని కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో వాసవి కన్స్ట్రక్షన్స్‌కు చెందిన 8, 9వ బ్లాకుల్లో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. గతంలో ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించగా కోర్టు ఉత్తర్వుల ప్రకారం సంబంధిత అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మరోవైపు వివాదాస్పద హెచ్ఎండీఏ ఉత్తర్వులను ఆధారంగా చేసుకుని నిర్మాణ పనులు తిరిగి కొనసాగుతున్నాయనే అంశంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జాయింట్ సర్వే నిర్వహించాలని హైడ్రా అధికారులు ఏప్రిల్‌లో సంబంధిత శాఖలకు లేఖలు రాసినా స్పందన లేకపోవడంపై కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాచుపల్లి సాయినగర్ లోని సర్వే నంబర్ 186లో సుమారు 11 గుంటల ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే చేసి గుర్తించిన నేపథ్యంలో ఆ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడటంతో పాటు ప్రజా ప్రయోజనాల కోసం కమ్యూనిటీ అవసరాలకు కేటాయించాలని మరో ఫిర్యాదు సమర్పించారు.

కొంపల్లి సర్వే నంబర్ 100లోని ఆర్మీ భూమి ఆక్రమణ ఆరోపణలపై నిర్వహించిన సర్వే నివేదికను ఇప్పటివరకు అందించకపోవడంపై విచారణ జరిపి, సర్వే నివేదికను అందించాలని, ఆక్రమణలు ఉన్నట్లయితే ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మరో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూములు, చెరువులు, ప్రజా ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడి చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, మాధవ రావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం . .

68 ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు

హైదరాబాద్,వుదయం

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో, కింది అధికారుల సమక్షంలో 'ప్రజావాణి' ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది:

• అదనపు కమిషనర్ (పరిపాలన), జీహెచ్ఎంసీ

• అదనపు కమిషనర్ (ఆరోగ్యం మరియు పారిశుధ్యం), జీహెచ్ఎంసీ

• అదనపు కమిషనర్ (యూసీడీ & ఎస్టేట్స్), జీహెచ్ఎంసీ

• డైరెక్టర్ (యూబీడీ), జీహెచ్ఎంసీ

• సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), జీహెచ్ఎంసీ

• అదనపు చీఫ్ సిటీ ప్లానర్లు, జీహెచ్ఎంసీ

•జాయింట్ కమిషనర్ (రెవెన్యూ), జీహెచ్ఎంసీ

•ఎస్టేట్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ

•పర్సనల్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ

జోన్ల వారీగా స్వీకరించిన ఫిర్యాదులు:

•శంషాబాద్ జోన్: 0

•రాజేంద్రనగర్ జోన్: 02

•చార్మినార్ జోన్: 01

•గోల్కొండ జోన్: 01

•ఖైరతాబాద్ జోన్: 04

•సికింద్రాబాద్ జోన్: 09

•ప్రధాన కార్యాలయం: 51

మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు: 68

చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లేగ్రౌండ్ (VPG)లో

జీహెచ్ఎంసీ క్రీడా పోటీలు 2026 ప్రారంభం

హైదరాబాద్,వుదయం

జీహెచ్ఎంసీ ఉద్యోగులు మరియు సిబ్బంది కోసం నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) క్రీడా పోటీలు 2026ను, జీహెచ్ఎంసీ కమిషనర్ గారు, అదనపు కమిషనర్ (క్రీడలు), అదనపు కమిషనర్ (రెవెన్యూ మరియు ఎన్నికలు), అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (విజిలెన్స్) మరియు డిప్యూటీ కమిషనర్ల సమక్షంలో ఈరోజు చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లేగ్రౌండ్ (VPG)లో ప్రారంభించారు.2026 నవంబర్ 2 నుండి నవంబర్ 6 వరకు పురుషులకు, మహిళలకు వేర్వేరుగా నిర్వహించబడే 11 క్రీడా కార్యక్రమాలలో పాల్గొనడానికి మొత్తం 400 మంది ఉద్యోగులు మరియు సిబ్బంది నమోదు చేసుకున్నారు.

ఐదు రోజుల పాటు జరిగే ఈ క్రీడా సమావేశాలలో భాగంగా, నవంబర్ 2 నుండి 6 వరకు నాగోల్‌లోని డీఆర్ఎఫ్ క్రికెట్ గ్రౌండ్‌లో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. నవంబర్ 3న ఆరామ్‌ఘర్‌లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయి. మిగిలిన క్రీడా కార్యక్రమాలు నవంబర్ 4 నుండి 6 వరకు చాదర్‌ఘాట్‌లోని వీపీజీలో జరుగుతాయి.

పాల్గొన్నవారిని ఉద్దేశించి జీహెచ్ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ, ఉద్యోగులు మరియు సిబ్బంది అందరూ ఈ క్రీడా సమావేశాలలో చురుకుగా పాల్గొని, క్రీడలను వారి దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకోవాలని ప్రోత్సహించారు. క్రీడలు మరియు శారీరక కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా ఉద్యోగులు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవడానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి మరియు పనిలో వారి మొత్తం సామర్థ్యాన్ని, ఉత్పాదకతను పెంచుకోవడానికి సహాయపడుతుందని ఆయన నొక్కి చెప్పారు. జీహెచ్ఎంసీ మైదానాలను అభివృద్ధి చేసి, క్రీడా కార్యకలాపాలను మెరుగుపరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

పాల్గొంటున్న వారందరికీ విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ, జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ మీట్ 2026ను ఘనవిజయంగా నిలిపేందుకు ఉత్సాహంతో, జట్టు స్ఫూర్తితో, క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని కమిషనర్ పిలుపునిచ్చారు.



సోలక్పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

జిన్నారం నవంబర్ 2 (వుదయం ప్రతినిధి)

జిన్నారం మున్సిపల్ పరిధిలోని సోలక్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బకాయిపడిన బోనస్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిన్నారం లో మున్సిపల్ చైర్మన్ జనార్దన్ వడ్ల కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించారు.రైతులకు కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో వడ్ల కొనుగోలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, పిఏసిఎస్ చైర్మన్, డైరక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, రైతు సంఘం నాయకులు, రైతులు బకెపి సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా

నీరుడు సర్వేష్ ముదిరాజ్ నియామకం

- అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ చేతుల మీదుగా బాధ్యతల అప్పగింత
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తాం – నీరుడు సర్వేష్ ముదిరాజ్
- రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఎగరవేస్తాం

గండిపేట్, నవంబర్ 02 (వుదయం):

తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన నియామకం చేపట్టింది. రాజేంద్ర నగర్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిగా నీరుడు సర్వేష్ ముదిరాజ్‌ను నియమిస్తూ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ తనపై ఉంచిన నమ్మకాన్ని



నిలబెట్టుకుంటానని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతను ఒక పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి డివిజన్, ప్రతి కాలనీలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైతే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల తరపున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తెలంగాణ రక్షణ సేన పార్టీ తరపున అండగా ఉంటామని, ప్రజల గొంతుకగా నిలుస్తామని సర్వేష్ ముదిరాజ్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ నియోజకవర్గంలో పార్టీకి మంచి గుర్తింపు తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భోనగిరి ఇంద్ర, మహిళా అధ్యక్షురాలు స్రవంతి, పాతర్ల దర్శత్, ప్రవీణ్ నాయక్, ప్రవీణ్ పూజారి, చేవెళ్ల శ్రీకాంత్, లింగారెడ్డి, టిల్లు, నిర్మల తదితరులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన నీరుడు సర్వేష్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని అన్నిప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని, ప్రజలతో మమేకమై వారి సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామని నీరుడు సర్వేష్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను రాజేంద్రనగర్ నియోజకవర్గం మొత్తం ఎగురవేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కవితమ్మ!

తహసిల్దార్ ను కలిసిన మోడల్ స్కూల్ ఉద్యోగులు



జిన్నారం నవంబర్ 2 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో గత 13 ఏళ్లుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సర్వీస్, ఆర్థిక, సంక్షేమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిన్నారం తహసీల్దార్ ఆంటోనీకి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 194 మోడల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను అందిస్తూ ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 2013లో మోడల్ స్కూల్స్ ప్రారంభమైనప్పటి నుంచి విధులు నిర్వహిస్తున్నప్పటికీ, తమకు సంబంధించిన అనేక సర్వీస్, ఆర్థిక, సంక్షేమ సమస్యలు ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు సంబంధిత అధికారులకు వినతులు సమర్పించినా ఫలితం లేకపోవడంతో మోడల్ స్కూల్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి 12 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రం, నోటీసును అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ మోడల్ స్కూల్స్‌ను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగుల వేతనాలను 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించడంతో పాటు సీపీఎస్ డెత్ గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్, ఇతర బెర్మినల్ బెనిఫిట్స్ అందించాలని కోరారు. అలాగే టీజీటీలందరికీ 2013 జూన్ నుంచి నోషనల్ సర్వీస్ కల్పించి సీనియారిటీ, పదోన్నతులు, ఇతర సర్వీస్ ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ జాక్ సభ్యులు కొండయ్య, విట్టల్, ఉపాధ్యాయులు సతీష్ బాబు, రవీందర్ రెడ్డి, సరియా తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

నర్సంపేట మున్సిపల్ కమిషనర్ డిజిటల్ లాగిన్స్ పనిచేయక ప్రజా సేవలకు ఆటంకం

నర్సంపేట

పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ యొక్క డిజిటల్ కి మరియు లాగిన్స్ పనిచేయక పోవడం వలన జనన మరణ ధ్రువీకరణ పత్రములు, ఇంటి నెంబర్ల డి.ఎం.డి అప్రూవల్ అవ్వడం మరియు వివిధ ప్రభుత్వ సేవలు , ధ్రువీకరణ పత్రాలు, అనుమతులు, మరియు ఇతర పరిపాలన కార్యకలాపాలు సకాలంలో పూర్తి కాక తీవ్ర జాప్యం జరుగుతున్నందున ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావడం జరుగుతుందన్న సంబంధించిన విషయంపై ప్రజా సమస్యల పై ఈరోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగినది. ఇట్టి విషయాన్ని పత్రికల్లో ప్రచురించవలసిందిగా తమరిని వినయ పూర్వకంగా కోరనైనది

కావున, ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా పై అంశాలపై వార్తలను తమ గౌరవనీయమైన దినపత్రికలో ప్రచురించి, నర్సంపేట మున్సిపల్ అధికారులు మరియు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేలా సహకరించవలసిందిగా మనవి చేస్తున్నాము.

16 డిఫెన్స్ మద్యం బాటిల్ల పట్టివేత..

మల్కాజిగిరి/ ఘట్కేసర్

ఎక్సైజ్ స్టేషన్స్ పరిధిలోని కీసరలో 16 డిఫెన్స్ మద్యం బాటిలను ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు. రోహిత్ (26) అనే వ్యక్తి ఈ మద్యం బాటిల్లను సప్లై చేస్తూ ఉండగా రాచర్ల సుబ్బారావు (57) అనే వ్యక్తి అమ్మకాలు జరుపుతున్నట్లుగా మల్కాజిగిరి ఎస్ హనుమంతరావు తెలిపారు. నిందితుడిని మద్యం బాటిల్లను ఘట్కేసర్ ఎక్సైజ్



స్టేషన్లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.

BEFORE THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
OS. No. 3412 OF 2026
Between :
Sri Vinay Kishore Mathur ...Plaintiff
AND
1. Mandal Revenue Officer, Ameerpet Mandal, Hyderabad District, Telangana 500 036. 2. All Concerned Authorities ...Defendants

WHEREAS the Plaintiff has filed the above Suit for Declaration of Legal Heirs under Order VII Rule 1 R/W Section 26 of the Code Of Civil Procedure, 1908 and during the pendency of the Suit before the Hon'ble Court has ordered to summon the above said Defendant No. 2 through paper publication since the notice/summons could not be affected in the ordinary course. If any person has objection or interest in the above suit then you are hereby directed to appear before the Hon'ble Court on 27-11-2026 at 10:30 A.M. either in person or through a pleader in default the matter will be decided on the material available on record. Hence take notice.

//BY ORDER OF THE COURT//
Sd/-
Raghu Gurram Counsel for Plaintiff 6-3-883/A/I, Flat No 302, 3rd Floor, Imperial Plaza, Situated at Panjagutta, Hyderabad – 500 0082 Mobile: 8096032018

IN THE COURT OF HON'BLE XXIV ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT:HYDERABAD
M V O.P.NO.891 OF 2025
Between :
Sahik Akthar ...Petitioner
AND
Kesagani Srinivasa Rao and Others. ...Respondents

To,
1.Sode Balakrishna,S/o.Venkataiah,A/a:45 years,Occ:Driver,R/o.H.No.1-198,Kommuru Panchayat,Chinthur Mandal,533 347,East Godavari District(Driver of Tractor Bearing No.AP 37-TE 2229 and Trally No.28 T 9787,Engine No.N8MAO1680 and Chassis No.N8MAO 1680). ...R3

Please take Notice that the above-named Petitioner filed above O P against you and others for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 25-11-2026. at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
Sd/-
M/s.S.Chandraiah, Advocate
Flat No.306,Sumadhura's Nakshatra Apts, Kothapet,Hyderabad.

IN THE COURT OF THE HON'BLE XX JR.CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.NO. 3328 of 2026
Between :
Ramancharla Narasimha chary and others. ...Plaintiffs
AND
1. The Tahsildar, Bahadurpura Mandal Bahadurpura, Hyderabad.T.S
2. All Concerned. ...Defendants
TO
All Concerned.

Whereas the plaintiffs have filed the above suit against the defendants to declare plaintiffs are the legal heirs of late Ramancharla Bharathi W/o Ramancharla Narasimha chary and the Hon'ble court pleased to issue notice through paper publication for calling the objections from the interest persons whomsover it may concern. Please take notice that the above said case is posted for appearance of the interested person/persons on 13-11-2026 at 10.30 A.M ,you shall appear either in person or through an advocate before the Hon'ble court, at without fail. If fails to appear before the Hon'ble court onthe above said date the case will be decided exparte as per law.

// BY ORDER OF THE COURT//
Sd/-
R.KRISHNA RAO Advocate.
Flat No.403, 4th floor, Konark towers, Dilsukhnagar,Hyderabad.
Cell No 9391275159.
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : SECUNDERABAD
O.S.NO. 650 OF 2023
Between:
UNION BANK OF INDIA, (Erstwhile ANDHRA BANK), Tirumalgherry Branch. .....PLAINTIFF
AND
M/S SKM DIAGNOSTICS .....DEFENDANT

SUMMONS

To,
M/S SKM DIAGNOSTICS, Rep. by its Prop. SRI. K. RAMULU, 56/1/2/B, Cellar, Avanthi Complex, Next to Cake Baker, Near Karkhana Police Station, Karkhana, Secunderabad Ph. No. 9948153602, 9949272644

Take Notice that the Plaintiff has filed the above O.S. for recovery of money of **Rs. 9,64,886.12 Ps.** along with cost and subsequent interest against you. The summons/ notices sent to you have been returned un-served now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Court on **03-12-2026** at 10.30 A.M. either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.S. will be decided as per law in your absence.

"BY ORDER OF THE COURT"
P.NAGA DURGA PRASAD Advocate

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE-CUM- XII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, AT: RAJENDRA NAGAR
O.S.No. 664 of 2026
Between :
1. Ragalapally Vijaya Laxmi W/o late R. Ravinder, aged 39 Years, Occ: Housewife, 2.Ragalapally Sree Lekha D/o late R. Ravinder, aged 15 Years, Occ: Student, 3. Ragalapally Harshitha D/o late R. Ravinder, aged 11 Years, Occ: Student, 4. Ragalapally Bhavyasri D/o late R. Ravinder, aged 9 Years, Occ: Student, 5. Ragalapally Ramulu D/o R. Handraiah, aged 65 Years, Occ: Agriculture, 6. Ragalapally Ramulamma W/o R. Ramulu, Aged 54 Years, Occ: Housewife, All are R/o. H.No. 1-11/1,Kothwalguda Village, Shamshabad Mandal, Rang Reddy District ...Plaintiffs

AND
1. The Tahasidar Shamshabad Mandal,Ranga Reddy District,
2. All Concerned ...Defendants

That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of deceased Ragalapally Ravinder, Who died on 09-09-2026. That the above suit posted on 25-11-2026 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court at 10: 30 AM on 25-11-2026either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

By Order of the Court
Sd/-
V.NISHANTH REDDY Advocate
Office at H.No.6-2-68/1, Shivarampally Village, Rajendranagar Mandal, Ranga Reddy District.




"కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్లడం ఖాయం. మా తదుపరి లక్ష్యం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలే. నేను కొవిడ్ సమయంలో చెప్పిన మాట సత్యమైంది. ఇప్పుడూ నిజమే అవుతుంది. పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవడం... కటకటాల్లోకి వెళ్లడం ఖాయం. ముగ్గురూ నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నారు. న్యాయ పరిభాషలో వారు చేసింది అత్యంత అరుదైన నేరం. చట్టం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరు. శిక్ష అనుభవించక తప్పదు. దేశంలో సామాన్యులకు ఒక న్యాయం, సంపన్నులకు ఒక న్యాయం జరుగుతోంది. ఇలాంటి సంస్కృతిని నేమెంత మాత్రం సహించబోను."

- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

వే'మన' పద్యం

పుట్టిన జనులెల్ల భూమిలోనుండిన
బట్టునా జగంబు పట్టదెపుడు
యముని లెక్క రీతి నరుగుచు నుందురు
విశ్వదాభిరామ వినురవేమ



సంపాదకీయం

ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకు విలువెంత?

ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల నుంచి వస్తుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడం, వారి సమస్యలకు పరిష్కారాలు చూపించడం, హక్కులకు భరోసా కల్పించడం పాలకుల ప్రాథమిక బాధ్యత. అయితే ప్రజలు తమ సమస్యలపై గళమెత్తినప్పుడు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినప్పుడు పాలకుల స్పందన ఎలా ఉంటుందన్నదే ప్రజాస్వామ్య పరిణతికి అసలైన గీటురాయి. నిరసనలను ప్రజాస్వామ్య ప్రక్రియలో అంతర్భాగంగా గుర్తించాల్సిన ప్రభుత్వాలు వాటిని పాలనకు ఎదురైన సవాలుగా పరిగణిస్తే ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసం దెబ్బతింటుంది. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై వ్యక్తమవుతున్న అభ్యంతరాలు ఈ అంశాన్ని మరోసారి చర్చనీయాంశంగా మార్చాయి. సమస్యలు వేర్వేరైనా వాటి వెనుక ఉన్న ప్రధాన ఆందోళన మాత్రం వ్యవస్థల విశ్వసనీయతే. పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోరడం విద్యార్థుల హక్కు. తమ ఓటు హక్కుకు ఎలాంటి ఆటంకం కలగకూడదని కోరడం పౌరుల ప్రజాస్వామిక ఆకాంక్ష. విద్యార్థుల భవిష్యత్తు, పౌరుల ఓటు హక్కు వంటి కీలక అంశాల్లో సందేహాలు తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వాలు, రాజ్యాంగ సంస్థలపై ఉంటుంది. ఆరోపణలు వచ్చినంత మాత్రాన అవి వాస్తవాలని నిర్ధారించలేం. అదే సమయంలో ఆధారాలతో పరిశీలించకుండా వాటిని కొట్టిపారేయడమూ సమర్థనీయం కాదు. అభ్యంతరాలను నిష్పాక్షికంగా పరిశీలించి, వాస్తవాలను ప్రజల ముందుంచి, లోపాలుంటే సరిదిద్దినప్పుడే సంస్థలపై విశ్వాసం నిలుస్తుంది. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు నిర్వహించడం, ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం మాత్రమే కాదు. రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా, నిష్పాక్షికంగా పనిచేస్తున్నాయనే నమ్మకం ప్రజల్లో ఉండాలి. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, నిర్ణయాలతో విభేదించడం, నిరసనలు వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో సహజమైన పరిణామాలు. అసమ్మతికి చోటు లేని వ్యవస్థలో ప్రజాభిప్రాయానికి విలువ ఉండదు. అందువల్ల శాంతియుత నిరసనలను ప్రజాస్వామ్యానికి ముప్పుగా చిత్రీకరించడం సరికాదు. అయితే నిరసనల ముసుగులో హింసకు పాల్పడటం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం, సామాన్యుల స్వేచ్ఛకు భంగం కలిగించడం కూడా ఆమోదయోగ్యం కాదు. శాంతిభద్రతలను కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఆ పేరుతో పౌరుల రాజ్యాంగ హక్కులను కాలరాయడానికి వీల్లేదు. నిరసనలపై విధించే ఆంక్షలు చట్టబద్ధంగా, అవసరానికి తగినట్లుగా, సహేతుకంగా ఉండాలి. నిరసనలను అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయనుకోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనం. బలప్రయోగంతో ఆందోళనలను తాత్కాలికంగా నిలువరించవచ్చేమో కానీ, వాటికి కారణమైన అసంతృప్తిని తొలగించలేం. ప్రజల ఆవేదనను అర్థం చేసుకోవడం, సంబంధిత వర్గాలతో చర్చించడం, సమంజసమైన డిమాండ్లను పరిష్కరించడం ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది. ఆచరణ సాధ్యం కాని డిమాండ్లు ఉంటే అందుకు గల కారణాలను స్పష్టంగా వివరించాలి. ప్రజలకు సమాధానాలు చెప్పడం పాలకుల బలహీనత కాదు.. అది ప్రజాస్వామ్యం వారికి అప్పగించిన బాధ్యత.

ముఖ్యంగా విద్యార్థుల ఆందోళనలను ప్రభుత్వాలు తేలికగా తీసుకోరాదు. విద్య, ఉపాధి, సమాన అవకాశాలపై యువత ఎన్నో ఆశలు పెట్టుకుంటుంది. పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చినా, ఫలితాలపై సందేహాలు వ్యక్తమైనా వాటిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించాలి. విద్యార్థుల శ్రమ, సమయం, భవిష్యత్తుతో ముడిపడిన అంశాల్లో నిర్లక్ష్యానికి తావుండకూడదు. వారి ఆందోళనలను రాజకీయ ప్రేరేపితమైనవిగా కొట్టిపారేయకుండా వాస్తవాలను వెలికితీయాలి. తప్పులు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి.

ప్రజా ఉద్యమాలకు రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం ప్రజాస్వామ్యంలో అసహజమేమీ కాదు. అయితే ప్రతి నిరసన వెనుక రాజకీయ కుట్ర ఉందని అనుమానించడం ఎంతటి పొరపాటో, ఉద్యమాల పేరుతో జరిగే ప్రతి చర్యను సమర్థించడం కూడా అంతే తప్పు. నిరసనల వెనుక ఉన్న సమస్యలు, డిమాండ్లు, ఆధారాలను నిష్పాక్షికంగా పరిశీలించాలి. రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యమివ్వాలి. ప్రభుత్వాలు సంయమనం పాటిస్తూనే, నిరసనకారులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రజాస్వామ్యం హక్కులతో పాటు బాధ్యతల సమన్వయంతోనే బలపడుతుంది.

అధికారంలో ఎవరున్నా ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే. ప్రజల ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం, వారి హక్కులను గౌరవించడం, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను కాపాడటం పాలకుల విధి. ప్రజల గొంతును అణచివేసి సాధించే నిశ్శబ్దం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం కాలేదు. ప్రజల విశ్వాసాన్ని పొందగలిగినప్పుడే పాలనకు నిజమైన గుర్తింపు లభిస్తుంది. అసమ్మతిని గౌరవించడం, విమర్శలను స్వీకరించడం, లోపాలను సరిదిద్దుకోవడం ప్రజాస్వామ్య పాలనకు అవసరమైన లక్షణాలు. ప్రజలే కేంద్రంగా, వారి ఆకాంక్షలే పాలనకు దిశానిర్దేశంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠమవుతుంది.

రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

"భూమిలోన బుట్టు భుసారమెల్ల
తనువు లోన బుట్టు తత్వమెల్ల
శ్రమలోన బుట్టు సిరిసంపదలెల్ల
విశ్వదాభిరామ వినురవేమ!"

"కన్నీటి చుక్కలై కరిగిపోతున్న రైతు బతుకు"




భూమి సారవంతంగా ఉండాలి, రైతు శ్రమకు తగిన ఫలితం దక్కాలి. కానీ నేడు రైతు చెమట చుక్కకు తగిన విలువ లభించడం లేదు.పొద్దుపొడవక ముందే పొలానికి పయనం,
చీకటి తొలగక ముందే నాగలితో ప్రయాణం,చెమట చుక్కలను చిందించి పంటను పండిస్తే,చివరకు కన్నీటి చుక్కలే మిగిలేనా రైతన్నా!వ్యవసాయం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతు దేశానికి అన్నం పెట్టే అన్నదాత. కానీ నేడు అదే రైతు కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోయి, ప్రకృతి ప్రకోపానికి బలై, మార్కెట్ మాయాజాలంలో నలిగిపోతోంది. పది మందికి పట్టెడన్నం పెట్టే రైతు తన కుటుంబానికి మాత్రం కడుపునిండా భోజనం పెట్టలేని దుస్థితి ఏర్పడుతోంది. పచ్చని పంట పొలాలతో కళకళలాడాల్సిన పల్లెలు నేడు ఎండిన బావులు, బీటలువారిన భూములు, ఆందోళనతో నిండిన రైతు కుటుంబాలతో కనిపిస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావమో.. ప్రకృతి ప్రకోపమో,రుతుపవనాల గమనంలో మార్పులో,వర్షం కోసం వేయికళ్లతో ఎదురు చూసే రైతుకు,వాతావరణం కూడా ఎందుకింత పరీక్ష పెడుతోంది?ఒకప్పుడు కాలానుగుణంగా కురిసే వర్షాలు రైతుకు కొండంత ధైర్యాన్ని ఇచ్చేవి. చెరువులు, కుంటలు నిండితే పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొనేది. కానీ నేడు వాతావరణంలో వస్తున్న మార్పులు వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో కొన్ని సంవత్సరాల్లో వర్షపాతం తగ్గడం, రుతుపవనాల ప్రవర్తనలో మార్పులు రావడం రైతులకు కొత్త సవాళ్లను సృష్టిస్తున్నాయి."పైన భగభగ మండే భానుడు,కింద నెర్రెలు చీలిన నేలతల్లి,మధ్యలో మబ్బుల కోసం ఎదురుచూసే రైతు,ఆకాశం కరుణించకపోతే ఎవరిది బాధ్యత"వర్షాలు లేక ఆకాశం మబ్బుల కోసం ఎదురుచూస్తుంటే, భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు మూగబోతున్నాయి. అప్పులు చేసి తవ్వించిన బోరుబావుల్లో నీటి చుక్క కనిపించకపోతే రైతు ఆశలన్నీ ఆవిరైపోతున్నాయి. ఒకవైపు మండుతున్న ఎండలు, మరోవైపు నెర్రెలు చీలిన నేలలు, ఇంకోవైపు నీటి కోసం ఎదురుచూసే పంటలు.. ఈ దృశ్యాలు రైతు హృదయాన్ని కలచివేస్తున్నాయి."మబ్బు ముసురుకోకపోతే మొలకకు ప్రాణం లేదు..నీటి చుక్క పడకపోతే నేలతల్లికి జీవం లేదు.. రైతు కంట కన్నీరు ఆగకపోతే పల్లెకు వెలుగు లేదు!"అకాల వర్షాలు, వరదలు, వడగళ్ల వానలు, తుపానులు కూడా రైతు జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలు విరుచుకుపడితే నెలల తరబడి రైతు పడిన శ్రమ క్షణాల్లో నేలపాలవుతోంది.రైతు సాగు ప్రారంభించే రోజే అప్పుతో తన ప్రయాణాన్ని మొదలుపెడుతున్నాడు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు, ట్రాక్టర్ అద్దెలు, నీటి తడులు.. ఇలా ప్రతి దశలో పెట్టుబడి పెరుగుతూనే ఉంది. పంట దిగుబడి సరిగా రాకపోతే అప్పు తీర్చే మార్గం కనిపించడం లేదు. ఒక పంట నష్టపోతే మరో పంట కోసం అప్పు చేయాల్సిన పరిస్థితి. వడ్డీ మీద వడ్డీ పెరుగుతూ రైతు కుటుంబాన్ని ఆర్థికంగా కుంగదీస్తోంది.రైతు భార్య ఇంటి ఖర్చులను తగ్గించుకుంటుంది. పిల్లల చదువుల కోసం తన అవసరాలను త్యాగం చేస్తుంది. వృద్ధ తల్లిదండ్రులు తమ అనారోగ్యాన్ని కూడా బయటకు చెప్పుకోలేని పరిస్థితి. ఇంట్లో పండుగలు, శుభకార్యాలు కూడా అప్పుల లెక్కల మధ్యనే సాగుతున్నాయి."అప్పు చేసి పప్పు కూడు తినడం"** అనేది వ్యక్తిగత జీవితంలో ఎంతటి భారమో, రైతు జీవితంలో అప్పు చేసి పంట పండించడం అంతకంటే పెద్ద సాహసం!రైతు ఆత్మహత్యలు కేవలం వ్యక్తిగత విషాదాలు కావు. అవి వ్యవసాయ రంగంలోని వైఫల్యాలను, ఆర్థిక అసమానతలను, సామాజిక భద్రతలోని లోపాలను ప్రశ్నించే హెచ్చరికలు. రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా, మానసిక ధైర్యం, సకాలంలో సహాయం అందించడం సమాజం, ప్రభుత్వాల బాధ్యత.రైతు చేతిలోని విత్తనం కేవలం గింజ కాదు.. అది అతని కుటుంబ భవిష్యత్తు. నాణ్యమైన విత్తనాలు మొలకెత్తి పంటగా ఎదుగుతాయని ఆశతో రైతు సాగు ప్రారంభిస్తాడు. కానీ నకిలీ విత్తనాలు, నాణ్యతలేని పురుగుమందులు, కల్తీ ఎరువులు అతని ఆశలను చిదిమేస్తున్నాయి.ఎరువుల కొరత ఏర్పడినప్పుడు అవసరమైన సమయంలో సరైన ఎరువులు దొరకక రైతు ఇబ్బందులు పడుతున్నాడు. దొరికినా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. నకిలీ విత్తనాల వల్ల మొలక శాతం తగ్గినా, పంట ఎదగక పోయినా చివరికి నష్టపోయేది రైతే."విత్తనం వేసేది రైతు.. నమ్మకం పెట్టుకునేది రైతు.
. మోసపోయేది కూడా రైతే!"నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడానికి కఠినమైన చట్ట అమలు, నాణ్యత పరీక్షలు, బాధ్యులపై చర్యలు అవసరం. నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలి."దుక్కి దున్నేది రైతు,విత్తనం చల్లేది రైతు,నీరు పెట్టేది రైతు,కలుపు తీసేది రైతు,పంటను కోసేది రైతు,కానీ ధర నిర్ణయించేది మాత్రం దళారి!వ్యవసాయ రంగంలో రైతు ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య మార్కెట్ దోపిడీ. పంట పండించడానికి పెట్టుబడి పెట్టేది రైతు. ఎండలోనూ, వానలోనూ శ్రమించేది రైతు. కానీ పంటకు ధర నిర్ణయించే అధికారం మాత్రం చాలా సందర్భాల్లో రైతు చేతుల్లో ఉండడం లేదు.పంట అమ్మకానికి తీసుకెళ్తే తేమ శాతం పేరుతో, నాణ్యత పేరుతో, రవాణా ఖర్చుల పేరుతో ధర తగ్గిస్తున్నారు. మధ్యవర్తుల జోక్యం, దళారుల దోపిడీ వల్ల రైతుకు రావాల్సిన ఆదాయం మరొకరి జేబుల్లోకి వెళ్తోంది. రైతు వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన పంట వినియోగదారుడి వద్దకు వచ్చేసరికి అధిక ధరకు చేరుతోంది ."రైతు పండిస్తేనే రాజు తింటాడు"అనే మాటలో వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యత కనిపిస్తుంది.కానీ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోతే ఆ శ్రమకు విలువ ఎక్కడ? కనీస మద్దతు ధరకు సమర్థవంతమైన కొనుగోలు వ్యవస్థ, పారదర్శక మార్కెట్ విధానం, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, నిల్వ సదుపాయాలు, నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశాలు కల్పించాలి."దేశమంటే మట్టి కాదోయ్! దేశమంటే మనుషులోయ్!"దేశం అంటే కేవలం అభివృద్ధి చెందిన నగరాలు, పరిశ్రమలు, ఆకాశహర్మ్యాలు మాత్రమే కాదు. దేశానికి అన్నం పెట్టే రైతు కుటుంబం కూడా దేశమే. ఆ కుటుంబం ఆకలితో ఉంటే దేశాభివృద్ధి అసంపూర్ణమే.చెరువులు, కుంటలు, కాలువలను పునరుద్ధరించి సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలి.భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి పొదుపు సాగు పద్ధతులను ప్రోత్సహించాలి.ఎల్‌నినో, వాతావరణ మార్పుల ప్రభావాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు వ్యవసాయ సూచనలు అందించాలి.నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, నాణ్యతలేని పురుగుమందుల విక్రయాలను అరికట్టాలి.రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి.పంట నష్టపోయిన రైతులకు సకాలంలో పంటల బీమా, పరిహారం అందించాలి. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, పారదర్శక కొనుగోలు వ్యవస్థ కల్పించాలి.అప్పుల భారాన్ని తగ్గించేందుకు సమర్థవంతమైన రుణ, ఆర్థిక సహాయక విధానాలు అమలు చేయాలి.వ్యవసాయ ఉత్పత్తులకు నిల్వ, శీతలీకరణ, ప్రాసెసింగ్ సదుపాయాలను పెంచాలి.రైతు కుటుంబాలకు విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పించాలి.రైతు కేవలం ఒక వృత్తిదారుడు కాదు. అతడు ప్రకృతితో పోరాడే శ్రమజీవి. తన చెమటను నేలలో చల్లి పంటగా మార్చే జీవన నిర్మాత. అతని శ్రమకు తగిన గుర్తింపు, ఆదాయానికి భరోసా, కుటుంబానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత మనందరిదీ.




డా. పూసపాటి వేదాద్రి
9912197694

జర్నలిస్టులకు ఆదర్శం జి ఎస్ వరదాచారి

వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్ధత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కూ, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసి యేషన్, హౌసింగ్ సొసైటీ , ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు.జి.ఎస్. వరదాచారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికే యులు.1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు.వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్యమంతా గడిపిన వరదాచారి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు.'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదాచారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్‌కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్డ్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రీకా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభా పురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా వి.ఆర్ నార్ల జీవన సాఫల్య పురస్కారం 2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ పురస్కారం (26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు. 1956 జూన్ నుండి 1961 మార్చి వరకు ఆంధ్ర జనత పత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా, 1961నుండి 1982 వరకు ఆంధ్రభూమి దినపత్రికలో... న్యూస్ ఎడిటర్ గా విశ్రాంతులు (చాలాకాలం 'ఆయనే ఆంధ్రభూమి, ఆంధ్రభూమే ఆయన' అనే పేరు ఉండేది), 1983 నవంబర్ 21నుండి 1988 డిసెంబర్ 26 వరకు ఈనాడు దినపత్రిక ఉప సంపాదకులుగా,196364 జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా, 19641966 ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూని యన్ ప్రధాన కార్యదర్శిగా, 19801981 అధ్యక్షులుగా, 198081 ప్రెస్ క్లబ్ స్థాపక కార్యదర్శిగా, 197578 ఎ.పి. సినీగోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 1977 నుంచి. జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, రచన జర్నలిజం కళాశాల నిర్వహణ మండలి సభ్యత్వం కలిగి, 23 డిసెంబర్ 1988 డిసెంబర్ 23 నుండి సుదీర్ఘ కాలం తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేశారు.
రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర సబ్సిడీ కమిటీ ఉన్నంత కాలం (197678) సభ్యత్వం,. జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి స్క్రిప్టు కమిటీ సభ్యత్వం, తెలుగు అకాడమీ వారి పరిపాలనా న్యాయ పదకోశం సలహా సంఘ సభ్యత్వం 1981 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాంస్కృతిక వ్యవహారాల రాష్ట్ర సలహా మండలి సభ్యత్వం 1981. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యత్వం 19992001 నందీ చలన చిత్రాల అవార్డుల కమిటీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇలాగేనా రాయడం, దిద్దుబాటు , నార్ల వెంకటేశ్వరరావు , మన పాత్రికేయ వెలుగులు, జ్ఞాపకాల వరద, నూరేళ్ళ పత్రికా రచన, తెలుగు పత్రికల పుట్టుక ... తదితర రచనలతో పాటు జర్నలిజం కోర్సు పుస్తకాలు కూడా రాశారు. ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ పి.జి.డిప్లొమా విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం డా. బి.ఆర్. అంబేద్కర్, పాఠ్యాంశం, సార్వత్రిక విశ్వ విద్యాలయం వారికోసం పత్రికా చట్టాలు పాఠ్యాంశం రాశారు. అనేక పుస్తకాలకు సంపాదక మండలి సభ్యులుగా (పత్రికా పదకోశం) ఉన్నారు. రేడియో టీవీలలో అనేక ప్రసంగాలు, చర్చాగోష్ఠులు, తదితర కార్యక్రమాలతో బాటు పొలికేక, ప్రజాతంత్ర, తరుణ, కిరీటి వంటి తెలుగు పత్రికలలో, స్కైలైన్ ఇంగ్లీషు దిన పత్రికలో సినిమా శీర్షిక నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుపతి



మహిళా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం కలిగి ఉన్నారు.నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆయన నైజం. తెలుగు దినపత్రికల్లో వస్తున్న భాషా దోషాలను, సంపాదకీయాల్లో దొర్లే గుణదోషాలను ఎత్తి చూపే ఒక శీర్షికను దిద్దుబాటు పేరుతో ఎంవిఆర్ శాస్త్రి సంపాదకత్వంలో నిర్వహించగా, ఆయన నాలుకకు పదును ఎక్కువ కాగా, తమ కలానికీ ఉన్న పదును ఎలాంటిదో చూపారు. 2022 నవంబర్ 3న వరదాచారి ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.దివంగత పాత్రికేయ దిగ్గజం వరదాచారికి హర్ష, శ్రీవాత్సవ ఇద్దరు కుమారులు, శుభ, సౌమ్య ఇద్దరు కుమార్తెలు. ధర్మపురి క్షేత్ర వైష్ణవ కుటుంబీకులు సరోజనను వివాహం చేసుకున్న వరదాచారి, తన కుమారునికి మళ్ళీ అదే కుటుంబ సంబంధం అమ్మాయిని కోడలుగా చేసుకోవడం ద్వారా క్షేత్రంతో విడదీయని సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. అలా సీనియర్ జర్నలిస్ట్ రామచంద్ర మూర్తి ద్వారా వరదాచారిని కలుసుకునే భాగ్యం పురాకృత సుకృతంగా నేను భావిస్తాను.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

జీవావరణ నిల్వలతో జీవ వైవిధ్య పరిరక్షణ

జీవుల ఉనికి ఉన్న భూమి ఉపరితలం, పైన ఉన్న గాలి, భూమి లోపలి భాగాలు కలిగిన భూభాగ ప్రాంతాన్ని "జీవావరణం లేదా బయోస్పియర్" అని పిలుస్తాం. నేలపై ఉన్న మట్టి, జలం, గాలి కలిసిన పొర కలిగిన ప్రదేశంలో జీవులు మనుగడ సాగిస్తాయి. సూక్ష్మ జీవుల నుంచి అతి పెద్ద జంతువులు, వృక్షాల వరకు అనేక రకాల జీవరాసులు కలిగిన ప్రదేశమే జీవావరణంగా పేర్కొనబడుతుంది. అతి ముఖ్యమైన వనరులకు జీవావరణం ఆలవాలంగా నిలుస్తున్నది. జీవావరణం ద్వారా ఆహారం, ఔషధాలు, నిర్మాణ వస్తువులు, ఇంధనాలు లభిస్తాయి. ఒక్క ఉప్పు తప్ప మిగిలిన అన్ని రకాల ఆహార పదార్థాలు జీవావరణం నుంచే లభిస్తాయి. పర్యావరణంలో జీవావరణం(బయోస్పియర్)తో పాటు జలావరణం(హైడ్రోస్పియర్), శిలావరణం(లిథోస్పియర్), వాతావరణం(అట్మాస్పియర్) అనబడే నాలుగు విభాగాలు ఉంటాయి.
అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం2026 ఇతివృత్తం:
యునెస్కో చొరవతో 2022లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 03 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ బయోస్పియర్ రిజర్వ్స్)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2026 ఇతివృత్తంగా "జీవావరణ నిల్వలతో సామాజిక మార్పులు : స్థానిక ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేయడం, జీవనోపాధులు, వాతావరణ సానుకూలతలు" అను అంశాన్ని తీసుకొని కోల్పోయిన జీవ వైవిధ్యాన్ని పునఃప్రతిష్ఠాపన చేయడానికి పథక రచన, అమలుకు పూనుకోవడం తక్షణ అవసరంగా భావించాలి. జీవ వైవిధ్యానికి నెలవులుగా "జీవావరణ నిల్వలు లేదా బయోస్పియర్ రిజర్వ్స్(బిఆర్)" సేవలు అందిస్తున్నాయి. పలు రకాల జంతువులు, వృక్షాలకు చిరునామాలుగా జీవావరణ నిల్వలు పని చేస్తున్నాయి. మానవాళికి ఆర్థిక, సామాజిక సుస్థిరాభివృద్ధితో పాటు అరుదైన జీవరాశులను, అంతరించే దశలో ఉన్న జీవులను కాపాడడానికి జీవావరణ నిల్వలు ఉపకరిస్తున్నాయి. బయోస్పియర్ రిజర్వ్స్ ద్వారా అన్ని రకాల జీవజాతుల పరిరక్షణ, భూభాగాలను కాపాడడం, మానవుల కదలికలు, జీవవ్యవస్థలు, పర్యవేక్షణ, శిక్షణలు, విద్య లాంటి ప్రయోజనాలు ఉన్నాయి.

భారత్‌లో జీవావరణ నిల్వలు:
ప్రపంచవ్యాప్తంగా 136 దేశాల్లో 759 జీవావరణ నిల్వలతో 74.42 లక్షల చదరపు కిమీ విస్తీర్ణంలో విస్తరించగా ఆయా ప్రాంతాల్లో 275 మిలియన్ల ప్రజలు నివసిస్తున్నారు. ఇండియాలో 60,000 చదరపు కిమీ విస్తీర్ణంలో 18 బయోస్పియర్ రిజర్వ్స్ ఉన్నాయి. ఈ 18 జీవావరణ నిల్వల్లో 13 మాత్రమే "మ్యాన్ అండ్ బయోస్పియర్ ప్రోగ్రామ్(ఎంఏబి)" అంతర్జాతీయ గుర్తింపును పొందాయి. వీటిలో ముఖ్యమైనవి నిలగిరి ప్రాంత రిజర్వ్, గల్ఫ్ ఆఫ్ మున్నార్, సుందర్‌బన్, నందా దేవి, నొక్రెక్, పచ్‌మర్హి, సిమిలిపాల్, అతనక్మార్, గ్రేట్ నికోబార్, అగస్త్యమాల, కంచన్ జోంగా, పన్నా అనబడేవి ఉన్నాయి. జీవావరణ నిల్వలతో జీవ వైవిధ్యం/జీవ వ్యవస్థలు కాపాడబడడం, సాంస్కృతిక వారసత్వం కాపాడడం, సమాజ సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వడం, స్థానిక ప్రజల జీవనశైలిని మెరుగుపరుచుకోవడం, అంతర్జాతీయ యంత్రాంగం ఏర్పాటు చేయడం, శాస్త్రీయ పరిశోధనలు చేయడం, వాతావరణ సానుకూల మార్పులు, పర్యవేక్షణ, విద్య, శిక్షణ లాంటి ప్రయోజనాలు ఉన్నాయి.జీవావరణ నిల్వల్లో కోర్ ఏరియా, బఫర్ జోన్, ట్రాన్సిషన్ ఏరియా అను మూడు భాగాలు ఉన్నాయి.

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని జీవ వైవిధ్యంతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో బిఆర్‌ల ప్రాధాన్యాన్ని గుర్తించి "కున్మింగ్ మాంట్రియేల్ గ్లోబల్ బిఆర్ ఫ్రేమ్‌వర్క్" నిర్దేశిత లక్ష్యాల సాధనలో ప్రభుత్వాలు, పౌర సమాజం, ఎన్‌జిఓలు ముందడుగు వేయాలి. బిఆర్ ప్రాంత ప్రజల భూమి హక్కులను కాపాడడం, మరి కొన్ని ప్రాంతాలను బిఆర్‌లుగా ప్రకటించి కాపాడడం, ఈ ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడే వ్యక్తులను కట్టడి చేయడం నిరంతరం జరగాలి. జీవకోటిలో ఓ చిన్న భాగం మానవాళి అని, అన్ని జీవజాతులు ఉంటేనే మానవుడి మనుగడని గమనించి రేపటి ఆరోగ్యకర భవిత కోసం నేటి నుంచే జాగ్రత్త పడదాం, మనల్ని మనమే రక్షించుకుందాం.

భారత్ లో జీవావరణ నిల్వలు:
ప్రపంచవ్యాప్తంగా 136 దేశాల్లో 759 జీవావరణ నిల్వలతో 74.42 లక్షల చదరపు కిమీ విస్తీర్ణంలో విస్తరించగా ఆయా ప్రాంతాల్లో 275 మిలియన్ల ప్రజలు నివసిస్తున్నారు.
టిలో ముఖ్యమైనవి నిలగిరి ప్రాంత రిజర్వ్, గల్ఫ్ ఆఫ్ మున్నార్, సుందర్‌బన్, నందా దేవి, నొక్రెక్, పచ్‌మర్హి, సిమిలిపాల్, అతనక్మార్, గ్రేట్ నికోబార్, అగస్త్యమాల, కంచన్ జోంగా, పన్నా అనబడేవి ఉన్నాయి. జీవావరణ నిల్వలతో జీవ వైవిధ్యం/జీవ వ్యవస్థలు కాపాడబడడం, సాంస్కృతిక వారసత్వం కాపాడడం, సమాజ సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వడం, స్థానిక ప్రజల జీవనశైలిని మెరుగుపరుచుకోవడం, అంతర్జాతీయ యంత్రాంగం ఏర్పాటు చేయడం, శాస్త్రీయ పరిశోధనలు చేయడం, వాతావరణ సానుకూల మార్పులు, పర్యవేక్షణ, విద్య, శిక్షణ లాంటి ప్రయోజనాలు ఉన్నాయి. జీవావరణ నిల్వల్లో కోర్ ఏరియా, బఫర్ జోన్, ట్రాన్సిషన్ ఏరియా అను మూడు భాగాలు ఉన్నాయి.



మధుసూదన్ రెడ్డి
9949700 037



జాతీయం-అంతర్జాతీయం





పంజాబ్‌లో 'ఆపరేషన్ లోటస్

చండీగఢ్ :

అసెంబ్లీ ఎన్నికలకు ముందు పంజాబ్‌లో 'ఆపరేషన్ లోటస్' ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు బిజెపి యత్నిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ముగ్గురు ఆప్ ఎమ్మెల్యేలు కున్వర్ విజయ్‌ప్రతాప్ సింగ్, హర్మీత్ సింగ్ పఠాన్మజ్రా, చేతన్ సింగ్ జౌరామజ్రా సోమవారం బిజెపిలో చేరారు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆప్ 40 మంది అభ్యర్థులతో మొదటి జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే సమానా నియోజకవర్గ ఎమ్మెల్యే చేతన్‌సింగ్, సనౌర్ నియోజకవర్గ ఎమ్మెల్యే హర్మీత్ సింగ్‌లు ఆదివారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మరో ఎమ్మెల్యే కున్వర్ విజయ్‌ప్రతాప్ సింగ్ సోమవారం ఉదయం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. అయితే ఇటీవల ఆయనను పార్టీ సస్పెండ్ చేయడం గమనార్హం.పంజాబ్‌లో బిజెపి ఆపరేషన్ లోటస్ ప్రారంభించిందని, ఇతర పార్టీల నేతలను తమ పార్టీలోకి చేర్చుకుంటోందని ఆప్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై తగిన చర్యలు తీసుకుంటామని ఆప్ పంజాబ్ చీఫ్ ప్రతినిధి, ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ ధలివాల్ పేర్కొన్నారు.

యూరప్‌లో ప్రజాగ్రహం..

- **ద్రవ్యోల్బణం, ప్రభుత్వ విధానాలపై లక్షలాది మంది కార్మికులు, యువత నిరసన**

యూరప్:

యూరప్‌లో పెరుగుతున్న జీవన వ్యయం, ద్రవ్యోల్బణం, ప్రభుత్వాల ఆర్థిక విధానాలపై ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. ఫ్రాన్స్, జర్మనీ సహా పలు దేశాల్లో లక్షలాది మంది కార్మికులు, విద్యార్థులు, యువత వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, బెల్జియం వంటి దేశాల్లో కూడా నిరసనలు కొనసాగుతున్నాయి. విద్య, వైద్యం, గృహవసతి వంటి ప్రాథమిక అవసరాలకు ప్రభుత్వాలు మరిన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫ్రాన్స్‌లో వరుసగా మూడో వారాంతం కూడా భారీ ప్రదర్శనలు జరిగాయి. పారిస్, మార్సెయిల్, లియోన్ నగరాల్లో అధికారిక అంచనాల ప్రకారం 3.2 లక్షల మంది పాల్గొన్నారు. అయితే



ఐదు లక్షల మంది హాజరయ్యారని నిరసన నిర్వాహకులు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ప్రభుత్వ ప్రజాసేవలను బలోపేతం చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యా రంగంలోని సంక్షోభాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రారంభించిన ఈ నిరసనలను ఆ తర్వాత కార్మిక సంఘాలు, ఇతర ప్రజా ఉద్యమాలు చేపట్టాయి. మరోవైపు జర్మనీలోనూ యువత ఆందోళన బాట పట్టింది. 34నగరాల్లో జరిగిన నిరసనల్లో లక్ష మందికి పైగా పాల్గొన్నారు. విద్య, గృహ నిర్మాణ రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని కోరారు. ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన నిరసనల అనంతరం హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో పలువురు పోలీసులు గాయపడ్డారు. ఈ హింసాకాండతో తమకు ఎలాంటి సంబంధం లేదని నిరసన నిర్వాహకులు స్పష్టం చేశారు. స్పెయిన్, పోర్చుగల్‌లో పెరిగిన అద్దెలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తున్నారు. ఇటలీలోనూ విద్యార్థులు, కార్మికులు మెరుగైన వేతనాలు, ప్రజా సేవలకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరాల కంటే ఆర్థిక విధానాలకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకోవాలని నిరసనకారులు కోరుతున్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు. యూరప్ అంతటా విస్తరిస్తున్న ఈ కార్మిక, ప్రజా ఉద్యమాలు ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతున్నాయి.



రష్యాపై సైబర్ దాడి

మాస్కో :

తమ అత్యవసర హెచ్చరికల యాప్ భారీ సైబర్ దాడికి గురైందని రష్యా సోమవారం పేర్కొంది. డ్రోన్ దాడులు, ఇతర ముప్పుల గురించి ప్రజలను అప్రమత్తం చేయడానికి రూపొందించిన యాప్‌లో హ్యాకర్లు తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేశారని అత్యవసర సేవల శాఖ తెలిపింది. తమ యాప్‌పై సైబర్ దాడికి ఎవరు పాల్పడ్డారనే విషయాన్ని రష్యా వెల్లడించలేదు. యాప్‌లో రేడియేషన్ ముప్పుకు సంబంధించిన నిరాధారమైన హెచ్చరికలు కనిపించాయని, దీంతో తమ వైమానిక దాడి హెచ్చరిక వ్యవస్థను హ్యాక్ చేసినట్లు అనుమానిస్తున్నామని ఉక్రెయిన్ తెలిపింది. సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ కమ్యూనికేషన్స్ (ఎస్‌పిఆర్‌ఎవిడిఐ) తనపై జరిగిన హ్యాక్‌కు రష్యానే కారణమని ఉక్రెయిన్ ఆరోపించింది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భాగంగా ఇరు దేశాల మధ్య కొనసాగిన అత్యంత సుదీర్ఘమైన కాల్పుల విరమణ ఆదివారంతో ముగిసింది. ఉక్రెయిన్‌లోని తూర్పు ఖెర్సన్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైన ఈ కాల్పుల విరమణను పొడిగించాలన్న ప్రతిపాదనను రష్యా తిరస్కరించినట్లు కీవ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ముగిసిన సమయంలోనే సైబర్ దాడులు చోటుచేసుకున్నాయని ఉక్రెయిన్ తెలిపింది.

మణిపూర్‌లో మళ్లీ నెత్తుటేర్లు

- **కుకీ-జో, నాగాల మధ్య ఘర్షణ**
- **కుకీ-జో తెగకు చెందిన ముగ్గురి మృతి**
- **కేంద్రం తీరుపై తీవ్ర నిరసనలు**
- **ఇంఫాల్‌ను స్తంభింపజేసిన మణిపూర్ ఐక్యతా ర్యాలీ**

ప్రభుత్వ వైఫల్యంపై ప్రజాగ్రహం

గువహతి:

మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలు మరోసారి తీవ్ర ఉద్రిక్తతల కు దారితీశాయి. నోనీ జిల్లాలో శనివారం ఉదయం నాగాల గ్రూపులతో జరిగిన కాల్పుల్లో ముగ్గురు కుకీజో తెగకు చెందిన వ్యక్తులు మరణించారు.ఈ ఘటన జరిగిన కొద్ది గంటల్లోనే కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ వేలాది మంది మెయిటీ, నాగాలు ఇంఫాల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో నగరం స్తంభించిపోయింది. కుకీ సాయుధ గ్రూపులను ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వం పరోక్ష యుద్ధానికి పాల్పడుతోందని ఆందోళన కారులు ఆరోపించారు. రాష్ట్రంలోని స్థానిక తెగల ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.మణిపూర్‌లోని నోనీ జిల్లాలో తజెక్‌కైఫున్ గ్రామ సమీపంలో శనివారం ఉదయం సుమారు 9 గంటలకు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు కుకీజో తెగవాసులు ప్రాణాలు కోల్పోయారు. నాగా తెగకు చెందిన సాయుధ గ్రూపులతో జరిగిన ఘర్షణే ఈ మరణాలకు కారణమని కుకీ ఇన్పి మణిపూర్ (కేఐఎం) ఆరోపించింది. నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఐఎం), జెడ్‌యూఎఫ్ (కే) గ్రూపుల సభ్యులే ఎలాంటి కారణం లేకుండా దాడికి పాల్పడ్డారని పేర్కొంది. కుకీజో ప్రజలు నివసిస్తున్న గ్రామాలకు తగిన భద్రత కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేఐఎం విమర్శించింది. ఈ దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. గతనెల 19న సనాలోక్ ప్రాంతంలో జరిగిన ఘటనలో గాయపడిన మరో వ్యక్తి మరణించాడు. మెయిటీ తెగకు చెందిన వ్యక్తి సోరోఖైబామ్ ఇబోంచా శనివారం ఉదయం రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ప్రాణాలు విడిచాడు. దీంతో ఆ ఘటనలో మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. వరుస హింసాత్మక ఘటనలు రాష్ట్రంలో భయాందోళనలను పెంచుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ మెయిటీ, నాగా సంఘాలు సంయుక్తంగా ఇంఫాల్‌లో భారీ ర్యాలీ నిర్వహించాయి. కుకీ సాయుధ గ్రూపులతో కేంద్రం పరోక్ష యుద్ధం చేస్తోందని ఆరోపిస్తూ నిరసనకారులు నినాదాలు చేశారు.



ఈ ర్యాలీతో ఇంఫాల్ నగరంలోని సాధారణ జనజీవనం స్తంభించిపోయింది. కోకోమీ (కోఆర్డినేటింగ్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటిగ్రిటీ), జాయింట్ ట్రైబ్ కౌన్సిల్ మణిపూర్, ఫుట్‌హిల్స్ నాగా కోఆర్డినేషన్ కమిటీ, నాగా పీపుల్స్ యూనియన్ తదితర సంఘాలు ఈ ర్యాలీని నిర్వహించాయి. యునైటెడ్ నాగా కౌన్సిల్ కూడా దీనికి మద్దతు ప్రకటించింది. ర్యాలీలో ఆందోళనకారులు ఆరు ప్రధాన డిమాండ్లతో తీర్మానం చేశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, కుకీజో సాయుధ గ్రూపుల మధ్య కుదిరిన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్ఓఓ) ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరారు. ఆ గ్రూపుల శిబిరాలను తొలగించి, వారి వద్ద ఉన్న ఆయుధాలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. హింస కారణంగా ఇండ్లను వదిలి వెళ్లిన ప్రజలను తిరిగి వారి స్వస్థలాల్లో పునరావాసం కల్పించాలని కోరారు. సరిహద్దు, ఘర్షణ ప్రభావిత ప్రాంతాల నుంచి అస్సాం రైఫిల్స్‌ను ఉపసంహరించాలని, వాటి స్థానంలో తటస్థ భద్రతా బలగాలను మోహరించాలని సూచించారు.

అమెరికా సైనిక స్థావరాలపై సైబర్ పంజా..

ఫ్రీజర్లను వేడెక్కించి ఆహార నిల్వలు ధ్వంసం!

వాషింగ్టన్ :

అమెరికాలోని పలు సైనిక స్థావరాల)పై సైబర్ దాడి జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక్కసారిగా అగ్రరాజ్యానికి చెందిన అనేక సైనిక స్థావరాలలోని ఫ్రీజర్లలో పలు సమస్యలు తలెత్తాయి. అవి చల్లబడటానికి బదులు.. వేడెక్కడం ప్రారంభించాయి. కొన్నిసందర్భాలలో రాత్రికి రాత్రే కూలింగ్ యూనిట్ల ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో.. లోపల నిల్వ ఉంచిన ఆహారం ఉదయానికల్లా పాడైపోయింది. దీని వల్ల దేశవ్యాప్తంగా దాదాపు 12కుపైగా సైనిక స్థావరాలు ప్రభావితమయ్యాయి. ఆయా బేస్‌లలోని సైనికులు ఆహార కొరత ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఒకేసారి అన్ని స్థావరాలలో ఫ్రీజర్లు పనిచేయకపోవడం వెనుక సైబర్ నేరగాళ్ల హస్తం ఉండి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు.

అక్టోబర్‌లో ఇదే విధంగా ఫ్రాన్స్ సూపర్ మార్కెట్లలోని రిఫ్రిజిరేటర్ సిస్టమ్ లోకి సైబర్ హ్యాకర్లు



చొరబడి, వాటిలో అధిక వేడిని పెంచి ఆహార పదార్థాలను పాడు చేశారు. ఈ సైబర్ దాడిని అక్కడి ప్రభుత్వం కూడా ధ్రువీకరించింది. అలాంటి దాడే ఇప్పుడు సైనిక స్థావరాల ఫ్రీజర్‌లపైనా జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. వెంటనే ఈ విషయంపై 'పెంటగాన్' దర్యాప్తు చేపట్టింది. ఫ్రెంచ్ అధికారులతోనూ సంప్రదింపులు జరుపుతోంది. ఈ దర్యాప్తులో యూఎస్ సైబర్ కమాండ్‌కు చెందిన ఒక యూనిట్, ఆర్మీ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్‌కు చెందిన సైబర్ ఫీల్డ్ ఆఫీస్‌తో సహా పలు ఏజెన్సీలు పాల్గొన్నాయి.

రష్యా ఎమర్జెన్సీ యాప్‌లో.. అణు హెచ్చరికలు..

అయితే.. యూఎస్, ఫ్రెంచ్ సైబర్ దాడులకు మధ్య సంబంధం ఉందని నిరూపించడానికి ప్రస్తుతానికి ఎటువంటి ఆధారాలు లేవు. కానీ రెండు నెలల వ్యవధిలోనే ఒకే రకమైన సౌకర్యాలు.. ఒకే విధమైన సమస్యను ఎదుర్కోవడం అనుమానించదగ్గ విషయమేనని అధికారులు పేర్కొన్నారు. దీని వెనుక శత్రు దేశాల కుట్ర, ఇతర రాజకీయ కోణాలు కూడా ఉండే అవకాశముందన్నారు.

హోర్ముజ్ జలసంధిలో మైన్ పేలుడు

- రెండు ఆయిల్ ట్యాంకర్లకు మంటలు

హోర్ముజ్ :

పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ హోర్ముజ్ జలసంధిలో మరోసారి కలకలం రేగింది. సముద్రంలో ఏర్పాటు చేసిన మందుపాతర (మైన్) పేలడంతో రెండు ఆయిల్ ట్యాంకర్లకు మంటలు అంటుకున్నాయని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ నేవీ ప్రకటించింది. మరోవైపు ఖతార్‌కు చెందిన సహజవాయువు నౌకపై జరిగిన దాడిని గల్ఫ్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇరాన్ అనుమతి లేకుండా సముద్ర మార్గంలో ప్రయాణిస్తున్న నౌకలు మైన్‌ను ఢీకొన్నాయని, దీంతో వాటికి మంటలు అంటుకున్నాయని ఇరాన్ వెల్లడించింది. అయితే ప్రమాదానికి గురైన నౌకల పేర్లు, వాటి జాతీయత, సిబ్బంది పరిస్థితిపై వివరాలు వెల్లడించలేదు. ఇరాన్ చేసిన ఈ వాదనలను స్వతంత్రంగా ధ్రువీకరించాల్సి ఉంది.హోర్ముజ్‌లో నౌకాయానంపై ఇరాన్ విధించిన ఆంక్షలే ఈ వివాదానికి ప్రధాన కారణాలలో ఒకటి. ఆంక్షలను ఉల్లంఘించే నౌకలపై ఇరాన్ కఠిన చర్యలు కొనసాగిస్తోంది. అదే సమయంలో, అంతర్జాతీయ నౌకా మార్గాల్లోని మందుపాతరలను తొలగించినట్లు అమెరికా సైన్యం స్పష్టం చేసింది. నౌకలు మందుపాతరలను ఢీకొన్నాయన్న ఇరాన్ మునుపటి వాదనలను కూడా అమెరికా ఖండించింది.సౌదీ అరేబియా, ఖతార్‌ల చమురు ట్యాంకర్లపై జరిగిన దాడులను గల్ఫ్ సహకార మండలి తీవ్రంగా ఖండించింది. బహ్రెయిన్, కువైట్‌తో సహా పలు దేశాల్లోని జనావాస కేంద్రాలు, మౌలిక సదుపాయాలపై ఇరాన్ జరిపిన దాడులను కూడా ఈ మండలి విమర్శించింది.ఇదిలా ఉండగా, ఘర్షణలకు ముగింపు పలికేందుకు ఖతార్ మధ్యవర్తిత్వంతో అమెరికా, ఇరాన్ మధ్య పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయి. ఇరాన్‌పై ఆంక్షల ఎత్తివేత, స్తంభింపజేసిన ఆస్తుల విడుదల, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం వంటి అంశాలు చర్చల్లో ప్రధానంగా ఉన్నాయి. అయితే దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నప్పటికీ, సైనిక చర్యను ముగించేందుకు ఎలాంటి ఒప్పందం కుదరలేదు.

పాక్ విదేశాంగ విధానాన్ని నడిపించేది సైన్యమే..

బహిరంగంగా అంగీకరించిన రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్!



పాకిస్తాన్ :

విదేశాంగ విధాన నిర్ణయాల్లో ఆ దేశ సైన్యం కీలకపాత్ర పోషిస్తున్నది. ఈ విషయాన్ని ఆ దేశ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్స్వ యంగా వెల్లడించారు. పౌర ప్రభుత్వం, సైనిక నాయకత్వం కలిసి అధికారాన్ని పంచుకుంటున్నాయని తెలిపారు. దేశంలో అమలవుతున్నది సంప్రదాయ ప్రజాస్వామ్య పాలన కాదని, ఇది ఒక 'హైబ్రిడ్ వ్యవస్థ' అని చెప్పారు.బ్రిటిష్‌అమెరికన్ జర్నలిస్ట్ మెహ్దీ హసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లో సైన్యాధిపతి అసిమ్ మునీర్‌కు ప్రభుత్వ పెద్దల కంటే ఎక్కువ అధికారం ఉందా..? అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. సైన్యం, పౌర నాయకత్వం మధ్య నిర్ణయాలు ఏకాభిప్రాయంతో జరుగుతాయని చెప్పారు. అయితే అధికార పంపిణీ సమానంగా లేదని అంగీకరించారు. దేశంలో సైన్యం పాత్రను ప్రస్తావిస్తూ.. గతంలో సైనిక పాలకుల కారణంగా ఈ వ్యవస్థ మరింత స్పష్టంగా కనిపించిందని ఆసిఫ్ అన్నారు.అమెరికాలోనూ ప్రభుత్వ నిర్ణయాల వెనుక 'డీప్ స్టేట్' ఉందని వ్యాఖ్యానించారు. అయితే పాకిస్థాన్‌లో ప్రస్తుతం సైనిక పాలన లేదని, సైన్యం ఎన్నికైన ప్రభుత్వానికి సహకరిస్తోందని ఆయన గతంలో కూడా పలు మార్లు సమర్థించారు. 2025లో అరబ్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ ఆసిఫ్ పాకిస్థాన్ పాలనా విధానాన్ని 'హైబ్రిడ్ మోడల్' గా అభివర్ణించారు. సైనిక, పౌర నాయకత్వం కలిసి అధికారాన్ని నిర్వహిస్తున్నాయని, ఆర్థిక, పాలనా సమస్యల నుంచి దేశం బయటపడే వరకు ఈ విధానం అవసరమని పేర్కొన్నారు.



నెల్లూరు తీరం అల్లకల్లోలం

బోటులో చిక్కుకున్న మత్స్యకారులు

నెల్లూరు :

'మురసు' తుపాను ప్రభావంతో బంగాళాఖాతంలో అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో తీరప్రాంతం అల్లకల్లోలంగా మారడంతో ... సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు జువ్వలదిన్నె తీరంలో చిక్కుకుపోయారు. అలల తాకిడి ఎక్కువగా ఉండటంతో తీరానికి ఐదు కిలోమీటర్ల దూరంలో లంగరు వేసుకుని ఉండిపోయారు. బోటులో ఏడుగురు మత్స్యకారులు చిక్కుకుపోయారు. ఈ విషయంపై స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. వారిని ఒడ్డుకు చేర్చేందుకు స్థానిక మత్స్యకారుల సహకారంతో అధికారులు చర్యలు చేపట్టారు. అనంతరం వారిని సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు.బోటును సురక్షితంగా ఒడ్డుకు చేర్చడంలో అప్రమత్తంగా వ్యవహరించిన మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించారు.

మురసు తుఫాను ప్రభావం: 12 విమాన సర్వీసులు రద్దు



విజయవాడ (గన్నవరం):

'మురసు' (Murasu) తుఫాను కారణంగా ప్రతికూల వాతావరణం ఏర్పడటంతో నేడు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం మీదుగా ప్రయాణించాల్సిన పలు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు విమాన యాన సంస్థలు ప్రకటించాయి. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఇండిగో సంస్థకు చెందిన 10 సర్వీసులు, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కు చెందిన 2సర్వీసులను రద్దు చేశారు. రద్దయిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు:

IX 2413/2414: విశాఖపట్నం విజయవాడ విశాఖపట్నం

IX 2405/2406: హైదరాబాద్ విజయవాడ హైదరాబాద్

రద్దయిన ఇండిగో (6E) విమాన సర్వీసులు:

6E 7730/6E 7304: విశాఖపట్నం (VTZ) విజయవాడ (VGA) చెన్నై (MAA) (రాక: 12:10, పోక: 12:30)

6E 7215/6E 7708: బెంగళూరు (BLR) విజయవాడ (VGA) తిరుపతి (TIR) (రాక: 12:45, పోక: 13:05)

6E 6263/6E 6327: హైదరాబాద్ (HYD) విజయవాడ (VGA) హైదరాబాద్ (HYD) (రాక: 13:15, పోక: 13:45)

6E 7707/6E 7216: తిరుపతి (TIR) విజయవాడ (VGA) బెంగళూరు (BLR) (రాక: 15:45, పోక: 16:05)

6E 7305/6E 7305: చెన్నై (MAA) విజయవాడ (VGA) కోయంబత్తూరు (KJB) (రాక: 16:05, పోక: 16:25)

6E 7223/6E 7224: బెంగళూరు (BLR) విజయవాడ (VGA) బెంగళూరు (BLR) (రాక: 17:25, పోక: 17:45)

6E 2580/6E 2581: హైదరాబాద్ (HYD) విజయవాడ (VGA) హైదరాబాద్ (HYD) (రాక: 18:35, పోక: 19:10)

6E 7306/6E 7306: కోయంబత్తూరు (KJB) విజయవాడ (VGA) చెన్నై (MAA) (రాక: 19:05, పోక: 19:25)

6E 5158/6E 5127: ముంబై (BOM) విజయవాడ (VGA) ముంబై (BOM) (రాక: 19:30, పోక: 20:00)

6E 7247/6E 7246: బెంగళూరు (BLR) విజయవాడ (VGA) బెంగళూరు (BLR) (రాక: 20:35, పోక: 20:55)

తుఫాను తీవ్రత కారణంగా విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందే సంబంధిత విమానయాన సంస్థల ద్వారా విమాన వేళలను సరిచూసుకోవాలని అధికారులు సూచించారు.

మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు గెలిస్తే 'మిస్టర్ వీటో'గా మారుతా ట్రంప్ సంచలన వ్యాఖ్యలు!

వాషింగ్టన్ :

ఇరాన్ తో యుద్ధం, ప్రపంచ దేశాలతో ఘర్షణలనే పథ్యంలో అమెరికా లో అధికశాతం ప్రజలు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్) ను వ్యతిరేకిస్తున్నట్లు పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు (Democrats) మెజారిటీ సాధిస్తే.. తాను 'మిస్టర్ వీటో' గా మారాల్సి రావచ్చని పేర్కొన్నారు. వారి అధికారాలను నియంత్రించేందుకు వీటో పవర్ ను వినియోగిస్తానని చెప్పారు.

ఎన్నికల్లో డెమోక్రాట్‌లు గెలిచి కాంగ్రెస్‌పై పట్టు సాధిస్తే వారుచేసే బిల్లులను ఆమోదించకుండా అన్నింటినీ తిరస్కరిస్తానని ట్రంప్ అన్నారు.ఒకటి రెండు నెలలపాటు అలాచేస్తే చివరికి వారే తన దగ్గరికి వచ్చి ఒప్పందం చేసుకోవాలని చూస్తారని, అయితే అవన్నీ వృథా ప్రయత్నాలే అవుతాయని ట్రంప్ అన్నారు. తన పాలనలో చరిత్రలోనే



అత్యుత్తమ ఆర్థికవ్యవస్థగా అమెరికా ఎదిగిందని పేర్కొన్నారు. రిపబ్లికన్‌లకు వచ్చే ఓట్లను సర్వేలు సరిగ్గా చూపించట్లేదని అసహనం వ్యక్తంచేశారు. అవకాశం వస్తే మరోసారి అధ్యక్ష స్థానానికి పోటీ చేయడానికీ తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. అయితే రాజ్యాంగ నిబంధనలు కఠినంగా ఉండడంవల్ల అది సాధ్యం కాకపోవచ్చని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు. తన ప్రత్యర్థులపై గూఢచర్యం చేయడంలో చైనా, రష్యా కంటే మెరుగ్గా అమెరికా పనిచేస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా సైనిక స్థావరాలపై చైనా, రష్యా గూఢచర్యం చేస్తున్నాయని నిఘా అధికారులు తనకు చెప్పిన విషయాన్ని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. వారి మాదిరిగానే వాషింగ్టన్ కూడా బీజింగ్, మాస్కోలను నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు. ఆ విషయం గురించి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు.చైనా ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరించడానికి కుట్ర పన్నినందుకుగానూ అక్టోబర్ 30న లిరెన్, యువాన్స్ చెన్ అనే ఇద్దరు చైనా జాతీయులకు అమెరికా న్యాయశాఖ 30 నెలల జైలుశిక్ష విధించింది. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు పూర్తయిన వెంటనే ఇరాన్‌పై దాడులు ప్రారంభించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కోరారు. అయితే ఆ దేశంతో ఒప్పందం చేసుకోవడానికి ప్రస్తుతం శాంతి చర్చలు కొనసాగించాలని తాను భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.

వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలి

జయశంకర్ భూపాలపల్లి : నవంబర్ 02(వుదయం జిల్లా ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 78 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చే అర్జీదారుల నమ్మకాన్ని నిలబెడుతూ, బాధితుల సమస్యలను పరిశీలించి వారంలోగా తగిన చర్యలు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేయడం జరిగిందని, అర్జీలపై తీసుకున్న చర్యలు మరియు పరిష్కార స్వభావాన్ని తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినా లేదా జాప్యం చేసినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్ఓ వసంత కుమారి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాలతో దివ్యాంగ పిల్లల భవిష్యత్తుకు భరోసా

- **ప్రత్యేక శిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి.**

కలెక్టర్ డాక్టర్ సత్య శారద.
వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 2.



ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఎదిగి, ఉన్నత లక్ష్యాలను సాధించేలా భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్యతో పాటు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో సమ్మిళిత విద్యపై ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు, సంబంధిత వ్యక్తులకు నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల సామర్థ్యాలను గుర్తించి, వారికి అవసరమైన విద్యా, వైద్య సదుపాయాలు కల్పించడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. పాఠశాలల ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పీలు, నిపుణులతో సమన్వయం చేసుకుంటూ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. స్టీఫెన్ హాకింగ్, ఐజాక్ న్యూటన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి ప్రముఖులు ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రపంచస్థాయి గుర్తింపు పొందారని గుర్తుచేశారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై పతకాలు సాధించిన దివ్యాంగ క్రీడాకారిణి దీప్తి జీవాంజిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దివ్యాంగ హక్కుల చట్టం2016 ప్రకారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక జీవనం, ప్రజా సేవల్లో సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. దివ్యాంగుల పట్ల వివక్ష, అపోహలను తొలగించి సమాజంలోని అన్ని కార్యక్రమాల్లో వారికి సమాన భాగస్వామ్యం కల్పించాలని కోరారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సమ్మిళిత విద్య ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రశస్త్ యాప్ ద్వారా పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రారంభ దశలోనే గుర్తించి, 21 రకాల వైకల్యాలపై స్క్రీనింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అవసరమైన విద్యార్థులకు వైద్య, విద్యా సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.Aఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 18 మంది ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, 17 మంది ఐఈఆర్‌పీలు, ముగ్గురు ఫిజియోథెరపిస్టులు సేవలందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యం, అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగత విద్యా ప్రణాళికలు రూపొందించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు భవిత కేంద్రాల్లో శిక్షణ కొనసాగుతుందని, పాఠశాలకు రాలేని పిల్లలకు ఇంటి వద్దనే విద్యా, అభివృద్ధి శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విద్యార్థులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, వాకింగ్ ఎయిడ్స్, వినికిడి పరికరాలు వంటి సహాయక పరికరాలను అందించేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ శిబిరాలు నిర్వహిస్తూ పిల్లలకు అవసరమైన వ్యాయామాలు, శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సంతోష్ ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకోగా, దివ్య బృందం పాటలు ఆలపించింది. కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి దివ్యాంగుల సమస్యలు, పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజారెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ మహేష్ నాయక్, డీసీసీబీ సెక్రటరీ కృష్ణమూర్తి, ప్లానింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, ఏఎస్ఓ వేణు గోపాల్, జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు, మండల విద్యాధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ ప్రెస్‌క్లబ్‌కు ఎన్నికలు నిర్వహించండి!

- **అవసరమైతే అడహాక్ కమిటీ ఏర్పాటు చేయాలి**
- **బైలా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కార్యవర్గం**
- **రెండేళ్ల పదవీకాలం ముగిసినా ఎన్నికల ఊసే లేదు**
- **సభ్యుల హక్కులకు భంగం.. నిర్వహణపై అనుమానాలు**
- **హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లకు టీడీఎంయూ ఆధ్వర్యంలో వినతిపత్రాలు**

హనుమకొండ సిటీ, నవంబర్ 02 (వుదయం ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ డిజిటల్ మీడియా యూనియన్ (టీడీఎంయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పేయి, సత్య శారదలను యూనియన్ నేతలు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రెస్‌క్లబ్ బైలా ప్రకారం కార్యవర్గం పదవీకాలం రెండేళ్లు మాత్రమేనని, గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడం సభ్యుల హక్కులకు విఘాతమని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌కు 2022 డిసెంబర్‌లో ఎన్నికలు జరిగాయని, ఈ లెక్కన 2024 డిసెంబర్‌తోనే ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం ముగిసిందని కలెక్టర్లకు వివరించారు. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా కార్యవర్గం కొనసాగుతుండటంపై సభ్యుల్లో ఆందోళన నెలకొందన్నారు. క్లబ్ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలంటే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.అర్హులైన సభ్యులతో ఓటర్ల జాబితా రూపొందించాలిఎన్నికల జాప్యంపై ప్రస్తుత కార్యవర్గం నుంచి వివరణ తీసుకోవాలని, అర్హులైన సభ్యులతో ఓటర్ల జాబితా రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే బైలా నిబంధనల ప్రకారం అడహాక్ కమిటీని ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అరెల్లి కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన నాగరాజు, కోశాధికారి పల్లె రవి వంశీ మోహన్, ఉపాధ్యక్షుడు మెహన్ రావు, సహాయ కార్యదర్శి బూర నగేష్, కార్యవర్గ సభ్యులు సలెందర్ రవీందర్, ముల్క రవి, దాసరి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- **వసతి గృహాల నిర్వహణలలో క్షేత్రస్థాయి తనిఖీ నివేదికలు ఇవ్వాలి.**
- **పక్కా డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలి.**
- **జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

మహబూబాబాద్ జిల్లా వుదయం



ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని విభాగాలకు సంబంధించిన విద్యాసంస్థలు వసతి గృహాల నిర్వహణలో ప్రత్యేక అధికారులు తనిఖీ నిర్వహించి నివేదికలను వెంటనే సమర్పించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న పక్కా డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థినీ విద్యార్థులకు అందించాలని, నాణ్యమైన సరుకులు కొనుగోలు చేయాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఫుడ్ కు సంబంధించిన టైం ఫోటోలు తెప్పించుకోవాలన్నారు, సిల్క్ డెవలప్మెంట్ కోర్సులపై దృష్టి పెట్టిన సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్* ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ రేవంత్, న్యాయ సేవ సహకార సంస్థ ప్రతినిధి లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మండల ప్రజాపరిషత్ కార్యాలయాలలో కొనసాగే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం చేసుకున్న దరఖాస్తులను వేగంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు, ప్రజలకు సత్వరమైన సేవలు అందించే కోసం డివిజనల్, మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, జిల్లాలోని అన్ని విభాగాల విద్యాసంస్థలు వసతి గృహాలలో త్రాగునీరు సరఫరా, విద్యుత్, హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి అట్టి నివేదికలను వెంటనే సమర్పించాలని సూచించారు, విద్యా సంస్థలలో చిన్న చిన్న మైనర్ రిపేర్ లు ఒక్క లక్ష లోపు ఉంటే వెంటనే పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, అనుమతి తక్షణమే నెల్లికుదురు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన బి. రంగమ్మ తన పాత ఇల్లు కూలిపోవడంతో నిలువ నీడ లేక ఇబ్బంది పడుతున్నానని, సర్వే రికార్డులలో తప్పుగా ఆర్‌సీసీ భవనంగా నమోదైన అంశాన్ని సరిచేసి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అర్జీ అందజేశారు.*

మహబూబాబాద్ పట్టణంలోని 28వ వార్డులో గల దాదాపు 200 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన హనుమంతుని గడ్డ శ్రీ భక్త హనుమాన్ దేవాలయం' రక్షణ, నిర్వహణ మరియు అభివృద్ధి నిమిత్తం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకోవాలని చుక్కల నరేష్ వినతి పత్రం సమర్పించారు.*ఈ రోజు ప్రజావాణిలో జిల్లా మొత్తంలో (181) అర్జీలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. జిల్లా స్థాయి: (115) డివిజన్ స్థాయి: (07), మండల స్థాయి: (59) దరఖాస్తులు వచ్చాయి, మండలలో అధికారులతో గూగుల్ మీట్ ద్వారా ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ పరిష్కారం చేసారు.ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు సత్వర న్యాయం చేయాలని స్పష్టం చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు, రాజేష్, దామోదర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తుపాను ఎఫెక్ట్.. సూర్యాపేట జిల్లాకు హై అలర్ట్ - కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట , వుదయం



బంగాళాఖాతంలో ఏర్పడుతున్న తుపాను ప్రభావం సూర్యాపేట జిల్లాపై ఉండే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందితో కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం నిర్వహించి, తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో జిల్లాలో గాలుల వేగం క్రమంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం గంటకు 40 నుంచి 50 కి.మీ, అర్ధరాత్రి 55 నుంచి 65 కి.మీ, మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 70 నుంచి 80 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని సమావేశంలో వివరించారు. తుపాను తీరం దాటే ప్రభావం జిల్లాపై పడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా దక్షిణ, నైరుతి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.తుపాను ప్రభావం నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయొద్దని కలెక్టర్ సూచించారు. సాయంత్రం 4 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు ద్విచక్ర వాహనాలు, కార్లు, భారీ వాహనాల రాకపోకలను వీలైనంత వరకు నిలిపివేయాలన్నారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు, ప్రమాదకర నిర్మాణాల దగ్గర ఉండొద్దని హెచ్చరించారు. ఇళ్లలోని కిటికీలు, తలుపులు, రూఫ్ షీట్లు, బయట ఉన్న వదులుగా ఉండే వస్తువులను భద్రపరుచుకోవాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు గ్రామాలు, బలహీనమైన భవనాలను గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్, వైద్య, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, కట్టలు, కాల్వల నీటిమట్టాలను ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. రోడ్లపై చెట్లు కూలినా, వరదలతో రాకపోకలకు అంతరాయం కలిగినా వెంటనే స్పందించేందుకు జేసీబీలు, ఇసుక బస్తాలు, ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచాలన్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి కీలక శాఖ నుంచి ఒక అధికారిని కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని సూచించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతి గంటకు పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఫోన్ నెట్‌వర్క్, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడితే పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు. తుపాను వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజ్, వెంకటరమణ, డీఈఓ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ డీడీ శ్రీనివాసరావు, డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీవో పురుషోత్తం రెడ్డి, డీఐఈఓ సులోచన రాణి, ఆడిట్ ఆఫీసర్ శ్యామ్, డీటీడీవో, ఇరిగేషన్, ఫైర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు హెల్ప్‌డెస్క్ వినియోగించుకోవాలి



జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి.
ములుగు, నవంబర్ 02 (వుదయం ప్రతినిధి) :

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం కోసం హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సూచించారు. సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను జిల్లా కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు విధానం, ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు నమోదు ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు అవసరమైన వివరాలను తెలుసుకొని, నిర్ణీత నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బోరుబావులు ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి




30వ వార్డు పహాడీ నగర్ లో 3 బోర్లను ప్రారంభించిన గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్

యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి.

భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని 30వ వార్డు పహాడీ నగర్ లో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా వేయించిన 3 బోరుబావులను ఈరోజు గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించారు. గౌరవ శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో ఈ బోర్లను వేయించడం జరిగింది. ELNINO ప్రభావంతో రానున్న వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఈ బోర్లను ఏర్పాటు చేయడం జరిగిందని చైర్ పర్సన్ గారు తెలిపారు. ఈ బోర్ల వల్ల పహాడీ నగర్ లోని స్థానిక ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని, ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని ఈ సందర్భంగా చైర్ పర్సన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, శ్రీయుత కమీషనర్ శ్రీ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి గారు, 30వ వార్డు కౌన్సిలర్ శ్రీ మహమ్మద్ లాయక్ అహ్మద్ గారు, మున్సిపల్ ఇంజనీర్, MAE లు, తదితరులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి వరకు 2057 ఎమ్మెల్సీ ఎన్నికల ఫామ్స్ కార్యాలయంలో అందజేశారు.

ఖానాపురం, నవంబర్ 2 (వుదయం ప్రతినిధి):




వరంగల్ నల్లగొండ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు మండల వ్యాప్తంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 2057 ఫామ్స్ కార్యాలయానికి అందాయని తాహసిల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటుకు సంబంధించిన వివరాలు నేటి వరకు 2057 ఫామ్స్ వచ్చాయని వీటిలో 701 ఫామ్స్ పరిశీలించామని ఇంకా 1356 ఫామ్స్ పరిశీలించాలని తెలుపుతూ, ఈనెల 6లోపు మండల వ్యాప్తంగా మిగిలిపోయిన పట్టభద్రులందరూ ఆన్లైన్లో ఓటు నమోదు చేసుకోవాలని పట్టభద్రులకు తెలుపుతూ ఈనెల 20 వరకు వెరిఫికేషన్ పూర్తి అవుతుందని తాహసిల్దార్ తెలిపారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- **ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, వుదయం బ్యూరో నవంబర్- 02



ప్రజా వినతుల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన కె.రవీంద్ర బాబు సర్వే నెంబర్ 230 లో ఉన్న భూమి సర్వే చేసి రికార్డు మార్పు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఏదులాపురం పట్టణానికి చెందిన పలువురు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వ ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ ఎన్నికైన ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నారని వీటిని సవరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు

కూసుమంచి మండలం తురకగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ బుర్ర కృష్ణ తమ గ్రామంలో కొమ్ము ఇందిరమ్మకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం జరిగిందని దురదృష్టవశాత్తు కుటుంబ సభ్యులందరూ మరణించినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ ఇంటికి చట్టబద్ధమైన హక్కు దారులు ఎవరైనా ఉన్నారు విషయాన్ని పరిశీలించాలని, చట్టపరమైన హక్కు దారులు ఎవరూ లేకపోతే మరో లబ్ధిదారుల్ని ఎంపిక చేసే పంపిణీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం వందనం గ్రామం చెందిన ప్రజలు మత్స్య శాఖ సభ్యులు వందనం గ్రామ చెరువుకు సాగర్ ఎడమ కాలు ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించి చెరువులు నింపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ ఇరిగేషన్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్ఓ సిహెచ్. రామ్మూర్తి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడును అద్భుతంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం

- **డిండి ప్రాజెక్టే మునుగోడుకు శాశ్వత పరిష్కారం**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
మునుగోడు, నవంబర్ 2 (వుదయం):



ప్రపంచంలోనే అత్యధికంగా ఫ్లోరైడ్ బారిన పడ్డ మునుగోడు నియోజకవర్గానికి శాశ్వత తాగు, సాగునీటి పరిష్కారం డిండి ఎత్తిపోతల పథకమేనని స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. 'వికసిత్ భారత్ జి రామ్ జి' లో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (నల్గొండ) ఆధ్వర్యంలో మునుగోడులోని క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎల్ నినో ప్రభావ నివారణ చర్యలపై నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వం డిండి ప్రాజెక్టు పేరుతో కాంట్రాక్టర్ల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందే తప్ప, ఎక్కడి నుండి నీరు తీసుకురావాలో తేల్చకుండా పనులను పక్కన పడేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని తరలించేందుకు నిర్ణయం తీసుకున్నామని, కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ నాగర్ కర్నూలు, వనపర్తి ఎమ్మెల్యేలతో మాట్లాడి పనులు వేగవంతం చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు నియోజకవర్గంలో 300 చెరువులను ఏ, బి, సి కేటగిరీలుగా విభజించి అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి పంపామని, నిధులు త్వరగా విడుదల కావాల్సి ఉందని తెలిపారు. "లక్షల కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కూలిపోతున్నాయి కానీ, మునుగోడు చిన్న నీటి వనరులను కాపాడుకోవడానికి తగినన్ని నిధులు కేటాయించలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "నేను మంత్రిని కాకపోవచ్చు, ముఖ్యమంత్రిని కాకపోవచ్చు... కానీ క్యారెక్టర్, క్రెడిబిలిటీ, కెపాసిటీలో వాళ్లకంటే ఏమాత్రం తక్కువ కాదు. మునుగోడును అద్భుతంగా మార్చడమే నా లక్ష్యం" అని వ్యాఖ్యానించారు.రైతులను కంటికి రెప్పలా కాపాడుకోవాలిఎల్ నినో ప్రభావంతో పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులతో పాటు కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సేంద్రీయ పద్ధతుల్లో వాణిజ్య పంటలు సాగు చేసి అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తేనే రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడానికి చెరువుల అభివృద్ధిపై, నియోజకవర్గ రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, యాదాద్రినల్గొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, పలు శాఖల ఉన్నతాధికారులు, చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి , ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు!



గడువులోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి: కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 02 (వుదయం ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. తాను వితంతువునని, సంతానం కూడా లేదని, తన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తిరిగి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. ఈ అర్జీని కూడా జిల్లా పౌరసరఫరాల అధికారికి పంపించారు.

లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చాతకొండ ఎస్సీ కాలనీకి చెందిన మేక రజని తన భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన తాము రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, పనులు సరిగా లభించక అద్దె చెల్లించడం, కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మారిందని వివరించారు. తమకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరగా, ఈ దరఖాస్తును సంబంధిత తహసీల్దార్‌కు కలెక్టర్ పంపించారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సఫాయి బస్తీకి చెందిన మహమ్మద్ జరీనా బేగం తాను పోలియో బాధితురాలినని తెలిపారు. 2023లో ప్రభుత్వం అమలు చేసిన రెండు పడక గదుల ఇళ్ల పథకంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన లాటరీ ద్వారా తనకు ప్లాట్ నంబర్ 602 కేటాయించినట్లు వివరించారు. అద్దె భారం కారణంగా మరో ప్రాంతానికి మారిన సమయంలో అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు సరైన సమాచారం అందకపోవడంతో తనకు కేటాయించిన ఇంటిని రద్దు చేశారని పేర్కొన్నారు. గతంలో కేటాయించిన రెండు పడక గదుల ఇంటిని తిరిగి మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌కు కలెక్టర్ పంపించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

కామారెడ్డి లో ప్రజావాణికి 71 ఫిర్యాదులు



కామారెడ్డి, నవంబర్ 2 (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 71 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల వారీగా అధికారులకుఅందజేస్తూ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకూడదని సూచించారు. ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డిఆర్‌ఓ పాండు, జడ్పీ సీఈవో చందర్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరపాలి- ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 2 :

బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 34 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విన్న ఎస్పీ, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పోలీసుల ద్వారా పరిష్కరించదగిన సమస్యలపై ప్రజలు నిర్భయంగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని లేదా నేరుగా తనను సంప్రదించాలని కోరారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, మాదకద్రవ్యాల సమాచారాన్ని 8712659973 వాట్సాప్ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రజలు, యువత పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీసీ కొండ రాజు, సిబ్బంది వాణిశ్రీ, వామన్, సునీల్, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు.. జిల్లా ఎస్పీ నితికా పంత్



ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి జిల్లా అంతటా నవంబర్ 2వ తేదీ నుంచి నవంబర్ 30వ తేది వరకు "30 పోలీస్ యాక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. రానున్న పండుగల నేపధ్యంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కొలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది,చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివిచట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు.30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రీల్స్‌తో రాజన్న సిరిసిల్ల పర్యాటక ఖ్యాతికి ప్రచారం

పర్యాటక, చారిత్రక ప్రాంతాలను ప్రపంచానికి చాటండి

యువతకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు

విజేతలకు నగదు బహుమతుల ప్రదానం



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 02 (వుదయం ప్రతినిధి) :

సోషల్ మీడియా వేదికగా జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ యువతకు పిలుపునిచ్చారు. సృజనాత్మక రీల్స్, ఆకట్టుకునే వీడియోలతో రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యాటక వైభవాన్ని మరింత విస్తృతంగా చాటాలని సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వెంకటాపూర్ ఫారెస్ట్ అర్బన్ పార్క్, వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ గుడి చెరువులోని వీటీడీఏ పార్క్, నాంపల్లి గుట్ట ప్రాంతాలపై రూపొందించిన రీల్స్, వీడియోల పోటీల్లో విజేతలకు సోమవారం ఐడీఓసీలో కలెక్టర్ నగదు బహుమతులు అందజేశారు. పోటీల్లో అత్యధిక వ్యూస్ సాధించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రకటించారు. సిరిసిల్ల బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.ప్రణవి బృందం మొదటి బహుమతిగా రూ.15 వేలు, సిరిసిల్లకు చెందిన మిట్టపెల్లి రాకేష్ రెండో బహుమతిగా రూ.10 వేలు, బోయినపల్లి మండలం దుంద్రపల్లికి చెందిన కడకుంట్ల రాకేష్ మూడో బహుమతిగా రూ.5 వేలు అందుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రకృతి అందాలు, చారిత్రక ప్రాధాన్యం కలిగిన అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వాటి విశేషాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మొబైల్ ఫోన్ల రికవరీలో రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం

ఈ ఏడాది ఇప్పటివరకు ₹2.23 కోట్ల విలువైన 1397 ఫోన్లు స్వాధీనం

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 5678 మొబైల్ ఫోన్లు గుర్తింపు

₹9.08 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగింత

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, నవంబర్ 2 (వుదయం ప్రతినిధి):

సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ బాధితుల బాధ్యతను తమ బాధ్యతగా స్వీకరించిన కామారెడ్డి జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ల రికవరీలో అరుదైన ఘనత సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ కమిషనరేట్లను మినహాయిస్తే, జిల్లాల ప్రాతిపదికన మొబైల్ ఫోన్ల రికవరీలో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర హర్షం వ్యక్తం చేశారు.మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు, ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 150కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు.జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 45 రోజుల్లోనే ₹42.24 లక్షల విలువైన 264 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ₹2.23 కోట్ల విలువైన 1397 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ₹3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తు చేశారు.సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 5678 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి సుమారు ₹9.08 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు.మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం సీఈఐఆర్పోర్టల్‌లో ఫోన్ IMEI నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు 87126 86114ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్



నిజామాబాద్, నవంబర్ 02:

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి తో పాటు, సీ.ఎం ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు వారి వినతులపై చేపట్టిన చర్యల గురించి సహేతుక వివరణలతో లిఖిత పూర్వకంగా సమాచారం తెలియజేయాలని, వివరాలను వెంటదివెంట ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్



మంచిర్యాల /నవంబర్ 2 (వుదయం ప్రతినిధి)

ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన లింగంపల్లి లక్ష్మి తాను, తన భర్త వృద్ధులమని, తను దివ్యాంగురాలు అని, తన భర్త కూలీగా పనిచేసి పోషిస్తున్నాడని, రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన శివలి జగదీష్ తాను సమాచార హక్కు చట్టం క్రింద అడిగిన సమాచారాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన లక్కెట్టి రాజమల్లు తనకు జి.ఓ. నం.59 క్రింద తన ఇంటి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీ నగర్ కు చెందిన జనగామ రాజబాబు తాను జి.ఓ. నం.59 క్రింద దరఖాస్తు చేసుకొని రుసుము కూడా చెల్లించడం జరిగిందని, పట్టా ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్ ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్, ఇతర నిధులు సత్వరమే మంజూరు చేసి గ్రామంలోని కాలనీలలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, గ్రామంలో శిథిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ వేరువేరు దరఖాస్తులు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జగ్గం బొందయ్య తనకు గ్రామ శివారులో గల భూమిలో కొందరు దౌర్జన్యంగా అక్రమంగా ఇల్లు నిర్మించుకుంటూ విక్రయాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ప్రతినిధులు 3వ సమావేశాన్ని నిర్వహించి అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 56 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం బీర్సాముండా 151 జయంతిని పురస్కరించుకుని గ్రామస్థాయిలో చేపట్టిన జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ వరకు జన జాతీయ గౌరవ దివస్ లో భాగంగా గిరిజనుల చరిత్ర, వారసత్వం, స్వాతంత్ర పోరాటంలో పాత్ర, మౌలిక వసతులు కల్పన, చిత్రలేఖనం పోటీల నిర్వహణ, గిరిజన సంస్కృతి, స్వాతంత్ర సమరయోధులపై వ్యాసరచన, కథా రచన, కవితలు, క్విజ్ పోటీలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై శిక్షణ శిబిరాలు, విద్య, పోషకాహారం, సంక్షేమ పథకాల అమలు, మొక్కలు నాటడం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గిరిజన రంగాలలో ప్రతిభ చూపి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను గడువులోగా పరిష్కరించాలి- కలెక్టర్




ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 2:

ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఉపాధి హామీ, భూభారతి తదితర అంశాలపై కలెక్టరేట్ స్థాయిలో 64, మండల స్థాయిలో 52 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని, శాఖల మధ్య సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. తీసుకున్న చర్యలు, పరిష్కార వివరాలను నిర్ణీత గడువులోగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని, సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. బోరజ్ మండలం మాండగడ గ్రామంలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వంతెన నిర్మాణం, పాఠశాలకు అదనపు షెడ్డు నిర్మాణ పనులు కలెక్టర్ చొరవతో పూర్తయ్యాయి. దీంతో గ్రామస్థుల రాకపోకల ఇబ్బందులు తొలగడంతోపాటు విద్యార్థులకు మౌలిక వసతులు మెరుగయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాధ రవీందర్, ఉపసర్పంచ్ మామిడి వెంకటరెడ్డి, గ్రామ పెద్ద నర్రా విఠల్ తదితరులు కలెక్టర్‌ను కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

మురాసు నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలి :ఎమ్మెల్యే కవ్వంపల్లి



కరీంనగర్ నవంబర్ 02 (వుదయం ప్రతినిధి):

బంగాళాఖాతంలో ఏర్పడిన మురాసు తుఫాను నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రస్తుతం వరి కోతలు, ధాన్యం నూర్పిళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కోసిన వరి పంటను పొలాల్లోనే వదిలేయకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని, కల్లాల్లో, రహదారుల పక్కన ఆరబెట్టిన ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.ధాన్యం నిల్వ కేంద్రాలు, కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ వాతావరణ పరిస్థితులపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్ పాలకవర్గాలు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైతం రైతులకు అండగా నిలిచి, ధాన్యం తడవకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టడంలో తమ వంతు సహకారం అందించాలని కవ్వంపల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్



నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 2 నవంబర్ 2026

ఉద్యోగులంతా విధి నిర్వహణతో పాటుగా తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో, ఉద్యోగుల కోసం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్లోని అధికారులు, ఉద్యోగులంతా వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. మనకు తెలియకుండానే మనలోపల ఎన్నో అనారోగ్య సమస్యలు ఉండే అవకాశం ఉందని, ముందుగానే పరీక్షలు చేసుకొని అనారోగ్య సమస్యలు తెలుసుకోవడం ద్వారా ఎంతో మేలు ఉంటుందన్నారు. తగిన మందులు, జాగ్రత్తలు, జీవనశైలిలో మార్పుల ద్వారా మంచి ఆరోగ్యకర జీవితాన్ని పొందవచ్చునని చెప్పారు. ఎవరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని వివరించారు. ప్రతి రోజు శారీరక వ్యాయామాలు, యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ ఉద్యోగులంతా రక్త పరీక్షలు పూర్తి చేసుకునే వరకు వైద్య శిబిరం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సీతమ్మలోద్ది చారిత్రక వారసత్వ సంపదను భావితరాలకు అందించాలి: కలెక్టర్

560 మందికి పైగా ట్రెక్కర్లు, చిన్నారుల భాగస్వామ్యంతో హెరిటేజ్ ట్రెక్కింగ్ విజయవంతం

10,000 సంవత్సరాల నాటి ప్రాచీన గ్రైండింగ్ పరికరం కలెక్టరేట్ పురావస్తు మ్యూజియంలో భద్రపరిచిన కలెక్టర్

సీతమ్మలోద్ది చారిత్రక విశేషాలతో హెరిటేజ్ టేబుల్ బుక్ రూపకల్పన

చారిత్రక వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి హెరిటేజ్ ట్రెక్కింగ్ దోహదం



పెద్దపల్లి, నవంబర్ 02 (వుదయం ప్రతినిధి)

సీతమ్మలోద్ది చారిత్రక ప్రాంత విశిష్టతను భావితరాలకు అందించడంతో పాటు, చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. సీతమ్మలోద్ది చారిత్రక ప్రాంతంలో నిర్వహించిన హెరిటేజ్ ట్రెక్కింగ్ కార్యక్రమంలో 560 మందికి పైగా ట్రెక్కర్లు, చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై వ్యక్తం చేశారు.సీతమ్మలోద్ది గుహలో లభించిన సుమారు 10,000 సంవత్సరాల నాటి ప్రాచీన గ్రైండింగ్ పరికరం (Saddle Quern)ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా పెద్దపల్లి కలెక్టరేట్‌లోని పురావస్తు మ్యూజియంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి ప్రాచీన గ్రైండింగ్ పరికరం ప్రత్యేకత, వినియోగం గురించి కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా ప్రాచీన గ్రైండింగ్ పరికరం విశిష్టతను వివరిస్తూ, శాడిల్ క్వెర్న్ అనేది ప్రాచీన మానవులు ధాన్యాలు, మొక్కల భాగాలు, వేర్లు, ఖనిజ వర్ణద్రవ్యాలను నూరి పొడి చేసుకోవడానికి ఉపయోగించిన పరికరమని తెలిపారు. ఒక పెద్ద రాయిపై చిన్న రాయిని ముందుకు వెనుకకు రుద్దుతూ పదార్థాలను మెత్తటి పొడిగా చేసుకునేవారని వివరించారు. సీతమ్మలోద్ది గుహలో ఇలాంటి గ్రైండింగ్ రాళ్లు లభించడం ఆ ప్రాంతంలో ప్రాచీన మానవుల జీవన విధానం, ఆహారపు అలవాట్లు, కళా సంప్రదాయాలు, అప్పటి సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన విలువైన ఆధారాలను అందిస్తోందని పేర్కొన్నారు. సీతమ్మలోద్ది చారిత్రక విశేషాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో రూపొందించిన హెరిటేజ్ టేబుల్ బుక్ ప్రచురణకు కృషి చేసిన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. చారిత్రక ప్రదేశాల విశిష్టత, పురాతన మానవుల జీవన విధానానికి సంబంధించిన ఆధారాలను పుస్తక రూపంలో భద్రపరచడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అంతర్జాతీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి, హెరిటేజ్ టేబుల్ బుక్ రూపకల్పనలో కృషి చేసిన అనిల్‌ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. చారిత్రక వార సత్వ సంపదను పరిరక్షించడంతో పాటు పర్యాటక అభివృద్ధికి ప్రోత్సాహం అందించడం, భావితరాల్లో చరిత్ర పట్ల అవగాహన పెంపొందించడం వంటి లక్ష్యాల సాధనలో హెరిటేజ్ ట్రెక్కింగ్ కార్యక్రమం ఒక మంచి ముందడుగుగా నిలిచిందని పేర్కొన్నారు.

మాజీ ఉద్యోగుల కోసం జీవన్ ప్రమాణ్ ప్రత్యేక క్యాంపు ప్రారంభం...



మంచిర్యాల / మందమర్రి / రామకృష్ణాపూర్/ నవంబర్ 02 (వుదయం ప్రతినిధి)

సింగరేణి మాజీ ఉద్యోగుల (పెన్షనర్ల) డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల (DLC) రెన్యూవల్, అవగాహన కోసం సింగరేణి యాజమాన్యం, సీఎంపీఎఫ్ కార్యాలయం సంయుక్తంగా మందమర్రి సీఈఆర్ క్లబ్‌లో సోమవారం ప్రత్యేక క్యాంపును ప్రారంభించాయి. జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, సీఎంపీఎఫ్ కమిషనర్ గోవర్ధన్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ పెన్షనర్లు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీఎంపీఎఫ్ కార్యాలయం నుంచి ఓటీపీ సందేశాలు లేదా వాయిస్ కాల్స్ రావని స్పష్టం చేశారు. క్యాంపు తొలిరోజు 185 మంది పెన్షనర్ల డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను రెన్యూవల్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీఓ (ఏటీబీ సెల్) సత్యనారాయణ, ఏటీబీ సెల్, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలి

- **ప్రజావాణికి 35 ఆర్జీలు**
- **ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల, నవంబర్ 02
వుదయం బ్యూరో

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించ కూడదని స్పష్టం చేశారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 35 ఆర్జీలు అందినట్లు తెలిపారు. జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి గతంలో అందిన 70 ఫిర్యాదులు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులను పరిష్కరించకుండా పెండింగ్‌లో ఉంచడం సరి కాదని, ప్రజలకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ప్రజల నుంచి అందే ఆర్జీల పరిష్కారంపై రాష్ట్రస్థాయిలో కూడా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కాబట్టి ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి : కలెక్టర్



నాగర్ కర్నూల్, నవంబర్ 2 (వుదయం ప్రతినిధి) :

ప్రజావాణిలో అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.సోమవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు మొత్తం 57 దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చెన్నయ్య, డీఆర్వో పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ప్రతి దరఖాస్తును సమస్య స్వభావాన్ని బట్టి నిబంధనల మేరకు పరిష్కరించాలని, జాప్యం లేకుండా చూడాలని, ప్రజలకు సకాలంలో పరిష్కారం అందించేలా బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



- **అధికారులకు అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశం**

మెదక్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి అంబాదాస్ రాజేశ్వర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

ప్రజావాణికి 62 ఫిర్యాదులు

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు అందాయి. వీటిలో భూభారతి కింద 25, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 12, పెన్షన్లకు సంబంధించి 1, ఇతర సమస్యలపై 24 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్.

మహబూబ్ నగర్

ప్రజావాణికి 99 పిర్యాదుల స్వీకరణ.

ప్రజావాణిలో అర్జిదారుల నుండి అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని, అలాగే పెండింగ్ దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, వచ్చే ప్రజావాణి నాటికి అన్ని పెండింగ్ దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను అదనపు కలెక్టర్ సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , మైనింగ్, అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 99 వినతులను అధికారులు స్వీకరించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ప్రజావాణికి అధికారులు సమయపాలన పాటించాలని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో ప్రజావాణికి గైర్హాజరు కావద్దని అన్నారు. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష.

జిల్లా కలెక్టర్‌కు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు జిల్లా స్థాయి అధికారుల వద్ద మొత్తం 253 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నవి 121 ఉన్నాయని తెలిపారు. ఆర్.డి.ఓ, తహసీల్దార్ల వద్ద 300 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 174 దరఖాస్తులు 30 రోజులకు పైగా పరిష్కారం కాకుండా ఉన్నాయని వెల్లడించారు. ఎంపీడీఓల వద్ద 18 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో తొమ్మిది 30 రోజులు దాటినవిగా ఉన్నాయని పేర్కొన్నారు.ఇతర మండల స్థాయి శాఖల అధికారుల వద్ద 127 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 95 దరఖాస్తులు 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల పరిధిలో 92 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 60 దరఖాస్తులు 30 రోజులకు పైగా పరిష్కారం కాలేదని చెప్పారు.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఇప్పటికే పలుమార్లు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆశించిన పురోగతి కనిపించడం లేదని అన్నారు. అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తమ పరిధిలో లేని సమస్యలపై సంబంధిత శాఖలకు స్పష్టమైన ఎండార్స్‌మెంట్ జారీ చేయాలని సూచించారు. వచ్చే ప్రజావాణి నాటికి పెండింగ్ దరఖాస్తుల సంఖ్య '0' కు తీసుకురావాలని ఆదేశించారు.
వివిధ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు, కౌంటర్ అఫిడవిట్లు, ప్రభుత్వ ఉత్తర్వులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌కు సంబంధించిన కేసుల్లో ఆయా శాఖల అధికారులు సమయానికి అవసరమైన సమాచారాన్ని అందించి, కౌంటర్లు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాఖలవారీగా, మండలాలవారీగా కోర్టు కేసుల వివరాలను సేకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారికి సూచించారు.

మండల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ

మండల స్థాయి ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాలను సందర్శించి, ఎం.పి.డి.ఓ లు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు, శాఖలవారీ లక్ష్యాల అమలుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను విభజించుకుని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.వీబీజీ రామ్ జీ, ఎల్‌నినో ప్రభావం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన 55 అంశాలపై ఎం.పి.డి.ఓలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ప్రతి అంశంలో సాధించిన పురోగతిని పరిశీలిస్తానని, లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఎం.పి.డి.ఓలతో పాటు ఏ.పి.ఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తానని తెలిపారు.
ఇకపై ఎ. పి.డీ.ఓ లతో ప్రతిరోజూ టెలీ కాన్ఫరెన్స్ లేదా వెబ్ సమావేశాలు నిర్వహించి, లక్ష్యాల సాధనపై సమీక్షిస్తానని వెల్లడించారు. ఇతర జిల్లాల్లో పురోగతి సాధిస్తున్నప్పటికీ మహబూబ్‌నగర్ జిల్లాలో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం క్షేత్రస్థాయి పర్యటనల ఫొటోలు పంపించడం కాకుండా, వాస్తవంగా పనులు పూర్తిచేసి పురోగతి చూపించాలని స్పష్టం చేశారు.
ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలు *ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తాగునీరు, పశువులకు నీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్లు, నీటి కుంటలు, యుద్ధ ప్రాతిపదికన నిర్మించి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పశువులకు పచ్చిమేత పెంపకానికి ప్రోత్సాహకం అందించే పథకంపై పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో నిర్మించిన పశువుల తొట్టెల మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త తొట్టెల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఇప్పటికే మంజూరైన పనులను కూడా వేగవంతం చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎం.పి.డి.ఓలను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు పంపించడంతో సరిపెట్టకుండా, మంజూరైన ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్లలో ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రతి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న నేపథ్యంలో అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి, నిర్మాణాలు ప్రారంభించేలా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వార్డు సభ్యులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గుడిసెలు లేకుండా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు.

భారీ వర్షా ల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

మురసు తుఫాన్ కారణంగా రానున్న మూడు రోజుల్లో మహబూబ్నగర్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మధుసూదన్ నాయక్ సూచించారు. మండలాలలో తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓలు తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ అధికారులకు ముందస్తు సూచనలు జారీ చేయాలన్నారు. గతంలో వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇబ్బందులు ఎదురైన లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

మండల ప్రత్యేక అధికారులు సోమవారం ఉదయమే తమకు కేటాయించిన మండలాలకు వెళ్లి, అక్కడి అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో ప్రాణనష్టం, పశువుల నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కాజ్ వేల పై వర్షపు నీరు పొంగి ప్రవహించే అవకాశం ఉందని,అట్టి ప్రాంతాల్లో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు
ముఖ్యంగా మురుసు తుఫాను కారణంగా జిల్లాలోని రైతుల పంట పొలాలు నష్టపోయే అవకాశం ఉన్నందున, నవంబర్ 3, 4 తేదీలలో రైతులు ఎటువంటి పంట కోతలు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించాలని అన...



వికారాబాద్ బస్టాండ్‌లో దుర్భర పరిస్థితులు!

- **15 రోజులుగా మూతపడిన మరుగుదొడ్లు.. ప్రయాణికులకు తప్పని అవస్థలు!**
- **నీరు లేదు.. విద్యుత్ సౌకర్యం లేదు.. పారిశుద్ధ్యం పట్టించుకునే నాథుడే లేడు!**
- **మహిళలు, వృద్ధులు, చిన్నారుల ఇబ్బందులు.. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు!**

వికారాబాద్ నవంబర్ 2 (వుదయం బ్యూరో)





జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాల్సిన కేంద్రం. కానీ అక్కడే కనీస అవసరాలు కరువైతే పరిస్థితి ఎలా ఉంటుంది? ప్రతిరోజూ వేలాది మంది రాకపోకలు సాగించే బస్టాండ్‌లో మరుగుదొడ్లు పనిచేయకపోవడం, నీటి సరఫరా సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, పారిశుద్ధ్య లోపాలు ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గత 15 రోజులుగా వాష్‌రూమ్‌లు పనిచేయడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రజా రవాణా కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అధికారుల పనితీరుపై విమర్శలకు తావిస్తోంది.నీటి సమస్య.. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం!మరుగుదొడ్లు పనిచేయకపోవడానికి నీటి సరఫరా, విద్యుత్ సమస్యలు కూడా కారణమవుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. బస్టాండ్ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో అసౌకర్యం నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు నిరంతరం ఉపయోగించే ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉన్నా పరిస్థితి అందుకు భిన్నంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ ఏమైంది?బస్టాండ్ నిర్వహణకు సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నప్పటికీ సమస్యలు ఇన్ని రోజులుగా కొనసాగడం ప్రశ్నార్థకంగా మారింది. మరుగుదొడ్లు పనిచేయకపోతే తక్షణ మరమ్మతులు చేపట్టాల్సిన బాధ్యత ఎవరిపై ఉంది? నీటి సరఫరా నిలిచిపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయడం లేదు? విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.ఆదాయం ముఖ్యం.. ప్రయాణికుల సౌకర్యాలు కూడా ముఖ్యం!ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. బస్టాండ్ అనేది కేవలం బస్సులు నిలిపే ప్రదేశం కాదు. ప్రజలు గంటల తరబడి వేచి ఉండే కేంద్రం. అందువల్ల తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యుత్, కూర్చునేందుకు సౌకర్యాలు, నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ తప్పనిసరి. ఇప్పటికైనా స్పందిస్తారా?
వికారాబాద్ ఆర్టీసీ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు. నీటి సరఫరా, విద్యుత్ సమస్యలను పరిష్కరించడంతో పాటు బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కూడా ఈ సమస్యపై దృష్టి సారించి బాధ్యుల నుంచి వివరణ తీసుకోవాల్సిన అవసరం ఉంది.ప్రజలకు సేవ చేయాల్సిన బస్టాండ్‌లోనే కనీస సౌకర్యాలు లేకపోతే ప్రయాణికుల ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలి? 15 రోజుల సమస్యకు ఇంకా ఎన్ని రోజులు పరిష్కారం కోసం ఎదురుచూడాలి?
ప్రయాణికుల ప్రశ్న ఒక్కటే.. బస్టాండ్ మాది.. బాధ్యత ఎవరిది?

జిల్లాలో బియ్యం, నిత్యావసర సరుకుల అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలపై కఠిన చర్యలు : అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి నవంబర్ 2 (వుదయం ప్రతినిధి)



జిల్లాలో బియ్యం, ఇతర నిత్యవసరాలను అక్రమ నిల్వలు చేసినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ హెచ్చరించారు. కృత్రిమ కొరత సృష్టించి ప్రజల్లో ఆందోళన కలిగించే విధంగా వ్యవహరించినా, ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురిచేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, బియ్యం వ్యాపారులు, హోల్‌సేల్ వ్యాపారులు, కిరాణా వర్తకులతో బియ్యం నిల్వలు, సరఫరా, ధరల నియంత్రణ, మార్కెట్ పరిస్థితులపై సమీక్షించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయనే అంచనాలతో కొందరు వ్యాపారులు ముందస్తుగా బియ్యం నిల్వలు చేసి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి చర్యలకు ఎవరూ పాల్పడవద్దని, మార్కెట్‌లో అనవసరంగా ధరలు పెంచకుండా ప్రభుత్వం నిర్దేశించిన ధరల పరిధిలోనే బియ్యం విక్రయించాలని ఆదేశించారు. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ.66కు మించకుండా, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ.74కు మించకుండా, జేఎస్ఆర్, హెచ్ఎంటీ రకం బియ్యం కిలో రూ. 79కు మించకుండా విక్రయించాలని స్పష్టం చేశారు.బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలు, సరఫరా, ధరల విషయంలో వ్యాపారులు పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయించడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమన్నారు.నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై నిత్యావసర వస్తువుల చట్టం (Essential Commodities Act) ప్రకారం, అలాగే వర్తించే ఇతర చట్టాలు, నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు బియ్యం సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా వ్యాపారులు అధికారులకు సహకరించాలని, మార్కెట్‌లో అనవసర ధరల పెరుగుదలకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ కోరారు. సమావేశంలో డిఆర్ఓ రాంరెడ్డి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా పౌరసరఫరాల డిఎం హరీష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, బీసీ కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ తొలగించాలి

ప్రజావాణిలో ఎంపీవో కళ్యాణికి కాలనీవాసుల వినతి

మాగనూర్ నవంబర్ 02(వుదయం న్యూస్)



మాగనూరు: మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్‌ను వెంటనే తొలగించాలని కాలనీవాసులు కోరారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీవో కళ్యాణి మేడంకు వినతిపత్రం సమర్పించారు. గతంలో ప్రభుత్వం కాలనీవాసులకు ఇళ్ల నిర్మాణం కోసం ఇంటి స్థలాలను కేటాయించిందని, అయితే ఆ ప్రాంతంలో 33 కేవీ విద్యుత్ లైన్ ఉండటంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యుత్ లైన్ ఇళ్ల మధ్యలో ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యను గతంలో పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని 33 కేవీ విద్యుత్ లైన్‌ను తొలగించి, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఉపసర్పంచ్ పెద్దింటి రాజు, పుంజనూరు ఆంజనేయులు, కావలి నరేందర్, ఎండీ హనీఫ్, బ్యాగరి దత్తు, పెద్దింటి పరశురాం, చాకలి వెంకటేష్, జంగిటి వాబయ్య తదితరులు పాల్గొన్నారు.

పటాన్చెరు పారిశుధ్యంలో నవశకం..

- **ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవతో 12 కోట్ల రూపాయలతో 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్లు..**
- **తోషిబా సిఎస్ఆర్ నిధులతో కొనుగోలు..**
- **ప్రతి వార్డు పరిశుభ్రతకు చిరునామాగా నిలవాలి..**

ప్రతి డివిజన్ కి స్వీపింగ్ మిషన్, టిప్పర్, జెసిబి..
ఎమ్మెల్యే జిఎంఆర్..

- **పటాన్చెరు మైత్రి మైదానం వేదికగా వాహనాల ప్రారంభం..**

పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా పారిశుద్ధ సిబ్బందిని పెంచాలి..
ప్రభుత్వానికి ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన..

పటాన్చెరు (వుదయం):



అనునిత్యం. అనుక్షణం పటాన్చెరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న స్థానిక శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పారిశుద్ధ్య నిర్వహణను పటిష్టం చేయడంలో భాగంగా సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు.
సైబరాబాద్ మున్సిపల్ పరిధిలోని పటాన్చెరు, అమీన్పూర్ సర్కిళ్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు, కాలనీలకు అనుగుణంగా పారిశుధ్య అవసరాల కోసం తోషిబా పరిశ్రమ సహకారంతో 12 కోట్ల రూపాయలతో పారిశుధ్య వాహనాలు కొనుగోలు చేసి అందించారు.
సోమవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్, తోషిబా పరిశ్రమ హెచ్ఆర్ డైరెక్టర్ మారు మోటో చేతుల మీదుగా తొలి విడతలో కొనుగోలు చేసిన 5 టిప్పర్లు, 5 స్వీపింగ్ మెషిన్లను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014 నుండి 2023 వరకు పటాన్చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మూలంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడంతో పాటు వందల సంఖ్యలో నూతన కాలనీలు ఏర్పడ్డాయని తెలిపారు. .
9 డివిజన్ల పరిధిలో పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా సరిపడా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో నూతన సిబ్బంది నియామకాలు చేపట్టకపోవడం మూలంగా ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రతిరోజు చెట్ల సేకరించకపోవడం మూలంగా ప్రజలు అనారోగ్యాల కు గురవుతున్నారని అన్నారు.

ఈ నేపథ్యంలో ప్రతి డివిజన్ పరిధిలో నూతన పారిశుద్ధ సిబ్బందిని తక్షణమే నియమించాలని కోరారు. పారిశుద్ధ్య వాహనాలతో పాటు జెసిబిలు సైతం అందిస్తున్నామని తెలిపారు.
పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధిలో తమను భాగస్వాములను చేసినందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తోషిబా పరిశ్రమ ఎండి మారు మోటో తెలిపారు. అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవ ప్రశంసనీయం..
ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కావ్య, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లలిత శ్రావణి, తోషిబా పరిశ్రమ జనరల్ మేనేజర్ రామకృష్ణ, సీనియర్ మేనేజర్ రాజా, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, కుమార్ యాదవ్, సింధు రెడ్డి, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మాజీ డిసి ప్రదీప్ కుమార్, బల్దియా అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

ప్రజావాణికి 68 దరఖాస్తులు .

సంగారెడ్డి, నవంబర్ 2: - వుదయం.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తుల విషయంలో అధికారులు అలసత్వం వహించరాదని అదనపు కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తుంటారని, వారి సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని సూచించారు . ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 దరఖాస్తులు అందాయి. వీటిలో సంగారెడ్డి 21, నారాయణఖేడ్ 3, జహీరాబాద్ 2, సంగారెడ్డి కలెక్టరేట్‌లో 42 దరఖాస్తులు వచ్చాయి. అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని అధికారులు వెల్లడించారు . వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి ప్రజావాణికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి , సోషల్ వెల్ఫేర్ డి డి అఖిలేష్ రెడ్డి , జిల్లా బి సి సంక్షేమాధికారి జగదీష్ , జిల్లా సంక్షేమాధికారిణి లలితా కుమారి ,జిల్లా వైద్యాధికారిణి లలిత దేవి ,డి ఏ హెచ్ ఓ వసంతకుమారి , D L S A అడ్వొకేట్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నారాయణపేటలో అభివృద్ధి శూన్యం

- **ప్రతి వార్డుకు 10 లక్షల కేటాయించాలి**
- **కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్**

నారాయణపేట టౌన్ నవంబర్ 2(వుదయం ప్రతినిధి)



నారాయణపేట పట్టణంలో బి జె పి మున్సిపల్ చైర్మన్ కొండా శ్వేత సత్య యాదవ్ బాధ్యతలు చేపట్టి 9 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి లేదని నారాయణపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు.మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 4 కౌన్సిల్ సమావేశా లు జరిగినప్పటికీ పట్టణం లోని ఏ ఒక్క వార్డులోనూ అభివృద్ధి పనులకు నిధు లు కేటాయించకపోవడం విచారకరమని విమర్శించారు. పట్టణం లో అనేక వార్డుల్లో చిన్న చిన్న సమస్యలు చాలా ఉన్నాయి 9 నెలలు గడుస్తున్నా పరిష్కరించ డంలో విఫలం అయ్యారు. పట్టణంలోని వార్డుల అభివృద్ధిపై శ్రద్ధ చూపించా లని, ప్రజాధనాన్ని ప్రజల అవసరాల కోసం వినియో గించాలని సూచించారు.కనీసం ఈ కౌన్సిల్ సమా వేశంలో నైనా వార్డుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, నారాయణపేట పట్టణంలోని ప్రతి వార్డుకు రూ.10 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు కేటా యించాలని మున్సిపల్ చైర్మన్‌ను డిమాండ్ చేశారు.

మధ్యవర్తుల చేతుల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ!

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అంతుచిక్కని వ్యవహారం!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 02 (ఉదయం ప్రతినిధి)

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందాల్సిన సేవలను ప్రభుత్వ సిబ్బందే నిర్వహించాల్సి ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం ప్రైవేటు వ్యక్తుల కార్యకలాపాలు అధికంగా కనిపిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు..? ప్రైవేటు వ్యక్తులు ఎవరు..? అన్నది గుర్తించలేని పరిస్థితి నెలకొందని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి వచ్చే దరఖాస్తుదారుల పత్రాలను కొందరు వ్యక్తులే అధికారుల వద్దకు, కార్యాలయ సిబ్బంది వద్దకు తీసుకెళ్లి సంతకాలు చేయిస్తూ పనులను చకాచకా పూర్తి చేయిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా దరఖాస్తుదారులు నేరుగా కార్యాలయానికి వెళ్లినప్పుడు ఆలస్యమవుతున్న పనులు, మధ్యవర్తుల ద్వారా వెళ్తే మాత్రం వేగంగా పూర్తవుతున్నాయనే ఆరోపణలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి.

పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరుతో లక్షల రూపాయలా?

ముఖ్యంగా పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరుతో దరఖాస్తుదారుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఈ వసూళ్ల వెనుక ఎవరి పాత్ర ఉంది..? డబ్బులు ఎవరికి చేరుతున్నాయి..? ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయా..? అనే అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

ముడుపుల వ్యవహారంలో మధ్యవర్తుల పాత్ర ఎంత?

కార్యాలయంలో మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న కొందరి ద్వారా సంబంధిత అధికారులకు అందాల్సిన ముడుపులు చేరుతున్నాయనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. పనులు త్వరగా పూర్తి చేయించేందుకు దరఖాస్తుదారుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేసి, అందులో కొంతమొత్తం సంబంధిత వ్యక్తులకు చేరవేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. నిజంగా ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయా..? జరిగితే వాటి వెనుక ఎవరున్నారు..? మధ్యవర్తులు ఎవరెవరితో సంబంధాలు కొనసాగిస్తున్నారు..? అనే కోణాల్లో విచారణ జరిపితే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలను వెల్లడించాలని కోరుతున్నారు.

ఐదుగురు సిబ్బందే ఉన్నారట.. మరి మిగతా వ్యక్తులెవరు?

కార్యాలయంలో ఐదుగురు ప్రభుత్వ సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని సిబ్బంది చెబుతున్నప్పటికీ, కార్యాలయం లోపల ప్రైవేటు వ్యక్తుల కదలికలు, కార్యకలాపాలు ఎక్కువగా కనిపిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేటు వ్యక్తులు కార్యాలయంలో ఎలాంటి అధికారిక బాధ్యతలు లేకుండానే పత్రాలను ఒకరి వద్ద నుంచి మరొకరి వద్దకు తీసుకెళ్లడం, సంతకాల ప్రక్రియల్లో జోక్యం చేసుకోవడం ఎలా సాధ్యమవుతోందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

సబ్‌రిజిస్ట్రార్ అప్పారావు వివరణ ఇదీ..

ఈ ఆరోపణలపై సబ్‌రిజిస్ట్రార్ అప్పారావును వివరణ కోరగా, కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులు ఎవరూ లేరని స్పష్టం చేశారు. దరఖాస్తుదారుల వెంట వచ్చినవారు, అవతలి పక్షానికి సంబంధించిన వ్యక్తులు తప్ప ఇతరులెవరూ కార్యాలయంలో ఉండరని తెలిపారు. కార్యాలయంలో తాము ఐదుగురు ప్రభుత్వ సిబ్బందిమే విధులు నిర్వహిస్తున్నామని, మిగతా వ్యక్తులెవరూ ఇక్కడ ఉండరని పేర్కొన్నారు. ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు ఉన్నట్లు గుర్తిస్తే వార్తలు రాసుకోవచ్చని వ్యాఖ్యానించారు. అయితే, మరోవైపు కార్యాలయంలో కొందరు వ్యక్తులు పత్రాలను ఒకరి వద్ద నుంచి మరొకరి వద్దకు తీసుకెళ్తూ, సంతకాలు చేయిస్తూ పనులను చకాచకా పూర్తి చేయిస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులెవరూ లేరని అధికారి చెబుతుండటం గమనార్హం. అధికారి వివరణకు, కార్యాలయంలో కనిపిస్తున్న పరిస్థితులకు మధ్య వ్యత్యాసం ఉందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లా అధికారులు స్పందించాలి.. ఏసీబీ దృష్టి సారించాలి

ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు నిర్వహించాల్సిన విధులను ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలతో పాటు, మధ్యవర్తుల ద్వారా ముడుపుల వ్యవహారాలు సాగుతున్నాయనే అనుమానాలపై జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది వివరాలు, ప్రైవేటు వ్యక్తుల ప్రవేశం వెనుక ఉన్న కారణాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మధ్యవర్తుల పాత్ర, పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరుతో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వసూళ్ల వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు సైతం ఈ ఆరోపణలను పరిశీలించి, అవసరమైన విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత కార్యాలయ అధికారుల పర్యవేక్షణలోనే ఈ వ్యవహారాలు జరుగుతున్నాయా..? లేక అధికారుల దృష్టికి రాకుండానే మధ్యవర్తులు చక్రం తిప్పుతున్నారా..? అధికారులకు ముడుపులు చేరుతున్నాయనే ఆరోపణల్లో వాస్తవమెంత..? అన్నది జిల్లా స్థాయి విచారణలో తేలాల్సి ఉంది.

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు పారదర్శకంగా సేవలందించాల్సిన కేంద్రాలుగా ఉండాలి తప్ప, మధ్యవర్తుల ఆధిపత్యానికి వేదికలు కాకూడదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

వేసవి తాగునీటి ఎద్దడికి ముందస్తు చెక్..

- అధికారులకు అదనపు కలెక్టర్ విద్యా చందన ఆదేశాలు
- ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం.. ప్రతి ఆవాసానికి నిరంతరాయంగా సురక్షిత తాగునీరు
- నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు మిషన్ భగీరథ ప్రత్యేక డ్రైవ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 02 (ఉదయం ప్రతినిధి)

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ఆవాసానికి నిరంతరాయంగా సురక్షిత తాగునీటిని సరఫరా చేసేలా పటిష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన మిషన్ భగీరథ ప్రత్యేక డ్రైవ్, వేసవి తాగునీటి సరఫరా కార్యాచరణపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు చేపట్టాల్సిన ప్రత్యేక కార్యాచరణపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, మరమ్మతులు అవసరమైన వాటిని వెంటనే బాగుచేయించాలని సూచించారు. తాగునీటి పైప్‌లైన్లు, వాల్వుల వద్ద లీకేజీలను గుర్తించి సత్వరమే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్లు, సంపులను నిర్ణీత కాలపట్టిక ప్రకారం శుభ్రపరచాలని ఆదేశించారు. నీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, దెబ్బతిన్న మ్యాన్‌హోల్ మూతలు, ఫ్లై ప్రూఫ్ వెంటిలేటర్లను వెంటనే మార్చాలని తెలిపారు. తాగునీటి నాణ్యతను నిర్ధారించేందుకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ నిర్వహించాలని, ముఖ్యంగా చివరి ఆవాసాలకు సరఫరా అయ్యే నీటిలో క్లోరిన్ అవశేష స్థాయిలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలో తగినంత బ్లీచింగ్ పౌడర్ నిల్వలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఈఈ నళిని మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అన్ని ఆవాసాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించి, గుర్తించిన సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామన్నారు. ప్రతి గ్రామంలో గృహ నల్లా కనెక్షన్లు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని, నీటి ట్యాంకులను షెడ్యూల్ ప్రకారం శుభ్రపరచడంతో పాటు క్లోరినేషన్, నీటి నాణ్యత పరీక్షలను నిరంతరం నిర్వహిస్తామని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేస్తామని వెల్లడించారు.

ప్రజలు తమ తాగునీటి సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు మిషన్ భగీరథ టోల్‌ఫ్రీ నంబర్ 1916 పై గ్రామాలు, మండలాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించడం, వృథాను అరికట్టడం, నీటి వనరులను సంరక్షించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా చేపట్టాల్సిన పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని విద్యా చందన స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా రాబోయే వేసవిలో జిల్లాలోని ఏ ఒక్క ఆవాసంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ అవగాహన ర్యాలీ

సత్తుపల్లి నవంబర్ 2 (ఉదయం ప్రతినిధి)



సైబర్ నేరాల నియంత్రణ, అవగాహన కార్యక్రమంలో భాగంగా కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ అనే కార్యక్రమాన్ని శనివారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జేవీఆర్ కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ రింగ్ సెంటర్ వరకు వెళ్ళి తిరిగి జేవీఆర్ కాలేజ్ వరకు మొబైల్ ఫ్లాష్ ఆన్ చేసుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా OTP ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ ఆప్స్.... మొదలగు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు. సుమారు 2000 మంది వరకు వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ ACP ఫణింధర్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్ఐలు అశోక్ కుమార్ వీరప్రసాద్ ప్రదీప్ సత్తుపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉషోదయ కాన్వెంట్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

మధిర, నవంబర్ 2, ఉదయం, ప్రతినిధి:



మధిర పట్టణంలోని దెందుకూరు రోడ్డులో గల ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్లో మధిర ఉషోదయ కాన్వెంట్‌లో 2000,2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.25 సంవత్సరాల తర్వాత ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు ఆనాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉత్సాహంగా, ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి పాదాభిషేకం చేసి గురుభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, సుశీల విద్యా సంస్థల అధినేత, ఉషోదయ కాన్వెంట్ కరస్పాండెంట్ కరివేద వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం తమ విద్యాసంస్థలో విద్యనభ్యసించిన విద్యార్థులందరూ ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. తమ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఎంతో గర్వకారణంగా, సంతోషదాయకంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారి భావిజీవితం సుఖసంతోషాలతో అద్భుతంగా సాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి, నకిరికంటి గోవింద్, అడ్వకేట్ వేణుగోపాలరెడ్డి, టీ. శ్రీనివాసరావు, ఆదాం, నాగయ్య, వెంకటరెడ్డి, మేడిశెట్టి కృష్ణారావు, పర్వతం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు పూర్వ విద్యార్థులు శ్రావణి, డాక్టర్ ఆరీఫ్, దీప్తి, భవ్య, దివ్య, వెంకట నరేష్, రఘుపతి, చందన, సుమన్, నాగుల్ మీరా, క్రాంతి, ఈశ్వరలక్ష్మి తదితరులు వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడి ఈ సమ్మేళనంలో పాల్గొని తమ పాత మిత్రులతో ఆత్మీయంగా గడిపారు.

తక్కెళ్ళపల్లి ... అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- కవితమ్మకు క్షమాపణ చెప్పాలి
- బహుజనుల బాణం కవితమ్మ
- తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్
- రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్



ఖమ్మం ఉదయం బ్యూరో , నవంబర్ 2:

బిఆర్ఎస్ నాయకుడు తక్కెళ్లపల్లి రవీందర్ రావు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని, ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షురాలు కవితమ్మ బహుజనుల బాణమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం కవితమ్మ పని చేస్తోందన్నారు. రవీందర్ రావు గురించి అందరికీ తెలుసునని అన్నారు. తప్పుడు పద్ధతుల్లో డబ్బులు సంపాదించారని ఆరోపించారు. ఆయన ఎక్కడ పాదం మోపినా అక్కడ బిఆర్ఎస్ కు నష్టమేనన్నారు. మాట్లాడే ముందు నోరు అదుపులో ఉంచుకోవాలన్నారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బంజారా విభాగం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ.... రవీందర్ రావు మాటలు దొర పలికినట్లుగా ఉన్నాయన్నారు. ఆయన లాగా మాట్లాడడానికి తమకు సంస్కారం అడ్డు వస్తోందన్నారు. బహుజనుల కోసం కవితమ్మ వచ్చిందని, దీనిని ఓర్వలేక పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని అన్నారు. వెంటనే కవితమ్మకు రవీందర్ రావు క్షమాపణలు చెప్పాలన్నారు. ఇకపై నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలోనూ బీసీ బిడ్డలకే టికెట్ ఇచ్చారన్నారు. పట్టభద్రులు తమ పార్టీని ఆదరించాలన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోరం వీర భద్రరావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ గుగులోత్ రాజ్ కుమార్ నాయక్, పార్టీ జిల్లా నాయకులు వనం నాగేందర్, కార్మిక సంఘం (టిఆర్టియు) జిల్లా అధ్యక్షులు జక్కుల ప్రకాశ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా ఎస్పీ నరసింహ



సూర్యాపేట, నవంబర్ 02: ఉదయం ప్రతినిధి

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే (ప్రజావాణి) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారుల వినతులను పరిశీలించిన ఎస్పీ గారు, ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, ప్రజా రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

కట్టు కాలువకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలి..!

ప్రమాదాలకు నిలయంగా మారిన కాలువ



మునగాల, నవంబర్ 02 (ఉదయం):

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న కట్టు కాలువకు తక్షణమే రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు సంగేపు నరసింహారావు, చేకూరి ముత్తయ్య అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న కట్టు కాలువను ఆనుకుని బజారు సీసీ రోడ్డు ఉండటంతో నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉంటున్నాయని తెలిపారు. ఇరువైపుల నుంచి వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు అదుపుతప్పి కాలువలో పడే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువకు ఎలాంటి రక్షణ గోడ లేకపోవడం వాహనదారులతో పాటు పాదచారుల భద్రతకు ముప్పుగా మారిందని పేర్కొన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు కాలువకు రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుని ప్రజల సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

గొల్లపాడులో కాంగ్రెస్‌కు మరింత జోష్..

- బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాల చేరిక
- మంత్రి పొంగులేటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై హస్తం గూటికి
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి



ఖమ్మం ఉదయం బ్యూరో ఖమ్మం రూరల్

మండలం గొల్లపాడు గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన 30 కుటుంబాలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సోమవారం ఈ చేరికలు జరిగాయి. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ మంత్రి పొంగులేటి.. ఇందిరమ్మ ఇళ్ల శీనన్నగా మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ల ద్వారా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. గొల్లపాడు గ్రామంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అంతర్గత రహదారుల విస్తరణ, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు మంత్రి పొంగులేటి చొరవతో పూర్తయ్యాయని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన వారిలో: ఆటో యూనియన్ అధ్యక్షుడు గడ్డమీద ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ దొంతిసర్పు రాంబాబు, మాజీ వార్డు సభ్యుడు చీకటిమళ్ల లక్ష్మీనారాయణ, గౌడ సంఘం నాయకుడు మడికంటి శ్రీను, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రుద్ర మధు, ఎస్సీ నాయకుడు పొన్నెకంటి రాంబాబు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మండల నాయకులు మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రుద్ర ఉపేందర్, నాయకులు తేజావత్ పంతులు నాయక్, మద్ది వెంకటరెడ్డి, మందటి వెంకటరెడ్డి, శాబాదు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



44వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

సూర్యాపేట, నవంబర్ 02: ఉదయం ప్రతినిధి

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 44వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఎంపికైన లబ్ధిదారులు మద్దెబోయిన గంగోత్రి, కటికం రాణిలకు ప్రొసీడింగ్ ఫారాలను మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత లక్ష్మాధితో కలిసి 44వ వార్డు కౌన్సిలర్ గునగంటి హేమ సతీష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు ప్రారంభించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

మధిర, నవంబర్, 2, ఉదయం, ప్రతినిధి:

మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఆయుర్వేద కన్సల్టెంట్ అనుసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, నేటి పోటీ ప్రపంచంలో ఎదురయ్యే ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఒత్తిడి నిర్వహణ అలవర్చుకోవాలని, ధ్యానం, సమయపాలన, క్రమశిక్షణ ద్వారా ఏకాగ్రత పెంపొందించుకోవాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అనుసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత పరస్పరం అనుసంధానమై ఉంటాయని, త నిద్ర, వ్యాయామం, సానుకూల ఆలోచనా విధానం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. అనంతరం వివిధ రకాల ఆయుర్వేద ఔషధాలను పరిచయం చేస్తూ ప్రత్యేక ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం అనంతరం అనుసూరి శ్రీనివాసరావును కళాశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద ఔషధ కోఆర్డినేటర్ పాములపాటి అనిల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, అధ్యాపకులు డాక్టర్ ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత, డాక్టర్ వి. నాగరాజు, డాక్టర్ ఎం.వి.ఎస్. శాస్త్రి, పి. లక్ష్మీనారాయణ, షేక్ ఇమ్రాన్, పిల్లి నాగేశ్వరరావు, ఎస్. జ్యోతి, పి. శ్రీనివాస్, టి. ఆదర్శ్, ఎస్.ఎస్. పృథ్వీరాజ్, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు!

గడువులోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి: కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 02 (ఉదయం ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సోమవారం కొత్తగూడెంలోని ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య స్వభావం, అర్హతలను బట్టి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, అర్హులకు న్యాయం జరిగేలా సత్వర పరిష్కారం అందించాలని ఆదేశించారు. అలాగే, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిపై తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ఒక శాఖకు సంబంధించిన సమస్య పరిష్కారానికి ఇతర శాఖల సహకారం అవసరమైతే పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. పరిష్కరించిన అర్జీల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయడంతో పాటు, దరఖాస్తుదారులకు పరిష్కార సమాచారాన్ని తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు అర్జీలు సమర్పించేటప్పుడు పూర్తి వివరాలతో పాటు సంబంధిత ఆధార పత్రాలను జతచేయాలని సూచించారు.

ప్రజావాణిలో పలువురి వినతులు

పాల్వంచ మండలానికి చెందిన వై. నాగలక్ష్మి తనకు గతంలో ఉన్న రేషన్ కార్డును అధికారులు ఎలాంటి కారణం లేకుండా రద్దు చేశారని కలెక్టర్‌కు విన్నవించారు. తన భర్త ఎనిమిదేళ్ల క్రితమే మృతి చెందారని, కుటుంబ పోషణకు రేషన్ కార్డు ఎంతో అవసరమని పేర్కొంటూ రద్దు చేసిన కార్డును తిరిగి మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును కలెక్టర్ జిల్లా పౌరసరఫరాల అధికారికి పంపించారు.

అశ్వారావుపేట మండలం నందిపాడు ప్రాంతానికి చెందిన బత్తుల జానకమ్మ తనకు గతంలో అంత్యోదయ అన్న యోజన ఏఏవై పథకం కింద రేషన్ అందేదని, ప్రస్తుతం నిలిపివేశారని తెలిపారు. తాను వితంతువునని, సంతానం కూడా లేదని, తన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తిరిగి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. ఈ అర్జీని కూడా జిల్లా పౌరసరఫరాల అధికారికి పంపించారు.

లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చాతకొండ ఎస్సీ కాలనీకి చెందిన మేక రజని తన భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన తాము రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, పనులు సరిగా లభించక అద్దె చెల్లించడం, కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మారిందని వివరించారు. తమకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరగా, ఈ దరఖాస్తును సంబంధిత తహసీల్దార్‌కు కలెక్టర్ పంపించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సఫాయి బస్తీకి చెందిన మహమ్మద్ జరీనా బేగం తాను పోలియో బాధితురాలినని తెలిపారు. 2023లో ప్రభుత్వం అమలు చేసిన రెండు పడక గదుల ఇళ్ల పథకంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన లాటరీ ద్వారా తనకు ప్లాట్ నంబర్ 602 కేటాయించినట్లు వివరించారు. అద్దె భారం కారణంగా మరో ప్రాంతానికి మారిన సమయంలో అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు సరైన సమాచారం అందకపోవడంతో తనకు కేటాయించిన ఇంటిని రద్దు చేశారని పేర్కొన్నారు. గతంలో కేటాయించిన రెండు పడక గదుల ఇంటిని తిరిగి మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌కు కలెక్టర్ పంపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల/ కళాశాలల సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులను నడపాలని కలెక్టర్ కు వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా. ఉదయం ప్రతినిధి

జిల్లాలోని పాఠశాలలు / కళాశాలల పని వేళలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి కి ఎస్. ఆర్. కళాశాల విద్యార్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట డిపో నుండి గతంలో ఉదయం 7 గంటలకు ఆర్టీసీ బస్సు బయలుదేరి సైదాపూర్, మాసాయిపేట, గౌరాయపల్లి, రఘునాధపురం మీదుగా కాచారం, కంతం గూడెం మీదుగా ఆలేరు కి ఉదయం 9 గంటల వరకు చేరుకునేదని ఆయన అన్నారు. దీంతో విద్యార్థులు పాఠశాల / కళాశాల లకు సమయానికి వెళ్ళేవారని ఆయన అన్నారు. యాదగిరిగుట్ట డిపో ఆర్టీసీ అధికారులు బస్సుల సమయాలను మార్చడంతో ప్రస్తుతం ఉదయం 9 గంటలకు యాదగిరిగుట్ట నుండి ఆర్టీసీ బస్సు బయలుదేరడంతో విద్యార్థులు పాఠశాల / కళాశాల లకు సమయానికి వెళ్ళలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.

ఇట్టి విషయమై యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి వెంటనే స్పందించి డిపో మేనేజర్ తో మాట్లాడి పాఠశాల / కళాశాల సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులను నడపే విధంగా ఆర్టీసీ అధికారులను ఆదేశిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని వెంకటేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో విద్యార్థులు కే. హారిక, ఐ. చరిత, ఆర్. వాణీ, ఎస్. శ్రీవాణి, ఎస్. సోనీ, బి. ప్రవల్లిక, జి. ఈక్షిత, కే. సాత్విక, బి. రిషిక తదితరులు పాల్గొన్నారు.

చక్కని ఆరోగ్యం

పిగ్మెంటేషన్.. తగ్గాలంటే..!

గర్భం ధరించినప్పుడు శారీరకంగా వివిధ మార్పులు వస్తుంటాయి. పిగ్మెంటేషన్ కూడా ఇలాంటి వాటిలో ఒకటి. బుగ్గలు, నుదురు పైన ఏర్పడే నల్లటి మచ్చల కారణంగా ఒక్కోసారి ముఖంలో కళ లోపిస్తుంది. అయితే ఇంట్లోనే సులభంగా లభించే కొన్ని పదార్థాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చంటున్నారు నిపుణులు.

టేబుల్‌స్పూన్ చొప్పున తేనె, కలబంద గుజ్జు తీసుకొని అందులో రెండు టేబుల్‌స్పూన్ల బొప్పాయి గుజ్జు వేసి ప్యాక్‌లాగా తయారుచేసుకోవాలి. దీన్ని మచ్చలున్న చోట రాసి అరగంట పాటు ఆరనివ్వాలి. ఆపై కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల సమస్య తగ్గడంతో పాటు అక్కడ చర్మంపై ఏర్పడిన మృతకణాలు సైతం తొలగిపోయి చర్మం కాంతివంతమవుతుందట.

కమలాఫలం తొక్కల్ని ఎండబెట్టి పొడి చేసుకోవాలి. ఇందులో పచ్చి పాలను చేర్చి పేస్ట్‌లా తయారుచేసుకొని ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేయాలి. ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుందట.

సన్‌స్క్రీన్ లోషన్లు రాసుకోకపోవడం వల్ల కూడా ఈ సమస్య తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి బయటికి వెళ్లేటప్పుడు ఎస్పీఎఫ్ 30 సన్‌స్క్రీన్ రాసుకోవడం, ముఖాన్ని స్కార్ఫ్‌తో కవర్ చేసుకోవడం మాత్రం మరవకూడదంటున్నారు నిపుణులు. రెండు టేబుల్‌స్పూన్ల ఓట్‌మీల్, అర టేబుల్‌స్పూన్ టొమాటో రసం, టేబుల్‌స్పూన్ పెరుగు.. ఈ మూడింటిని కలుపుకొని పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట రాసుకొని ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. టొమాటోలోని సహజసిద్ధమైన బ్లీచింగ్ గుణాలు చర్మాన్ని శుభ్రపరిస్తే, ఓట్‌మీల్ ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్‌గా పనిచేసి సమస్యను తగ్గిస్తుందట. పెరుగు ముఖాన్ని మృదువుగా మారుస్తుందని చెబుతున్నారు నిపుణులు. అలాగే పిగ్మెంటేషన్‌ని తగ్గించుకోవడానికి ఆహారం విషయంలో కూడా శ్రద్ధ వహించడం అవసరం. దానిమ్మ, బెర్రీస్, నట్స్.. వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే పదార్థాలతో పాటు కివీ, నిమ్మ, స్ట్రాబెర్రీ, కమలాఫలం, ద్రాక్ష.. వంటి విటమిన్-సి అధికంగా లభించే పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇవి కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యానికి కూడా అవసరమే అని చెబుతున్నారు.

గర్భధారణ సమయంలో పిగ్మెంటేషన్‌ని దూరం చేయడానికి ఎలాంటి సహజసిద్ధమైన పదార్థాల్ని ఉపయోగించాలో తెలిసిందిగా! అయితే ఇవి సహజసిద్ధమైనవే అయినా ఒక్కోసారి ఇందులో కొన్ని పదార్థాలు అన్ని చర్మతత్వాల వారికి సరిపడకపోవచ్చు. తద్వారా అలర్జీల బారిన పడే అవకాశం ఉండచ్చు. కాబట్టి వీటిని వాడే ముందు వ్యక్తిగత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.



ఆలివ్ షాట్... మంచిదేనా?



ఆలివ్ నూనె గుండెకి మంచిది అని చాలామంది వాడుతున్నారు. వంటల్లో, సలాడ్‌ల్లో భాగం చేసుకోవడమూ మనకు తెలిసిందే. ఈ మధ్య సోషల్‌మీడియాలో భోజనానికి ముందు స్పూన్ ఆలివ్ నూనె తీసుకోవాలి. ఈ షాట్‌తో రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడమే కాదు, బరువు తగ్గడానికీ సాయపడుతుందని చాలామంది అమ్మాయిలు ప్రయత్నిస్తున్నారు. మరి ఇది మంచిదేనా?

ఓ తాజా పరిశోధన ప్రకారం... భోజనానికి ముందు ఆలివ్ నూనె తీసుకున్నప్పుడు మొదట్లో రక్తంలో చక్కెరల పెరుగుదల నెమ్మదించడం గమనించారు. అయితే కొవ్వు పదార్థాలు జీర్ణ ప్రక్రియను నెమ్మదింప చేయడం వల్ల గ్లూకోజ్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తోంది అంటారు నిపుణులు. అంటే దీనర్థం శరీరం తక్కువ పరిమాణంలో చక్కెరను గ్రహిస్తుందని కాదు. ఇక, ఒక టేబుల్ స్పూను ఆలివ్ నూనెలో 120 కెలోరీలు ఉంటాయట. ఆ తరవాత చేసే భోజనంతో మరిన్ని పచ్చి చేరతాయి. ఇలాంటప్పుడు ఇక బరువెలా తగ్గుతారు? ఈ ఆయిల్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మాత్రం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగని మధుమేహం, బరువు తగ్గడానికి ఈ షాట్... షార్ట్‌కట్ అని మాత్రం చెప్పలేం. కాబట్టి, సోషల్‌మీడియాని సలహాల్ని గుడ్డిగా అనుసరించొద్దు అంటున్నారు నిపుణులు. బదులుగా ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం... అవసరమైతే వైద్యుల సూచనతో చికిత్స తీసుకోవడం మేలు. గమనించుకుంటారుగా మరి?

జుట్టు ఆరోగ్యం కోసం..!

ఒత్తైన, నల్లని కురులు కావాలని అందరూ కోరుకుంటారు. ఇందుకోసం వివిధ రకాల కేశ సంబంధిత ఉత్పత్తులను వాడుతుంటారు. మరోవైపు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఆహారం విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నిర్లక్ష్యమే కురుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో- జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందించే కొన్ని పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు.



మీ పిల్లలు వ్యాయామం చేస్తున్నారా?

పిల్లలు ఎప్పుడూ ఆనందంగా గెంతుతూ, ఆడుతూ ఉంటే చాలా బావుంటుంది. నిజానికి అదే వాళ్లకు వ్యాయామం కూడా. కానీ ఇప్పుడు... మొబైళ్లు, టీవీలతో తీరిక లేకుండా ఉంటున్నారు. అయితే, ఈ అలవాటు వాళ్లు పెద్దయ్యాక కూడా నష్టపోయేలా చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు పెన్‌స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు. బాల్యంలో, ఎదుగుతోన్న దశలో చిన్నారులు చురుగ్గా ఉంటే వాళ్లకు జీవితాంతం... ఆధారపడి ఉంటుంది. ఈ శారీరక శ్రమ... కండరాలు, ఎముకల పనితీరును శాశ్వతంగా మెరుగుపరుస్తుంది. శ్వాసకోశ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి, గ్రహణశక్తికి కూడా తోడ్పడుతుంది. భవిష్యత్తులో ఊబకాయం, గుండె జబ్బుల ప్రమాదం తక్కువగా ఉంటుంది. కాబట్టి, పిల్లలకు చిన్నప్పట్నుంచే శారీరక శ్రమ, వ్యాయామం వంటివి అలవాటు చేయాలని సూచిస్తున్నారు నిపుణులు.



సౌందర్య సంరక్షణకూ 'తులసి'!

మచ్చలేని సొంద ర్యాన్ని సొంతం చేసుకోవ డానికి మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయి అంటున్నారు నిపుణులు.

తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు.. ముఖం కాంతివంతంగా మారుతుందట.

తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు శుభ్రపడి మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలు క్రమంగా తగ్గుముఖం పడతాయట.

తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుందంటున్నారు నిపుణులు.

తులసి ఆకుల రసానికి కొంచెం నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుందంటున్నారు నిపుణులు.

అయితే ఈ చిట్కాలు సహజసిద్ధమైనవే అయినప్పటికీ.. చర్మతత్వానికి సరిపడతాయో లేదో తెలుసుకోవడానికి ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



కడుపుబ్బరం.. తగ్గాలంటే..!

కొన్ని రకాల పదార్థాలు తీసుకున్నప్పుడు కడుపుబ్బరంగా అనిపిస్తుంది. చాలా అసౌకర్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నప్పుడు, కొన్నిసార్లు నెలసరి సమయంలో కూడా ఇలా అనిపించడం సహజం. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు.



తక్కువ ఆహారం ఎక్కువసార్లు తినడం వల్ల కడుపుబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు నిపుణులు. శరీరంలో సోడియం స్థాయిలు పెరిగినా, డీహైడ్రేషన్‌కి గురైనా, టీ-కాఫీలు ఎక్కువగా తాగినా కడుపుబ్బరం బారిన పడే అవకాశాలెక్కువట. కాబట్టి తగినన్ని నీళ్లు తాగడం (గోరువెచ్చటి నీళ్లైతే మరీ మంచిది), వంటకాల్లో ఉప్పు తగ్గించడం మంచిదంటున్నారు నిపుణులు. కొంతమందిలో కొన్ని రకాల శీతల పానీయాలు తాగినప్పుడు కూడా కడుపుబ్బరం సమస్య ఎదురవుతుంది. కాబట్టి వీటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

ఆమ్లాలు అధికంగా ఉండే చేపలు తినడం వల్ల జుట్టు సమస్యలు తగ్గిపోయి.. ఒత్తైన, నల్లని కురుల్ని సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.

చిలగడదుంపల్లో ఉండే విటమిన్ 'ఎ' కుదుళ్లలో సీబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఫలితంగా కుదుళ్లు పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు.

'బి', 'ఇ' విటమిన్లతో పాటు జింక్, ఇతర అత్యవసర ఫ్యాటీ ఆమ్లాలు నిండిన నట్స్ జుట్టు ఎదుగుదలను ప్రేరేపిస్తాయి. ఇక గింజల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు జుట్టు ఆరోగ్యానికి ఎంతో అవసరం.

ఆకుకూరల్లో ఫోలేట్, ఐరన్, 'ఎ', 'సి' విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కుదుళ్లను దృఢంగా చేసి జుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి అని సూచిస్తున్నారు నిపుణులు.

ఆధారపడి ఉంటుంది. ఈ శారీరక శ్రమ... కండరాలు, ఎముకల పనితీరును శాశ్వతంగా మెరుగుపరుస్తుంది. శ్వాసకోశ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి, గ్రహణశక్తికి కూడా తోడ్పడుతుంది. భవిష్యత్తులో ఊబకాయం, గుండె జబ్బుల ప్రమాదం తక్కువగా ఉంటుంది. కాబట్టి, పిల్లలకు చిన్నప్పట్నుంచే శారీరక శ్రమ, వ్యాయామం వంటివి అలవాటు చేయాలని సూచిస్తున్నారు నిపుణులు.

ఒకవేళ తాగాలనిపిస్తే మితంగా తీసుకోవాలంటున్నారు. కొంతమంది పాస్తా, వైట్ బ్రెడ్ వంటివి తీసుకున్నప్పుడు కూడా కడుపుబ్బరానికి గురవుతుంటారు. కాబట్టి ఈ పదార్థాల్ని మితంగా తీసుకోవడం మంచిది అని సూచిస్తున్నారు నిపుణులు. స్మూతీస్, పండ్ల రసాలు తాగేటప్పుడు స్ట్రా ఉపయోగించకుండా.. నేరుగా గ్లాస్‌తోనే తాగడం మంచిదంటున్నారు నిపుణులు.

తద్వారా గాలి కడుపులోకి చేరదు.. ఫలితంగా ఉబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు. కడుపుబ్బరం నుంచి ఉపశమనం పొందడానికి ఈ చిట్కాలు కొంతవరకు ఉపయోగిస్తాయి. అయితే ఈ సమస్య ఎప్పుడో ఒకసారి కాకుండా పదే పదే తలెత్తితే మాత్రం అశ్రద్ధ చేయకుండా డాక్టర్‌ని సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

సోరియాసిస్, ఎగ్జిమా.. రెండింటి మధ్య తేడాలేమిటి..

సోరియాసిస్ అనేది చర్మానికి మాత్రమే పరిమితమయ్యే వ్యాధి కాదు. దీని ప్రభావం నిద్ర, మానసిక ఆరోగ్యం, రోజువారీ జీవనంపై కూడా పడుతుంది. చర్మంపై నిరంతర దురద, మంట, వాపు కారణంగా రాత్రిపూట నిద్రపోవడం కష్టమవుతుంది. నిద్ర మధ్యలో మెళకువ రావడం లేదా అసలు నిద్ర పట్టకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీనివల్ల పగటిపూట అలసట, ఏకాగ్రత లోపించడం, పనితీరు తగ్గడం, మానసిక ఒత్తిడి పెరగడం జరుగుతుంది. సోరియాసిస్ అనేది దీర్ఘకాలిక స్వయం ప్రతిరక్షక వ్యాధి. శరీరంలో జరిగే వాపు ప్రక్రియతోపాటు శారీరక, మానసిక ఒత్తిడి కూడా వ్యాధి తీవ్రతను పెంచి లక్షణాలు మళ్లీ కనిపించేలా చేస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట వెచ్చని దుప్పట్లు, చెమట, చర్మం పొడిబారడం వల్ల దురద ఎక్కువగా అనిపిస్తుంది. దురదతో గోకడం వల్ల చర్మం మరింత దెబ్బతిని రక్తస్రావం, నొప్పి, ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. సోరియాసిస్ ఉన్నవారిలో కొందరికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయి. ముఖ్యంగా సోరియాటిక్ ఆర్థరైటిస్ అనే కీళ్ల సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. దీనివల్ల కీళ్లలో నొప్పి, వాపు, బిగుతుగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మరికొందరిలో మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిల్లో మార్పులు వంటి జీవక్రియ సంబంధిత సమస్యలు కూడా ఉంటాయి. ఈ సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవడం వల్ల వాపును తగ్గించడంతో పాటు కీళ్ల పనితీరును కాపాడుకోవచ్చు. చర్మంపై కనిపించే మచ్చలు, నిరంతర దురద, ఇతరుల నుంచి ఎదురయ్యే ప్రతికూల స్పందనలపై ఆందోళన కారణంగా



కొందరిలో ఆత్మవిశ్వాసం తగ్గడం, మానసిక కుంగుబాటు, ఆందోళన వంటి సమస్యలు తలెత్తుతాయి. అవసరమైతే వైద్యులు, మానసిక నిపుణులు లేదా సహాయక బృందాల నుంచి తోడ్పాటు పొందడం మంచిది.

సోరియాసిస్, ఎగ్జిమా రెండూ చర్మంపై దురద, వాపుతో కూడిన మచ్చలను కలిగించినప్పటికీ ఇవి వేర్వేరు వ్యాధులు. ఎగ్జిమా సాధారణంగా చర్మ రక్షణ పొరలో లోపాలు, వాపు కారణంగా వస్తుంది. చికాకు కలిగించే పదార్థాలు, అలర్జీలు, వాతావరణ మార్పులు దీన్ని ప్రేరేపిస్తాయి. సోరియాసిస్‌లో చర్మంపై స్పష్టమైన అంచులతో మందంగా ఉండే మచ్చలు, వాటిపై వెండి రంగులో పొలుసుల్లాంటి పొర కనిపిస్తాయి. ఎగ్జిమాలో చర్మం పొడిబారి, చికాకు కలిగి, తీవ్రమైన దురద వస్తుంది. అయితే ఈ రెండు వ్యాధుల లక్షణాలు కొంతవరకు ఒకేలా ఉంటాయి. కాబట్టి చర్మంపై కనిపించే మచ్చలను చూసి స్వయంగా వ్యాధిని నిర్ధారించుకోకూడదు. దద్దుర్లు ఎక్కువ కాలం కొనసాగినా, మళ్లీ మళ్లీ వస్తున్నా చర్మవ్యాధుల నిపుణుడిని సంప్రదించాలి. మచ్చలు వ్యాపించడం, నొప్పి, రక్తస్రావం, ఇన్ఫెక్షన్ లేదా నిద్రకు ఆటంకం కలిగించడం వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోవాలి. కీళ్ల నొప్పులు, బిగుతు ఉన్నా పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి తీవ్రత, ప్రభావితమైన శరీర భాగాలను బట్టి వైద్యులు రాసే మందులు, కాంతి చికిత్స, నోటి ద్వారా తీసుకునే మందులు లేదా ఇంజెక్షన్లను సూచిస్తారు. వైద్యుల సలహా లేకుండా మందులను ఆపకూడదు.

రాత్రిపూట దురద, అసౌకర్యం తగ్గించుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలి. స్నానం చేసిన తర్వాత చర్మానికి తేమనిచ్చే క్రీములు రాయాలి. వేడి నీటికి బదులుగా గోరువెచ్చని నీటిని ఉపయోగించాలి. సువాసనలు లేని మృదువైన సబ్బులు, తేమనిచ్చే ఉత్పత్తులను ఎంచుకోవాలి. గాలి ఆడేలా ఉండే వదులైన నూలు దుస్తులు ధరించాలి. పడకగదిని చల్లగా, సౌకర్యవంతంగా ఉంచుకోవాలి. గోళ్లను చిన్నగా కత్తిరించుకోవడం వల్ల గోకినప్పుడు చర్మం దెబ్బతినకుండా ఉంటుంది. వైద్యులు సూచించిన చికిత్సను క్రమం తప్పకుండా కొనసాగించాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, పడుకునే ముందు తెరల వినియోగాన్ని తగ్గించడం కూడా ఉపయోగపడతాయి. అయితే ఈ జాగ్రత్తలు వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావు. సోరియాసిస్ చర్మంతో పాటు నిద్ర, మానసిక ఆరోగ్యం, ఇతర శారీరక ఆరోగ్య సమస్యలపై కూడా ప్రభావం చూపుతుంది. అందువల్ల లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సరైన సమయంలో వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రించుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

రోజూ రూ.లక్ష కోట్ల యూపీఐ లావాదేవీలు

దేశీయంగా యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) లావాదేవీల సంఖ్య, విలువ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. పండగల కొనుగోళ్లు తోడవడంతో, అక్టోబరులో మొత్తం యూపీఐ లావాదేవీల సంఖ్య 2,547 కోట్లకు చేరగా, వీటి విలువ రూ.31.53 లక్షల కోట్లుగా నమోదైంది. అంటే సగటున రోజూ రూ.లక్ష కోట్లకు పైగా విలువైన లావాదేవీలు యూపీఐ పద్ధతిలో జరిగాయి. ఈ లావాదేవీల రోజువారీ సగటు విలువ రూ.లక్ష కోట్లను అధిగమించడం ఇప్పుడే. రోజువారీ సగటు లావాదేవీల సంఖ్య 82.2 కోట్లు అత్యధికమే. 2025 అక్టోబరులో నమోదైన 2,070 కోట్ల లావాదేవీల కంటే ఇవి 23% అధికం. వాటి విలువ రూ.27.27 లక్షల కోట్లు. అంటే విలువ పరంగా ఈసారి 16% పెరిగింది.

బిజినెస్

LTCG పన్ను మినహాయింపునకు సెబీ మద్దతు!



దేశంలో విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచేందుకు విదేశీ మదుపర్లకు విధించే దీర్ఘకాల మూలధన లాభాల పన్నును పూర్తిగా తొగించేందుకు సెబీ మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే ప్రభుత్వానికి సిఫార్సులు కూడా చేసినట్లు కొన్ని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. మన ఆర్థిక వ్యవస్థపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావాన్ని తగ్గించి రూపాయి విలువ బలోపేతానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విదేశీ మదుపర్లను ఆకర్షించేందుకు ఎల్‌టీసీజీ పన్ను మినహాయింపు ఇవ్వాలని, దీంతో పాటు దేశీయ పెట్టుబడిదారులకు కూడా ట్యాక్స్ నుంచి ఊరట కల్పించేలా కేంద్రానికి సెబీ ప్రతిపాదనలు పంపినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ పథకాల నుంచి ప్రస్తుతం ఉన్న తమ పెట్టుబడులను విక్రయించి.. ఆ మొత్తాన్ని తిరిగి కొత్త వాటిలో ఇన్వెస్ట్ చేస్తే వాటికి ఎల్‌టీసీజీ పన్ను తొలగించాలని సూచించినట్లు సమాచారం.

గత రెండేళ్లుగా దేశీయ మార్కెట్ సూచీలు తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంటున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటికే రికార్డు స్థాయిలో సుమారు రూ.3 లక్షల కోట్ల విలువైన ఈక్విటీలను ఎఫ్ఐఐలు విక్రయించారు. ఇది భారత కరెన్సీపై ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం విదేశీ మదుపర్లు 12 నెలల కంటే ఎక్కువకాలం పాటు హోల్డ్ చేసుకునే బాండ్లు, లిస్టెడ్ షేర్లపై 12.5 శాతం లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (LTCG) పన్నును చెల్లిస్తున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరిలో వార్షిక బడ్జెట్ జరగనుంది. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా.. స్వల్ప-దీర్ఘకాల మూలధన లాభాలపై విధిస్తున్న పన్ను తొలగింపునకు సంబంధించి, రాబోయే బడ్జెట్ సంప్రదింపుల్లో సలహాలు వినేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలోనే సెబీ కూడా ప్రతిపాదనలు చేయడం గమనార్హం. అయితే ఎల్‌టీసీజీ పన్ను మినహాయింపుపై తుది నిర్ణయం మాత్రం ప్రభుత్వం చేతిలోనే ఉంటుంది.

గ్రోక్ ఏఐ ఖర్చులు భరించలేకపోతున్నా: మస్క్



ఉత్పాదకతను పెంచుకునే లక్ష్యంతో పలు కంపెనీలు ఏఐ (AI) వినియోగం వైపు మొగ్గుచూపుతున్నాయి. అయితే.. ఏఐ కారణంగా ఖర్చులు తడిసి మోపెడవుతుండడంతో.. వాటిని తగ్గించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్నాయి. తాజాగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం దీనిపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎక్స్' సామాజిక మాధ్యమంలోని 'గ్రోక్' ఏఐ చాట్‌బాట్‌ను నిర్వహించడానికి తన కంపెనీకి భారీ మొత్తంలో డబ్బు ఖర్చవుతోందని పేర్కొన్నారు. వచ్చే ఆదాయంతో పోలిస్తే.. ఖర్చులే ఎక్కువగా ఉన్నాయన్నారు.

ఎక్స్ (X) లోని పలువురు ప్రీమియం వినియోగదారులు.. తమ వారపు గ్రోక్ బాట్ వినియోగ కోటాలు వేగంగా అయిపోతున్నాయని కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఓ మాజీ యూజర్ స్పందిస్తూ.. గ్రోక్ బాట్ వినియోగ పరిమితులను రీసెట్ చేయాలని కోరుతూ మస్క్‌ను ట్యాగ్ చేశారు. దీనిపై స్పందిస్తూ మస్క్ పై వ్యాఖ్యలు చేశారు. సర్వర్ ఖర్చులు మరింత పెరగకుండా నిరోధించడానికి, కంపెనీ కఠినమైన వినియోగ పరిమితులను అమలు చేస్తోందని వెల్లడించారు.

ఏఐపై అమెరికాకు చెందిన ప్రముఖ టెక్నాలజీ కంపెనీలు చేసిన మొత్తం అప్పు రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ కంపెనీల మొత్తం అప్పు 2026 మధ్య నాటికి దాదాపు 45 శాతం పెరిగి 578 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.54లక్షల కోట్లు)కు చేరుకున్నట్లు ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో ఆల్ఫాబెట్, అమెజాన్, యాపిల్, మెటా, మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా ఉన్నాయి. 2025లో సుమారు 399 బిలియన్ డాలర్లుగా ఈ అప్పు ఉంది.

అక్టోబరులో వాహన విక్రయాలు అదుర్స్

దసరా-దీపావళి పండగల నేపథ్యంలో, అక్టోబరులో దేశీయంగా ప్రయాణికుల వాహనాల (కార్లు, జీపులు, వ్యాన్లు) టోకు విక్రయాలు రికార్డు స్థాయిలో 5 లక్షల మార్కును అధిగమించాయి. మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా వంటి కంపెనీలు తమ అత్యధిక నెలవారీ విక్రయాలను నమోదు చేశాయి. అక్టోబరులో అన్ని కంపెనీలు కలిసి



డీలర్లకు 5.25-5.3 లక్షల వాహనాలు సరఫరా చేసి ఉండొచ్చని మారుతీ సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ అంచనా వేశారు. 2025 అక్టోబరు నాటి 4.6 లక్షల వాహనాల కంటే ఇవి 13-15% అధికం.

మారుతీ దేశీయంగా 20% వార్షిక వృద్ధితో 2.12 లక్షల వాహనాలను విక్రయించింది. టాటా మోటార్స్ 21% వృద్ధితో 73,894 వాహన విక్రయాలను, మహీంద్రా 2% వృద్ధితో 73,338 వాహనాలను, హ్యుందాయ్ 16.7% వృద్ధితో 62,799 వాహనాలను డీలర్లకు అందించాయి. నవంబరు మొదటి వారంలో ధనత్రయోదశి, దీపావళి పండగలు ఉండటంతో.. డీలర్ల వద్ద నిల్వలు పెంచడానికి కంపెనీలు అక్టోబరులో భారీగా వాహనాలను సరఫరా చేశాయి. గతేడాది జీఎస్‌టీ రేట్లు తగ్గడం, వడ్డీ రేట్లు అదుపులో ఉండటం, ఆదాయపు పన్ను సంస్కరణల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరగడం.. వాహనాల రికార్డు అమ్మకాలకు తోడ్పడ్డాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో దేశీయంగా కార్ల అమ్మకాలు 28.3% వృద్ధితో 20.55 లక్షలకు చేరాయి.

భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ మార్కెట్ సూచీలు సోమవారం భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధర దిగిరావడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దీంతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్ మెరుగైన క్యూ2 ఫలితాలు మదుపర్లను మెప్పించడం కలిసొచ్చింది. దీంతో సూచీలు 1.3 శాతంపైగా లాభపడ్డాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా ఎగబాకగా.. నిఫ్టీ 23,400 మార్కును దాటింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్లకు పైగా పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 75,178.24 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,459.53) భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీ.. రోజంతా అధిక లాభాల్లోనే కొనసాగింది. చివరికి 1233.25 పాయింట్ల లాభంతో 75,692.78 ఇంట్రాడే గరిష్ఠాల వద్ద ముగిసింది. నిఫ్టీ 387.70 పాయింట్ల లాభపడి 23,440.80 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.90గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, మారుతీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, యాక్సిస్ బ్యాంక్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు మాత్రమే నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 101.82 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

విమాన ఛార్జీల కొత్త నిబంధనలు నోటిపై



విమాన టికెట్ల ధరలు అనూహ్యంగా పెరగకుండా నియంత్రించేందుకు ఉద్దేశించిన 'భారతీయ వాయుయాన్ అధినియమ్-2026' నిబంధనలను తాజాగా కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ముడిచమురు ధరల్లో అనూహ్య మార్పులతో విమాన ఛార్జీల మోత మోగుతోంది. ఈ అధిక ధరలపై ఆందోళన వ్యక్తమవుతోన్న నేపథ్యంలో ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా అసాధారణ పరిస్థితుల్లో జోక్యం చేసుకునేలా ఈ కొత్త నిబంధనలను పౌర విమానయాన శాఖ నోటిపై చేసింది. ఇవి 2027, జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. బ్రిటిష్ కాలం నాటి ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం స్థానంలో 2024లో కేంద్రం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. కొత్త రూల్స్ ప్రకారం.. అసాధారణ పరిస్థితి తలెత్తిన సమయంలో ప్రజా ప్రయోజనం దృష్ట్యా జోక్యం అవసరమని భావిస్తే.. విమాన యాన సంస్థలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుంది. టికెట్ ధరలపై గరిష్ఠ పరిమితి ఏమీ విధించనప్పటికీ.. ధరలను నియంత్రించేలా ప్రత్యేక అధికారులు ఉంటాయి. టికెట్ ధరల్లో పారదర్శకత కోసం, ప్రయాణికులకు సమాచారం అందుబాటులో ఉండేలా.. వెబ్‌సైట్‌లు, డిజిటల్ వేదికల్లో విమాన యాన సంస్థలు ఛార్జీలను ప్రచురించాలి. ఆ ఛార్జీలను నియంత్రణ సంస్థ డీజీసీఏ పర్యవేక్షిస్తుంది. విమానయాన సంస్థలు కార్యకలాపాలకు అయ్యే ఖర్చుల ఆధారంగా ధరలను నిర్ణయించి.. ఈ వివరాలను డీజీసీఏకు సమర్పించాలి

ప్రయాణికులు బుకింగ్ సమయంలో చెల్లించాల్సిన మొత్తం ధరను స్పష్టంగా చూపాలి. టికెట్‌పైనా ఆ ధరను చూపించాలి (Airfare rules). అంతేకాకుండా బేస్ ఫెయిర్, పన్నులు, ఫీజులు, రద్దు ఛార్జీలు, రీఫండ్ వివరాలను విడివిడిగా పేర్కొనాలి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, వివిధ సేవలు అందిస్తున్నందుకు విమాన యాన సంస్థలు వసూలు చేస్తోన్న రుసుముకు తేడా చూపించాలి

డిమాండ్ ఉన్న సమయాల్లో టికెట్ ధరలను (Airfare) ఊహించని విధంగా పెంచుతుండడంతో విమాన ప్రయాణం ఖరీదుగా మారుతోందని, వీటిని నియంత్రించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిటిషన్ ప్రస్తుతం విచారణ దశలో ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త నిబంధనలను కేంద్రం నోటిపై చేసింది.

క్రీడలు



అది నా డిక్షనరీలోనే లేదు: గంభీర్



న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లూ ఓడిపోయినప్పటికీ.. టీమ్‌ఇండియా ప్రదర్శన సంతృప్తినిచ్చిందని ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు ప్రతికూల పరిస్థితుల్లో, ప్రాక్టీస్‌కు చాలా తక్కువ సమయం ఉన్నా కివీస్‌పై పైచేయి సాధించామని చెప్పాడు. తొలి మూడు మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్‌పై విజయం సాధించి అయిదు టీ20ల సిరీస్‌ను భారత్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆఖరి మ్యాచ్ అనంతరం గంభీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ''ఆటగాళ్లందరూ గొప్పగా కృషి చేశారు. ప్రాక్టీస్‌కు ఒక్క రోజే దొరికింది. అందులోనూ కివీస్ తమ సొంతగడ్డపై ఎప్పుడూ ప్రమాదకారే. 20న వచ్చాం, 21న నెట్స్‌లో కసరత్తు చేశాం, 22నే బరిలో దిగాం. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో సిరీస్ గెలవడం ఆషామాషీ కాదు. కాబట్టి ఈ ఘనత కచ్చితంగా ఆటగాళ్లకే చెందుతుంది. వెంట వెంటనే సిరీస్ ఉండటం వల్ల ప్రణాళికలు వేసుకునేందుకు సమయమే లేదు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ఆకట్టుకున్నాడు. అందుబాటులో ఉన్న వనరులతోనే ఫలితాలు రాబట్టాడు. అయితే టెస్టు సిరీస్‌కు మాత్రం కసరత్తు చేసే వెళ్తాం'' అని చెప్పాడు.

రోహిత్‌తో పోలిస్తే శతకం బాదే ఛాన్స్ విరాట్‌కే ఎక్కువ: పుజారా

రెండు రోజుల్లో న్యూజిలాండ్‌తో భారత్ ఐదు వన్డేల సిరీస్‌లో తలపడనుంది. ఇప్పటికే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని టీమ్‌ఇండియా ముమ్మరంగా సాధన చేస్తోంది. సీనియర్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. బుధవారం ఆక్లాండ్ వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్‌లో రోహిత్‌తో పోలిస్తే విరాట్‌కే సెంచరీలు చేసే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని మాజీ క్రికెటర్ పుజారా విశ్లేషించాడు. దానికి కారణాలేంటో కూడా వెల్లడించాడు. ''పవర్ ప్లేలో ప్లేస్‌మెంట్‌లో వచ్చే బ్యాటర్ సెంచరీలను చేయడం కాస్తు సులువు. కివీస్‌లో పిచ్ పరిస్థితులను బట్టి ఓపెనర్లు కూడా తమ పాత్రను మార్చుకోవాల్సి ఉంటుంది. దూకుడుగా ఆడే స్తామంటే కుదరదు'' అని పుజారా తెలిపాడు.

''ఈ వన్డే సిరీస్‌లో న్యూజిలాండ్‌కు భారత్‌తో పోలిస్తే కాస్త అడ్వాంటేజ్. అక్కడి పరిస్థితులు ఆ జట్టుకు అనుకూలంగా ఉంటాయి. మరోవైపు ఐదు వన్డేల్లో తొలి మూడు మ్యాచులను టీమ్‌ఇండియా ఒక జట్టుతో ఆడుతోంది.. ఆ తర్వాత రెండింట్లో మార్పులు చేసుకొని బరిలోకి దిగుతోంది.



వీలైనన్ని ఎక్కువ పరుగులు రాబట్టడమే రోహిత్ శర్మ బాధ్యత. కివీస్‌లోనూ ఆ పాత్రలో మార్పు ఉండకపోవచ్చు. సెంచరీ కోసం ప్రయత్నిస్తాడని అనుకుంటున్నా. అయితే, రోహిత్‌తో పోలిస్తే విరాట్ 'శతక' అవకాశాలు ఇంకాస్త మెరుగ్గా ఉంటాయి. కోహ్లీ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు. ఎక్కువగా యాంకర్ పాత్ర పోషించాలి. ఈ అయితే, తొలి మూడు మ్యాచుల్లోనే మనోళ్లు దూకుడుగా ఆడేసి సిరీస్‌లో పైచేయి సాధిస్తారని అనిపిస్తోంది. తప్పకుండా ఈ సిరీస్ హోరాహోరీగా ఉండటం ఖాయం. మరోవైపు వర్షం కూడా ప్రభావం చూపిస్తుంది. కచ్చితంగా ఒక మ్యాచ్ రద్దు అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు'' అని పుజారా వ్యాఖ్యానించాడు.

శ్రేయస్ అయ్యర్‌పై విమర్శలను చూస్తే నవ్వొస్తోంది: రాయుడు



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌ను టీమ్‌ఇండియా 3-2 తేడాతో కైవసం చేసుకుంది. మొదటి మూడు మ్యాచులను గెలిచిన భారత్.. మిగిలిన రెండింట్లో ఓడిపోయింది. కెప్టెన్ శ్రేయస్ ఆఖరి మ్యాచ్‌లో 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. అంతకుముందు నాలుగు టీ20ల్లో దూకుడుగా ఆడినా భారీ ఇన్నింగ్స్‌లు మాత్రం నమోదు చేయలేదు. ఈ క్రమంలో అతడి బ్యాటింగ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. వాటిని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కొట్టిపడేశాడు. ఒకసారి అతడి స్ట్రైకరేట్ చూడాలని సూచించాడు. ''అతడు చాలా మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. శ్రేయస్ అయ్యర్ ఆటపై కామెంట్లు చేసేవారిని చూస్తే నవ్వొస్తోంది. అతడు ఎప్పుడు మైదానంలోకి దిగినా.. మ్యాచ్ విన్నర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లను ఎదుర్కొంటాడు. ఇన్నింగ్స్‌లో తడబాటుకు గురై.. ఏదో అప్పుడప్పుడు బౌండరీలు కొడుతూ పరుగులు రాబట్టే రకం కాదు. ఒక్కసారి కుదురుకుంటే పూర్తి ఆధిపత్యం చలాయిస్తాడు. ఎప్పుడు గేర్లు మార్చాలో బాగా తెలిసిన ప్లేయర్. అందుకే, అతడు అద్భుతమైన బ్యాటర్ అని చెబుతా. నాలుగు, ఐదో టీ20లో శ్రేయస్ స్ట్రైకరేట్‌ను చూస్తేనే ఇది అర్థమవుతుంది'' అని అంబటి రాయుడు తెలిపాడు. కివీస్‌తో టీ20 సిరీస్‌లో శివమ్ దూబేను ఒక్క మ్యాచ్‌లోనూ ఆడించకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందని మాజీ క్రికెటర్, విశ్లేషకుడు ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు. ''దూబే ఆసియా గేమ్స్ ఫైనల్‌లో ఆడాడు. అద్భుతంగా పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్‌తో వన్డే క్రికెట్ కూడా ఆడాడు. కానీ, అతడిని కివీస్‌తో టీ20 సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ ఆడించలేదు. నితీశ్ కుమార్ మంచి బౌలర్ కమ్ ఆల్‌రౌండరే కానీ.. దూబే మంచి ఫినిషర్. ఓ ఆటగాడిని ఎంపిక చేయాలంటే ఇంతకంటే ఏం కావాలి'' అని చోప్రా పేర్కొన్నాడు.

సంజు ఎంపికపై అశ్విన్ VS క్రికెట్ ఫ్యాన్



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంజు శాంసన్ చేసిన పరుగులు 107. ఇక ఆఖరి మ్యాచ్‌లో 10 బంతుల ఎదుర్కొని కేవలం నాలుగు పరుగులు మాత్రమే చేశాడు. వైభవ్ సూర్యవంశీని బెంచ్‌కే పరిమితం చేసి మరీ మేనేజ్‌మెంట్ సంజుకు ఛాన్స్ ఇచ్చింది. సంజును తన ఫస్ట్ ఛాయిస్ అని మాజీ క్రికెటర్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలపై ఓ అభిమాని తీవ్రంగా స్పందించాడు.

''హలో.. అశ్విన్ ఇదిగో మీ ఫస్ట్ ఛాయిస్ ప్లేయర్ సంజు ఈ సిరీస్ మొత్తం విఫలమయ్యాడు'' అని ఆ క్రికెట్ ఫ్యాన్ పోస్టు పెట్టాడు. దానికి అశ్విన్ కౌంటర్ ఇస్తూ ''సంజు నా ఫస్ట్ ఛాయిస్. కానీ, మీరెప్పుడూ అతడి గురించే ఆలోచిస్తున్నారు'' అని స్పందించాడు. ఆ అభిమాని మాత్రం ఆగకుండా ఇంకాస్త ఘాటుగా కామెంట్ పెట్టాడు. ''అశ్విన్.. మీరు ఏమనుకుంటున్నారో నేరుగా చెప్పేయొచ్చు కదా.. ప్రాంతీయవాదాన్ని తెరపైకి తెస్తున్నారా? వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు దేశం మొత్తానికీ ఫస్ట్ ఛాయిస్‌గా ఉన్నాడు. మీరు మాత్రం సంజుకు ప్రాధాన్యం ఇస్తున్నారు'' అంటూ పోస్టు పెట్టాడు.

ఐపీఎల్ వేలంలో పేరు నమోదు చేసుకోనున్న పాక్ మాజీ క్రికెటర్?


నమోదు చేసుకొనేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ రెండు లేదా మూడో వారంలో వేలం జరగనుంది. నవంబర్ 15లోగా పది ఫ్రాంచైజీలు తమ రిటైన్ జాబితాను వెల్లడించాల్సి ఉంది. మంగళవారం జరగనున్న అఫ్గానిస్థాన్ ప్రిమియర్ లీగ్ డ్రాఫ్ట్‌లో (APL) మహ్మద్ ఆమిర్ పేరు ఉంది. అయితే, అతడు పాకిస్థాన్ నుంచి కాకుండా.. యూకే జాతీయుడిగా నమోదు చేసుకోవడం గమనార్హం. ఒకవేళ ఏపీఎల్‌లో ఎంపికైతే మాత్రం.. ఐపీఎల్‌లోనూ (IPL) యూకే పౌరుడిగా ఎంట్రీ ఇచ్చేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తాడు. అయితే, బీసీసీఐ అందుకు అనుమతి ఇస్తుందో లేదో చూడాలి. పాక్ సంతతి ప్లేయర్ కాబట్టి.. అభ్యంతరం వ్యక్తం చేసినా ఆశ్చర్యం లేదు.



ఐపీఎల్ వేలంలో పేరు నమోదు చేసుకున్న పాక్ పేసర్ మహ్మద్ ఆమిర్

ఐపీఎల్ వేలంలో పేరు నమోదు చేసుకోనున్న పాక్ మాజీ క్రికెటర్?

మహేష్ బాబు నెక్స్ట్ మూవీ పై క్లారిటీ వచ్చేసిందా?



వుదయం సినిమా: రాజకుమారుడు సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైన నటుడు మహేష్ బాబు. మొదటి మూవీతోనే ప్రేక్షకులను హృదయాలను గెలుచుకున్నాడు. ఆ తర్వాత వరుసగా సక్సెస్ ఫుల్ సినిమాలను చేస్తూ సూపర్ స్టార్ గా ఎదిగాడు... ప్రస్తుతం ఆయన రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ సినిమా చేస్తున్నాడు. 1600 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా విషయంలో రాజమౌళి ఎక్కడ కాంప్రమైజ్ అవ్వడం లేదు. ప్రతి షాట్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకొని సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో ఇండస్ట్రీ రికార్డులను బ్రేక్ చేసే ఉద్దేశ్యం తో రాజమౌళి ఉన్నాడు. మహేష్ బాబు సైతం ప్రపంచ స్థాయి ప్రేక్షకులను అలరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. నెక్స్ట్ ప్రాజెక్ట్ ఆ స్టార్ డైరెక్టర్ తో చేస్తున్నాడా... వారణాసి లాంటి అత్యంత ప్రస్టేజీయస్ ప్రాజెక్ట్ తరువాత మహేష్ బాబు నుంచి వచ్చే మూవీ ప్రేక్షకుల అంచనాలకు మించి ఉండాలి. అందుకే ఆయన స్పెషల్ కేర్ తీసుకొని మరి సినిమా చేయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన లిస్టులో సందీప్ రెడ్డివంగా తో కథ చర్చలు జరుపుతున్నాడనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్ గా దురంధర్ మూవీ తో సక్సెస్ సాధించిన ఆదిత్య ధర్ సైతం మహేష్ కి కథ వినిపించాడట. ఫైనల్ గా వీళ్ళిద్దరు అతని లిస్ట్ లో ఉన్నారు. వీళ్లలో ఎవరి కథను ఫైనల్ చేస్తాడు. వీళ్ళు కాకుండా ఇంకెవరైనా వచ్చే అవకాశం ఉందా అనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

'కింగ్' మూవీ నుంచి ఫస్ట్ సాంగ్ రిలీజ్



వుదయం సినిమా: షారుఖ్ ఖాన్ అభిమానులకు ఇంతకంటే మంచి పుట్టినరోజు కానుక మరొకటి ఉండదు. తన పుట్టినరోజు సందర్భంగా బాలీవుడ్ బాద్‌షా.. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కింగ్' సినిమా నుంచి తొలి పాట 'తు మిల్ జాయే'ను విడుదల చేశారు. సంగీత, సినీ రంగాలకు చెందిన స్టార్స్ ఈ పాటను రూపొందించారు. అర్జిత్ సింగ్ అద్భుతమైన గాత్రం, ఎడ్ షీరన్ ప్రత్యేకమైన ర్యాప్ స్టైల్‌తో రూపొందిన ఈ పాట ఓ అరుదైన గ్లోబల్ మ్యూజిక్ కొలాబరేషన్‌గా రూపొందింది. అంతేకాదు.. వెండితెరపై ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న షారుఖ్ ఖాన్, దీపికా పదుకొణె జోడీ మరోసారి ఈ పాటతో ప్రేక్షకులను అలరించనుంది. 'కింగ్' ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తూ ఈ మ్యూజిక్ వీడియో ప్రారంభమవుతుంది. ఇందులో షారుఖ్ ఖాన్ చెప్పే డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. "నేను హంతకుడిని కాదు.. ప్రేమికుడిని. నా గురి నా ప్రేయసి గుండెపైనే. గుండెను చీల్చలేనివాడు అసలు ప్రేమికుడే కాదు" అంటూ ఆయన చెప్పే డైలాగ్‌తో తన పాత్ర ఎలా ఉండబోతోందో ఆసక్తి పెంచారు. ఆ తర్వాత మంచి జోష్ నింపే రొమాంటిక్ డ్యాన్స్ ట్రాక్ మొదలవుతుంది. బాలీవుడ్‌లో తన గాత్రంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అర్జిత్ సింగ్, గ్లోబల్ పాప్ సెన్సేషన్ ఎడ్ షీరన్ కలిసి ఈ పాటను ఆలపించారు. రెండు విభిన్న సంగీత ప్రపంచాలను ఒక్కచోట చేర్చిన ఈ పాటకు మధుబంతి బాగ్చి తనదైన మధురమైన గాత్రంతో మరింత అందాన్ని తీసుకొచ్చారు. రొమాన్స్, యాక్షన్‌తో పాటు షారుఖ్ ఖాన్ తనదైన మాస్ ఇంపాక్ట్‌ను కలిపి రూపొందించిన ఈ పాట.. 'కింగ్' సినిమాలో ఆయన పాత్రకు సంబంధించిన మరో కొత్త కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తుంది. కేవలం సంగీతానికే పరిమితం కాకుండా సినిమా కథ, పాత్రల్లోని షేడ్స్ ఎలా ఉండబోతున్నాయో ఈ పాట ద్వారా చూపిస్తూ ఆసక్తి పెంచారు.

'మైసా' నుంచి 'ఓ మైసా రే' రిలీజ్

వుదయం సినిమా: నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లోనే మునుపెన్నడూ చూడని ఫియర్స్ అవతార్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మైసా'లో పవర్ ఫుల్ అవతార్‌లో కనిపించనున్నారు. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. భారీ విజన్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పోస్టర్లకు అద్భుతమైన స్పందన లభించింది. ఈ అంచనాలను మరింత పెంచుతూ మేకర్స్ ఈ రోజు సినిమా నుంచి తొలి పాట 'ఓ మైసా రే' ను విడుదల చేశారు.జేక్స్ బిజోయ్ అందించిన ఇంటెన్స్, పవర్‌ఫుల్ మ్యూజిక్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఉరుములాంటి బీట్స్‌తో సాగే ఈ పాట ఆద్యంతం అదే టెంపో, ఎనర్జీని కొనసాగిస్తూ ఎలక్ట్రిఫైయింగ్ మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తోంది. సుద్దాల అశోక్ తేజ రాసిన సాహిత్యం మైసాను ఈషి, ఐషి రూపాల్లో ఆవిష్కరిస్తూ దైవిక స్త్రీ శక్తిని, అర్ధనారీశ్వర స్వరూపాన్ని ప్రతిబింబిస్తోంది. మహిళల శక్తి సామర్థ్యాలను కీర్తిస్తూ, ధైర్యంగా నిలబడి యుద్ధానికి సిద్ధం కావాలనే స్ఫూర్తిని ఈ పాటలోని పదాలు బలంగా చాటుతున్నాయి. సింధూజ శ్రీనివాసన్ తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు. బృందా మాస్టర్ కొరియోగ్రఫీ పాటకు జోష్‌ను జోడించింది. ఈ పాటలో అతిపెద్ద హైలైట్ మాత్రం రష్మిక మందన్న. అద్భుతమైన ఎనర్జీతో, ఎంతో ఆవేశభరితమైన పెర్ఫార్మెన్స్‌తో ఆమె పాటలో పూర్తిగా లీనమయ్యారు. ఈ సినిమా కోసం ఆమె పడిన కష్టం, చూపించిన అంకితభావం, చేసిన అపారమైన శ్రమ ప్రతి ఫ్రేమ్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. అటవీ నేపథ్యం, అనుభూతిని అందిస్తోంది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉండటంతో పాట ప్రభావం మరింత పెరిగింది. 'ఓ మైసా రే' మ్యూజిక్ చార్ట్స్‌లో సంచలనం సృష్టించేందుకు సిద్ధంగా ఉంది. ఈ సినిమాకు ప్రతిభావంతులైన సాంకేతిక బృందం పని చేస్తోంది. శ్రేయాస్ పి. కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూరుస్తున్నారు. అంతర్జాతీయ యాక్షన్ కొరియోగ్రాఫర్ కేచా ఈ చిత్రంలోని స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. 'మైసా' నవంబర్ 27న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి థియేటర్లలో విడుదల కానుంది.



కళాకారులకు రక్షణ కల్పించండి

కృత్రిమ మేధ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలి: అమిత్ షాకు చిరంజీవి విజ్ఞప్తి

నకిలీ దృశ్యాల కట్టడికి కఠిన చట్టాలు తీసుకురావాలి

నకిలీ దృశ్యాలపై కేంద్ర హోంమంత్రితో చిరంజీవి భేటీ



వుదయం సినిమా :

హైదరాబాద్: కృత్రిమ మేధ సాంకేతికత, నకిలీ దృశ్యాల సృష్టి ద్వారా కళాకారుల వ్యక్తిగత గౌరవానికి, హక్కులకు భంగం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మెగాస్టార్ చిరంజీవి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను హైదరాబాద్‌లో కలిసి సమస్య తీవ్రతను వివరించారు. ఈ సమావేశంలో చిరంజీవితో పాటు ఆయన తనయుడు రామ్ చరణ్ కూడా పాల్గొన్నారు. ఇటీవల సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో కళాకారులను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన, మార్ఫింగ్ చేసిన దృశ్యాలను రూపొందించడంపై చిరంజీవి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధ, నకిలీ దృశ్యాల సాంకేతికతను దుర్వినియోగం చేస్తున్న విధానాన్ని కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఆయన ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సాంకేతికతల దుర్వినియోగం వల్ల సినీ కళాకారుల వ్యక్తిగత ప్రతిష్ఠ, గౌరవం, సృజనాత్మక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని చిరంజీవి వివరించారు. ఈ సమస్యను కేవలం సామాజిక మాధ్యమాల పరిధిలోనే చూడకుండా, మొత్తం చిత్ర పరిశ్రమకు సంబంధించిన అంశంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అకృత్యాలకు పాల్పడే వారిని అడ్డుకునేందుకు పటిష్ఠమైన చట్టపరమైన రక్షణ కల్పించడంతో పాటు, బాధ్యులకు కఠిన శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని కోరారు. చిరంజీవి వివరించిన అంశాలపై అమిత్ షా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలతో లిఖితపూర్వక వినతిపత్రం అందజేయాలని సూచించారు. అంతేకాకుండా, ఈ వ్యవహారంపై సమన్వయం చేసే బాధ్యతను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి అప్పగించారు. కేంద్ర హోంమంత్రి స్పందన పట్ల చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఇచ్చిన హామీ చిత్ర పరిశ్రమకు ఎంతో భరోసానిచ్చిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, కృత్రిమ మేధ దుర్వినియోగం నుంచి కళాకారుల హక్కులు, గౌరవానికి తగిన రక్షణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

"చాణక్య" టీజర్ లాంచ్ ఈవెంట్



వుదయం సినిమా: SA ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో అత్యంత ఘనంగా నిర్మాతలు రాజేశ్వర శర్మ కూచి, ఆదిత్య డొక్కర, గోపాల్ దాయిమ, వినోద్ గార్లపాటి లాంచ్ చేయడం జరిగింది. అలాగే జనపదం జానపదం లోగోను రాజేశ్వర శర్మ, నరసింహ లాంచ్ చేశారు. ఇదే సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన నటుడు ఘర్షణ శ్రీనివాస్ తాండవం లాంచ్ చేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రహ్లాదాచార్యులు, నాగరాజు సోమిశెట్టి కలిసి చాణక్య టీజర్ లాంచ్ చేశారు. రాజేశ్వర శర్మ స్వీయ నటనా దర్శకత్వంలో ఉన్న ఈ చిత్రంలో వైభవ్ తదితరులు నటించనున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ... "నా వ్యాపారంలో అంజనేయస్వామి అలాగే వెంకటేశ్వర స్వామి భాగస్వాములుగా నేను భావిస్తాను. ఆయన నాకోసం ఒక మనిషిని పంపించారు, వారి ముందు నేను దోసిలి పట్టమన్నారు వెంకటేశ్వర స్వామి" అన్నారు. ప్రహ్లాదాచార్యులు మాట్లాడుతూ... "మనం ఏం అనుకున్న భగవంతుడి నిర్ణయం. ఆయన చెప్పినది నేను బాధ్యతగా తీసుకుంటున్నాను. ఎటువంటి వ్యాపారం చేసిన గొప్పగా అలాగే చాలా మంచిగా నలుగురికి ఉపయోగపడేలా చేయాలి" అన్నారు. నటుడు ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ... "SA ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో లాంచ్ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా నమస్కారం. ఇక్కడ కళాకారులకు గొప్ప అవకాశాలు ఉన్నాయి, వాడికి ఇది మంచి ఉపాధి. ఆ కళను బయటికి తీసుకుని వచ్చే సంకల్పాన్ని శర్మ గారు తీసుకున్నారు. SA ప్రొడక్షన్స్ ఉన్నత స్థాయికి చేరాలని కోరుకుంటున్నాను" అన్నారు. నాగరాజు సోమిశెట్టి మాట్లాడుతూ... "వేదిక పై ఉన్న మా గురువులకు, నన్ను ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన వారికి నా కృతజ్ఞతలు. ఈ కథ చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఈ కథకు స్క్రీన్ ప్లే, డైలాగ్స్ రాస్తున్న వ్యక్తిని నేనే.

'అ (AH)' ట్రైలర్ లాంచ్

వుదయం సినిమా: రాహుల్ విజయ్, అర్చనా అయ్యర్ ప్రధాన పాత్రల్లో స్టార్ బాక్స్ స్టోరీస్, రిపుల్ స్లైడ్ స్టూడియోస్ బ్యానర్లపై కనకరావు తొనంగి, అభిషేక్ కె, ప్రముఖ ఎడిటర్ గ్యారీ BH నిర్మించిన చిత్రం 'అ (AH)'. ఈ సినిమాకి సాయి బాలి దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ ఆకట్టుకుంది. నవంబర్ 12న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి సక్సెస్ ఫుల్ డైరెక్టర్ నందినీ రెడ్డి, ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, హీరో ఆకాష్ పూరి, శివానీ రాజశేఖర్, శివాత్మిక రాజశేఖర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. నందినీ రెడ్డి మాట్లాడుతూ .. 'థ్రిల్లర్ చిత్రాలు ఎక్కువగా సక్సెస్ అవుతుంటాయి. 'అ (AH)' చిత్రంతో దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలి. ఈ సినిమాకి శ్రీ చరణ్ పాకాల ప్రధాన బలం. అర్చనా అయ్యర్ ఈ సారి రాహుల్‌కి మంచి సక్సెస్ ఇవ్వాలి. నాకు రాహుల్ మంచి స్నేహితుడు. మేం ఇద్దరం కలిసి ఇది వరకే పని చేశాం. రాహుల్ చాలా మంచివాడు. అతడికి సినిమా తప్పా వేరే ఆలోచన ఉండదు. నవంబర్ 12న 'అ (AH)' చిత్రం రాబోతోంది.



నవంబర్ 20న 'డానీ'

వుదయం సినిమా: రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ బ్యానర్‌ల మీద రిజ్వాన్ నిర్మాణంలో కళ్యాణ్‌జీ గోగణ తెరకెక్కించి చిత్రం 'డానీ'. ఈ మూవీలో ఆశిష్ గాంధీ, సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీని నవంబర్ 20న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు సోమవారం నాడు రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌కి సంబంధించిన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..ఆశిష్ గాంధీ మాట్లాడుతూ .. ''కళ్యాణ్, నేను, రిజ్వాన్ కలిసి 'నాటకం' చేశాము. మళ్లీ ఇప్పుడు 'డానీ'తో కలిశాం. ఇదొక కల్ట్ వైల్డ్ డ్రామా. ఇందులో రాకేందు గారి పాటలు, సాయి కార్తీక్ గారి మ్యూజిక్ గొప్పగా ఉంటుంది. ఆనంద్ అన్న అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. సేజల్ అద్భుతమైన నటి. నాకు ఈ అవకాశం ఇచ్చిన కళ్యాణ్ జీ గోగణ గారికి థాంక్స్. నవంబర్ 20న మా చిత్రం రాబోతోంది. అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. దర్శకుడు కళ్యాణ్‌జీ గోగణ మాట్లాడుతూ .. 'నిర్మాత రిజ్వాన్, ఆశిష్, నేను కలిసి 'నాటకం' చేశాం. ఆశిష్ కెమెరా ముందు ఉంటే నాకు కూడా కాన్ఫిడెన్స్ వస్తుంది. రిజ్వాన్ గారితో నాకు ఎంతో కంఫర్ట్‌గా అనిపిస్తుంది. ఇలాంటి ఓ డిఫరెంట్ లవ్, రస్టిక్ డ్రామాకి రిజ్వాన్ లాంటి నిర్మాత అయితేనే న్యాయం చేస్తారని అనిపించింది. చివరి నిమిషంలో సేజల్‌ని తీసుకున్నాం. రాకేందు ఉంటే నాకు భరోసాగా అనిపిస్తుంది. ఆనంద్ వర్మ గురించి అందరూ మాట్లాడుకుంటారు. మా ఆడియో రైట్స్ తీసుకున్న కే మ్యూజిక్‌కి థాంక్స్. నవంబర్ 20న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.నిర్మాత రిజ్వాన్ మాట్లాడుతూ .. 'కళ్యాణ్ గారు, ఆశిష్ గారితో కలిసి నేను 'నాటకం' సినిమా నిర్మించాను. మళ్లీ ఇప్పుడు మేం ముగ్గురం కలిసి 'డానీ' చేశాం. ఈ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. గోవాలోనే ఎక్కువ భాగం చిత్రీకరించాం.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.